ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
ప్రభాత వార్త
శనివారం 01, ఫిబ్రవరి 2025 16 పేజీలు



## అనాథ పిల్లలకు తాము అనాథలము అనే భావన రాకుండా ఉండాలి

-శిశు గృహ, అనాథ పిల్లల ఆశ్రమానికి కావాల్సిన సౌకర్యాలన్నీ కల్పిస్తాం

-జిల్లా కలెక్టర్ జితేష్ వీ.పాటిల్

16వ పేజీలో...




# గ్రామాల్లో స్థానిక సందడి

స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించేందుకు ప్రభుత్వం సమాయత్తం

- హైకోర్టులో 2023 మార్చిలో ప్రజా ప్రయోజన వ్యాజ్యం
- పాజిటివ్ కౌంటర్ వేయాలని ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశం
- సబ్ కమిటీకి అందజేయనున్న కులగణన నివేదిక
- ఫిబ్రవరి 5 తర్వాత స్పష్టత ఇవ్వనున్న ప్రభుత్వం

2వ పేజీలో...

**ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త**

స్థానిక సంస్థల ఎన్నికలు ప్రభుత్వం నిర్వహించేందుకు సమాయత్తమవుతుంది. ఇప్పటికే ఎన్నికల నిర్వహణలో జాప్యం జరగడంతో పలువురు హైకోర్టును ఆశ్రయించారు. హైకోర్టులో 2023 మార్చిలో ప్రజా ప్రయోజన వ్యాజ్యం దాకలైంది. స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించడం లేదని పిటిషన్ దాఖలు కావడంతో హైకోర్టు సైతం మూడు వారాల్లో పాజిటివ్ కౌంటర్ వేయాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఈ నేపథ్యంలో స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించక తప్పదు. ప్రభుత్వం కూడా ఈ మేరకు సమాయత్తమవుతుంది. ఎన్నికలు ఎప్పటిలోగా నిర్వహిస్తారు తేదీని వెల్లడించాలని ప్రభుత్వాన్ని ఆదేశిస్తూ తదుపరి విచారణ మార్చి ఐదుకు వాయిదా వేసింది. దీంతో ప్రభుత్వము ఎన్నికల నిర్వహణపై ఫోకస్ పెట్టింది. ఫిబ్రవరి నెలాఖరులోగా లేదా మార్చి మూడో వారంలో ఎన్నికలు నిర్వహించే అవకాశాలు కనిపిస్తున్నాయి.

పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో ఘనంగా

## సాయుధ బలగాల డీ మొబిలైజేషన్ పరేడ్

- ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

*కొత్తగూడెం క్రైం, జనవరి 31 - ప్రభాతవార్త:*

జిల్లా కేంద్రం సమీపంలోని హేమచంద్రాపురంలో ఉన్న జిల్లా పోలీసు హెడ్క్వార్టర్స్‌లో గత 15 రోజుల పాటు సాగిన జిల్లా అర్మడ్ రిజర్వ్ సిబ్బంది మొబిలైజేషన్ ముగింపు కార్యక్రమంలో జిల్లాఎస్పీ రోహిత్ రాజు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా జిల్లా అర్మడ్ సిబ్బంది నుండి ఎస్పీ గౌరవ వందనాన్ని స్వీకరించారు.




16వ పేజీలో...



8వ పేజీలో...

అర్హులైన గిరిజన లబ్ధిదారులందరికీ..

## సంక్షేమ పథకాలు అందేలా చర్యలు చేపట్టాలి

-ఐటిడిఏ పీవో బీ.రాహుల్

*భద్రాచలం, ప్రభాతవార్త :*

గిరిజనుల కొరకు ఐటీడీఏ ద్వారా ప్రవేశపెడుతున్న వివిధ రకాల జీవనోపాధికి సంబంధించిన పథకాలు గిరిజనుల కుటుంబాలు సద్వినియోగం చేసుకొని జీవించేలా యూనిట్ అధికారులు చర్యలు చేపట్టాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. శుక్రవారం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి చాంబర్లో ఐటీడీఏ పీవో బి. రాహుల్ తో కలిసి ఐటీడీఏ యూనిట్ ఆఫీసర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించి శాఖల వారీగా సమీక్షించారు.

## మంచిని గుర్తించారు మరోసారి గెలిపించారు

-ఐటీసీ గుర్తింపు సంఘం ఎన్నికల్లో టిఎన్టియుసి విజయం

*బూర్గంపహాడ్/సారపాక, ప్రభాతవార్త :*

స్థానిక ఎన్నికలను తలపిస్తూ ప్రతిష్టాత్మకంగా సాగిన ఐటిసి గుర్తింపు సంఘం ఎన్నికలలో మరోసారి అధికార టిఎన్టియుసి విజయం సాధించింది. సారపాక లోని ఐటిసి పిఎస్పీడీలో శుక్రవారం ఉదయం 6 గంటల నుండి గుర్తింపు సంఘం ఎన్నికలు పోలింగ్ ప్రారంభమైంది. సాయంత్రం నాలుగు గంటలకు పోలింగ్ ముగిసింది. మొత్తం ఓటర్లు 1253 మంది ఉండగా 1252 మంది కార్మికులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.



8వ పేజీలో...

# గ్రామాల్లో స్థానిక సందడి

(మొదటి పేజీ తరువాయి..)

మార్చి 5 నుంచి ఇంటర్మీడియట్ పరీక్షలు మార్చి 21 నుంచి 10వ తరగతి వార్షిక పరీక్షలు జరగనున్నాయి. పదవ తరగతి వార్షిక పరీక్షలు ప్రారంభమయ్యే లోపు ఎన్నికల ప్రక్రియను పూర్తి చేయాలని ప్రభుత్వం భావిస్తుంది. ఈ క్రమంలోనే ఫిబ్రవరి 2న కుల గణన నివేదిక సబ్ కమిటీకి అందజేయనున్నారు. ఫిబ్రవరి 5న జరిగే క్యాబినెట్ సమావేశంలో ఉప సంఘం నివేదిక బీసీ రిజర్వేషన్ల పెంపు డేడికేటెడ్ కమిషన్ చేసిన సిఫార్సులపై చర్చించే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఫిబ్రవరి 6 ,7 తేదీలలో అసెంబ్లీ ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించి రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచుతూ తీర్మానం చేసి కేంద్రానికి పంపించే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇది ఇలా ఉండగా ఎంపీటీసీ స్థానాల డీలిమిటేషన్ ప్రక్రియ ప్రారంభించాలని ప్రభుత్వం ఆదేశించింది. రెవెన్యూ మండలాల పరిధి స్థాయికి తగినట్లుగా మండల ప్రజా పరిషత్ ల పునర్విభజన చేపట్టాలని జిల్లా కలెక్టర్లకు పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి ఆదేశాలు జారీ చేశారు. ఒక్కొక్క ఎంపీటీసీ స్థానంలో 3000 నుంచి 4 వేల మధ్య జనాభా ఉండేలా రూపకల్పన చేయాలని సూచించారు. 2011 జనాభా లెక్కలకు అనుగుణంగా ఎంపీటీసీ జెడ్పిటిసి స్థానాలను కార్వింగ్ చేయాలని ఆదేశించారు. రెండు మూడు రోజుల్లో ఎంపీటీసీ స్థానాల ముసాయిదా ప్రచురించి ఫిబ్రవరి 3న తుది ప్రచురణ చేయాలని ఆదేశించారు. కొత్త జిల్లాల ప్రకారం జడ్పిటిసిలు రెవెన్యూ మండలాలకు అనుగుణంగా ఎంపీటీసీల స్థానాలు పునర్విభజన ఉండాలని స్పష్టం చేశారు. మున్సిపాలిటీలలో గ్రామ పంచాయతీల విలీనం అయిన నేపథ్యంలో ఎంపిటిసి స్థానాలు ప్రభావితమైన చోట పక్కనే ఉన్న స్థానాలతో సర్దుబాటు చేయాలని లేని పక్షంలో కొత్త ఎంపీటీసీ స్థానాలు ఏర్పాటు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. దీంతో ఎంపీటీసీ స్థానాల డీలిమిటేషన్ ప్రక్రియ ప్రారంభించారు. ఎన్నికల సంఘం ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి చేసింది. ఓటర్ల జాబితాలను విడుదల చేసింది. పోలింగ్ కేంద్రాలను సిద్ధం చేసింది. పోటీ చేసే సర్పంచులకు, వార్డు సభ్యులకు సంబంధించి గుర్తులను సిద్ధం చేసింది. బ్యాలెట్ పత్రాలను సిద్ధం చేసింది. ప్రభుత్వ అనుమతి కోసం ఎదురు చూస్తుంది. రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తికావాల్సి ఉంది. మంత్రివర్గ ఉప సంఘం సమావేశంలో రిజర్వేషన్ల పెంపుపై చర్చించి నిర్ణయం తీసుకుంటారు. ఏది ఏమైనప్పటికీ స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించడం ఖాయమైంది. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కోడ్ అమలు జరుగుతుంది. ఎమ్మెల్సీ ఎన్నికలు పూర్తికాగానే స్థానిక సమరం ప్రారంభమయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి.

# రహదారి నియమాలు ఖచ్చితంగా పాటించాలి

**వాహనదారులు హెల్మెట్ ధరించాలి**

**ప్రమాదాల నివారణ హెచ్చరికబోర్డులు ఏర్పాటుచేయాలి**

**జిల్లా కలెక్టర్‌షేక్ రిజ్వాన్‌బాషా**



**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**
రహదారి భద్రత నియమాలను ప్రతీ ఒక్కరూ ఖచ్చితంగా పాటంచాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా తెలిపారు. శుక్రవారం జిల్లాసమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మినీ సమావేశ మందిరంలో డీసీపీ రాజమహేంద్రనాయక్, ఏఎస్పీ పండారి చేతన్ నితిన్‌లతో కలిసి జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా రహదారి భద్రతపై జిల్లాస్థాయి రహదారి భద్రత కమిటీ సభ్యులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ, ఇతర ప్రధాన రహదారులు కలిసే ప్రాంతాల్లో స్పీడ్‌బ్రేకర్ (వేగ నియంత్రికలు)లను ఏర్పాటు చేయాలన్నారు. ప్రమాదాలు జరిగేందుకు అవకాశంఉన్న చోట్లలో ప్రమాద హెచ్చరిక సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలని, రోడ్డుకు ఇరువైపులా దట్టంగా పెరిగిన మొక్కల కొమ్మలను తొలగించాలని సంబంధిత అధికారులకు సూచించారు. హైదరాబాద్ జాతీయ రహదారి, శామీర్పేట్, ఉడుముల ఆసుపత్రి నుంచి యశ్వంతాపూర్, నెల్లుట్ల బ్రిడ్జి వద్ద, రాఘవపూర్ శివారు నుంచి బస్టాండ్‌వరకు, ఛాగల్ శివారునుంచి బస్టాండ్ వరకు పెండింగ్‌లో ఉన్న రోడ్డుపునరుద్ధరణ పనులను త్వరితగతిన పూర్తిచేయాలన్నారు. అలాగే జనగామ మున్సిపాలిటీ పరిధిలోని డివైడర్‌ల వద్ద, పెంబర్తి, నిడిగొండ, పాలకుర్తి నియోజకవర్గంలోని వావిలాల, మల్లంపల్లి, ఘనపూర్ (స్టేషన్) నియోజకవర్గంలోని కరుణాపురం, చిన్నపెండ్యాల గ్రామాలవద్ద, టోల్‌గేట్ వద్ద ప్రజలు ప్రమాదాలకు గురికాకుండా రెయిలింగ్, సీసీ కెమెరాలు, లైటింగ్‌ను, రేడియం లైటింగ్‌తో హెచ్చరిక బోర్డులను, ప్రమాదసూచిక బోర్డులను, పాదాచారుల క్రాసింగ్ (జీబ్రాలైన్స్)ను ఏర్పాటు చేయాలని, రహదారుల నుంచి నిర్దేశిత దూరం పాటించే విధంగా మద్యం దుకాణాలు ఉండేలా చర్యలు తీసుకోవాలని ఎక్సైజ్, రహదారుల శాఖ అధికారులను ఆదేశించారు.

అదే విధంగా ప్రమాదాలు జరగకుండా ఎన్జీఓల సహకారంతో బ్యారికేడ్‌లను ఏర్పాటు చేయాలని, జిల్లాలో 90శాతం మేర ద్విచక్ర వాహనదారుల ప్రమాదాలు జరుగుతున్నాయని, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా శిరస్త్రాణం (హెల్మెట్) ధరించాలని, పోలీసు, రవాణాశాఖ అధికారులు సంయుక్తంగా పాఠశాలల, కళాశాలల బస్ చోదకులతో సమావేశాలను నిర్వహించి, అవగాహన కల్పించాలని, అలాగే ప్రత్యేక డ్రైవ్ ద్వారా శిరస్త్రాణంలేని ద్విచక్ర వాహనదారులకు జరిమానాలు విధించాలని, మైనర్‌లు ద్విచక్ర వాహనం నడిపితేవారి తల్లిదండ్రులపై కేసులు నమోదవుతాయని స్పష్టం చేశారు. రహదారి భద్రతా ప్రమాణాలను ప్రతిఒక్కరూ ఖచ్చితంగా పాటించాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా రవాణా అధికారి జీవి. శ్రీనివాస్‌గౌడ్, మునిసిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, ఘనపూర్ (స్టేషన్) ఏసీపీ భీంశర్మ, ఇతర సంబంధిత జిల్లా అధికారులు, పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ రహిత జిల్లాగా ములుగును తీర్చిదిద్దాలి..

**సైబర్ క్రైమ్ నేరాలపై అవగాహన కల్పించాలి..**

**మావోయిస్టు కార్యకలాపాలపై నిఘా పెట్టాలి...**

**ఏళ్లవేళల ప్రజలకు అందుబాటులో ఉండాలి...**

**హోంగార్డ్స్ ఆర్గనైజేషన్ అడిషినల్ డీజీపీ స్వాతి లాక్రా..**



**ములుగు జిల్లా క్రైమ్ ప్రభాత వార్త,**
వార్షిక తనీఖీల్లో భాగంగా ములుగు జిల్లా పోలీస్ తనీఖీకై ఈ రోజు ఉదయం ఆర్ అండ్ బి అతిధి గృహానికి చేరుకున్న అడిషినల్ డీజీపీ కి ములుగు జిల్లా ఎస్పీ డా. శబరీష్.పి ఐపీఎస్ పుష్పాగుచ్చాలు అందజేసి స్వాగతం పలికారు. అనంతరం సాయుధ పోలీసులు గౌరవవందనం చేసారు. ఈ తనీఖీలో భాగంగా ఆర్ అండ్ బి అతిథి గృహంలో ములుగు జిల్లాకు చెందిన పోలీస్ అధికారులతో సమావేశమయిన అడిషినల్ డీజీపీ కి ముందుగా ములుగు జిల్లా విభాగం పనీతీరును, శాంతి భద్రత నియంత్రయణలో భాగంగా తీసుకుంటున్న ముందస్తు చర్యలపై జిల్లా ఎస్పీ పవర్ పాయింట్ ప్రజేంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా అడిషనల్ డీజీపీ మాట్లాడుతూ నేరనియంత్రణలో ములుగు జిల్లా పోలీస్ చేస్తున్న కృషిని, శాంతి భద్రతల్లో తీసుకుంటున్న రక్షణ చర్య లను, లోక్ అదాలత్ ద్వారా కేసుల సత్వర పరిష్కారానికి చేస్తున్న కృషిని ప్రశంసించారు. ములుగు జిల్లాలోని ప్రజలకు సైబర్ క్రైమ్ నేరాలపై అవగాహన కల్పించాలని, యువత డ్రగ్స్ కి బానిసలు కాకుండా చర్యలు తీసుకోవాలని డ్రగ్స్ రహిత జిల్లాగా ములుగును మార్చాలని, గ్రామీణ యువత నిషేధిత మావోయిస్టు భావజాలానికి లోను కాకుండా ఉద్యోగ అవకాశాలు కల్పించాలి అని, మావోయిస్టు కార్యకర్తలపై అనునిత్యం నిఘా ఉంచాలని,



ములుగును మావోయిస్టు రహిత జిల్లాగా మార్చాలని ఆర్గనైజేషన్ మరియు హోంగార్డ్స్ అడిషినల్ డీజీపీ స్వాతి లక్రా అధికారులకు సూచించారు. అలాగే మహిళలకు సంబంధించి ఫిర్యాదులకు అధిక ప్రధాన్యత ఇవ్వాల్సి వుంటుందని, మహిళ రక్షణకై ఏర్పాటయిన షీ టీం పట్ల ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు, షీ టీంలో ఇచ్చే ఫిర్యాదుల విషయం అధికారులు సున్నితంగా వ్యహహరించాల్సి వుంటుందని, బాధితులకు న్యాయం కల్పించడంతో పాటు నిందితులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, డయల్ 100 నుండి వచ్చే ఫిర్యాదులపై స్టేషన్ అధికారులు, సిబ్బంది తక్షణమే స్పందించి సంఘటన స్థలానికి చేరుకోవాలని, సైబర్ నేరాలకు సంబంధించి వచ్చే ఫిర్యాదులపై స్టేషన్ అధికారులు తప్పక కేసు నమోదు చేయాలని, కోర్టుల్లో ట్రయల్స్ లో ఉన్న కేసులను అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తూ ఉండాలని, రోడ్డు ప్రమాదాల నివారణ కోసం సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులు తగు చర్యలు తీసుకోవాలని, ప్రధానంగా విద్యార్థుల్లో ట్రాఫిక్, మత్తుపదార్థాలు, సైబర్ నేరాలు, ర్యాగింగ్‌లపై అవగాహన కల్పించేందుకు ప్రతి కళాశాలలో సేఫ్టీ వుమెన్, యాంటీ డ్రగ్స్, ట్రాఫిక్ స్టేఫ్టీ, ర్యాగింగ్ కు లోను కాకుండా యాంటీ ర్యాగింగ్ కమిటీల క్లబ్స్‌ను ప్రతి పీఎస్ పరిధిలో ఏర్పాటు చేసి సంబంధిత అధికారులు పర్యవేక్షించాలని, వీటీపై ప్రజలకు అవగాహన కల్పించే విధంగా సాంస్క ృతిక కార్యక్రమాలు నిర్వహించాలని, బాలకార్మికుల వ్యవస్థ నిర్మ్యాలకోసం నిరంతరం తనీఖీలు కోనసాగించాలని అడిషినల్ డీజీపీ తెలిపారు. అనంతరం జాకారంలోని డిటిసి సెంటర్ ను, ఏఆర్ హెడ్ క్వార్టర్స్ లోని డాగ్ స్కాడ్, ప్రస్తుత డిపిఓ భవనాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమములో ములుగు జిల్లా ఓఎస్డి గీతే మహేష్ బాబా సాహెబ్ ఐపీఎస్, ఏఆర్ అడిషనల్ ఎస్పీ సదానందం, ఏటూరునాగారం ఏ ఎస్ పి శివం ఉపాధ్యాయ ఐపీఎస్, ములుగు డి.ఎస్.పి రవీందర్ తో పాటు ఇన్స్‌స్పెక్టర్లు, ఆర్.ఐ లు ఎస్సైలు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# కాకతీయ యూనివర్సిటీలో ఉషస్ నాయక్ డాక్టరేట్

**నర్సంపేట, జనవరి 31, ప్రభాతవార్త**



వరంగల్ జిల్లా నర్సంపేట మండలం గార్లగడ్డ తండాలో భూక్య హున్య శాంతమ్మలకు కుమారుడు ఉషన్ నాయక్‌కాకతీయ యూనివర్సిటీ చరిత్ర విభాగంలో డాక్టరేట్ ప్రకటించినట్లు యూనివర్సిటీ అధికారులు పేర్కొన్నారు. నిజాం కాలంలో గిరిజనుల జీవన విధానం, నిజాం ప్రకటించిన సంక్షేమ పథకాలపై పరిశోధన గ్రంధాన్ని సమర్పించడం జరిగింది. తన పరిశోధనలో భాగంగా జాతీయ స్థాయి ఫెలోషిప్ కూడా అర్హత సాధించారు. ఈ సందర్భంగా పలువురు ఆయనను అభినందించారు.

# హెల్మెట్ వల్ల రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలతో బయటపడవచ్చు...

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో**
హెల్మెట్ ధరించడం వల్ల రోడ్డు ప్రమాదాలలో ప్రాణాలు పోకుండా బయట పడొచ్చని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. శుక్రవారం జాతీయ రహదారి భద్రతా వారోత్సవాల్లో భాగంగా రవాణా మరియు పోలీసుశాఖ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన హెల్మెట్ అవగాహన మోటారు సైకిల్ ర్యాలీలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ ఖరేలు పాల్గొన్నారు. ఐడిఓసి కార్యాలయం నుండి గణేష్ చౌక్ మీదుగా డా బిఆర్ అంబేద్కర్ సెంటర్ వరకు కొనసాగిన ర్యాలినీ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ జెండా ఊపి ప్రారంభించగా జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీలు హెల్మెట్ ధరించి వాహనాలు నడిపి పలువురిని ఆకర్షించారు. అనంతరం డా బిఆర్ అంబేద్కర్ సెంటర్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్, ఎస్పీ పలువురు డ్రైవర్లకు ఉచిత కళ్లద్దాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వాహనదారులు హెల్మెట్ ధరించడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు ప్రాణాలను కాపాడుకోవడానికి అవకాశం ఉందని తెలిపారు.

దేశంలో సగటున 70 శాతం రోడ్డు ప్రమాదాలలో ద్విచక్ర వాహన దారులు హెల్మెట్ ధరించకపడోవడం వల్ల ప్రాణాలు కోల్పోతు న్నారని, ఇది చాలా బాధాకరమని తెలిపారు.

ప్రతి ద్విచక్ర వాహన దారులు విధిగా హెల్మెట్ ధరించాలని, ఇతర వాహనాలు నడిపే డ్రైవర్లు సీట్ బెల్ట్ ధరించి వాహనం నడపాలని సూచించారు.

రోడ్డు పై ప్రయాణం చేసే సమయంలో ప్రతి ఒక్కరూ ఒక్క సారి తమ కుటుంబ సభ్యులను గుర్తుచేసుకుని వాహనం నడపాలని, తమతో పాటు ఇతరులకు ఇబ్బందులు కలగకుండా రోడ్డు భద్రతా నియమాలను, ప్రమాణాలను పాటిస్తూ వాహనాలు నడిపి సురక్షితంగా గమ్యం చేరాలని కలెక్టర్ సూచించారు.

జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే మాట్లాడుతూ జిల్లాలో వాహనదారులకు రోడ్డు భద్రత, హెల్మెట్ ధరించడంపై అవగాహన కల్పించడానికి హెల్మెట్ ర్యాలీ నిర్వహించడం జరిగిందని తెలిపారు.

జిల్లాలో ఎక్కువగా బొగ్గు, ఇసుక లారీలు రవాణా ఎక్కువగా జరుగుతుందని రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు పెద్ద సంఖ్యలో ద్విచక్ర ప్రమాదాల బారినపడి గాయపడి మరణిస్తున్నారని తెలిపారు. హెల్మెట్ ధరించడం వల్ల ప్రాణాలను కాపాడుకోవచ్చు అని తెలిపారు.

# విద్యార్థులకు తోడుగా ఉంటాం

.కూసుమంచి , జనవరి 31 (ప్రభాతవార్త



: కూసుమంచి మండలంలో కొత్తగా ఏర్పాటు చేసిన ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు నేస్తం వెల్ఫేర్ సొసైటీ కచ్చితంగా అండగా ఉంటుందని ఆ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షుడు చిలకల నాగార్జున భరోసానిచ్చారు. జూనియర్ కళాశాల విద్యార్థులకు సుమారు రూ.25,000ల విలువ కల్గిన క్రీడా సామాగ్రితోపాటు వాటర్ డిస్పెన్సర్, రిఫ్రిజిరేటర్ ను నేస్తం వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో వితరణ చేశారు. ఈ సందర్భంగా జూనియర్ కళాశాల లో ప్రిన్సిపాల్ వీరభద్రరావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో నాగార్జున మాట్లాడుతూ నేస్తం వెల్ఫేర్ సొసైటీ 2012సంవత్సరంలో ఏర్పాటు చేశామని, ఆ రోజు నుంచి ఈ రోజు వరకు వందల సేవా కార్యక్రమాలు చేశామని అన్నారు.. ముఖ్యంగా విద్యార్థుల కోసం ఎక్కువ సేవా కార్యక్రమాలు చేపట్టామని అన్నారు. ఎన్నో ఏళ్ళ తరువాత కూసుమంచి మండలానికి కొత్తగా జూనియర్ కళాశాలను రాష్ట్ర రెవెన్యూ గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మంజూరు చేసి, వెంటనే ప్రారంభించారని, దీంతో నిరుపేద విద్యార్థుల ఎన్నో ఏళ్ళ కల నెరవేరిందన్నారు. అందుకు మంత్రికి ధన్యవాదాలు తెలిపారు. అలాంటి కళాశాలలో మొదటి బ్యాచ్ గా చదువుకుంటున్న విద్యార్థులకు అండగా ఉండాలని నేస్తం వెల్ఫేర్ సొసైటీ భావించిందని, అందుకు విద్యార్థులు, కళాశాల ప్రిన్సిపాల్ కోరిక మేరకు క్రీడా సామాగ్రితోపాటు వాటర్ డిస్పెన్సర్, రిఫ్రిజిరేటర్ ను అందిస్తున్నామని తెలిపారు. అలాగే కళాశాల టాఫర్ కు రూ.5016, నూరు శాతం హాజరు ఉన్నవారికి రూ.5016 అందిస్తామని హామినిచ్చారు. అలాగే విద్యార్థులకు, కళాశాలకు నిత్యం అందుబాటులో ఉంటూ మరిన్ని సేవ కార్యక్రమాలను చేసేందుకు ముందుకు వస్తామని, విద్యార్థులందరు కష్టపడి చదువుకోవాలని, మంచి ర్యాంకులు సాధించాలని కోరారు. నేస్తం వెల్ఫేర్ సొసైటీ సలహాదారులు, పెంద్ర అంజయ్య మాట్లాడుతూ విద్యార్థుల్లో క్రమశిక్షణ ఎంతో అవసరమని, ఆ క్రమశిక్షణ ఎంతో మీ భవిష్యత్ కు పునాది వేస్తుందన్నారు. ఇంటర్ మీడియట్ దశ మీ భవిష్యత్ ను నిర్ణయించే సమయం అని, ఈ సమయాన్ని వృదా చేయకుండా ఇష్టపడి చదవాలని కోరారు. ప్రిన్సిపాల్ వీరభద్రరావు మాట్లాడుతూ జూనియర్ కళాశాల విద్యార్థులకు అడగ్గానే పెద్ద మనుసు చేసుకుని ఇంత పెద్ద మొత్తంలో క్రీడా సామాగ్రితోపాటు వాటర్ డిస్పెన్సర్, రిఫ్రిజిరేటర్ ను అందించడం చాలా సంతోషకరమన్నారు. అనంతరం నేస్తం వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు నాగార్జునను, సభ్యులు పెంద్ర అంజయ్య, జ్యోతుల శివ, ఆడేపు శివను కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో "నేస్తం వెల్ఫేర్ సొసైటీ" టీం సభ్యులు.. గోపె మదు, కొండా విజయ్, మాగి మహేష్, కళాశాల ప్రిన్సిపాల్ వీరభద్రరావు, వైస్ ప్రిన్సిపాల్ రమ్యకృష్ణ, సోమలింగం, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## వ్యవసాయ కూలీల ట్రాక్టర్ బోల్తా: ఒకరి మృతి , ముగ్గురి పరిస్థితి ఆందోళనకరం

బోనకల్. ప్రభాతవార్త,,







పొట్టకూటి కోసం ఆంధ్ర ప్రాంతానికి ట్రాక్టర్ మీద 25 మంది కూలీలు వెళుతున్నారు. అయితే ట్రాక్టర్ డ్రైవర్ నిర్లక్ష్యం, అతివేగం ప్రమాదానికి కారణం కావడంతో 25 కుటుంబాలు ప్రమాదంలో గాయపడ్డారు. ఇందులో ఒకరు అక్కడకక్కడే మృతి చెందింది. ముగ్గురికి పరిస్థితి ఆందోళనకారంగా ఉంది. పదిమందికి తీవ్ర గాయాలు కాగా 10 స్వల్ప గాయాలు అయిన సంఘటన మండల కేంద్రంలోని వైరా జగ్గయ్యపేట ప్రధాన రహదారిలోనే సాగర్ కాలువ వద్ద శుక్రవారం చోటుచేసుకుంది. ప్రత్యక్ష సాక్షులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. బోనకల్ గ్రామానికి చెందిన 25 మంది వ్యవసాయ కూలీలు ఆంధ్ర ప్రాంతంలోనే ఎన్టీఆర్ జిల్లా వత్సవాయి మండల కేంద్రానికి చెందిన రైతుకు మిర్చి పనుల కోసం రైతు పంపించిన ట్రాక్టర్ లో వెళ్తున్నారు. బోనకల్ గ్రామం దాటగానే సాగర్ కాలువ సమీపంలో వ్యవసాయ కూలీలతో వెళ్తున్న ట్రాక్టర్ డ్రైవర్ ముందుగా వెళుతున్న ఓ వాహనాన్ని ఓవర్ టేక్ చేయబోగా ఎదురుగా లారీ వస్తుండటంతో ఒక్కసారిగా డ్రైవర్ కంగుతున్నాడు. దీంతో ట్రాక్టర్ రోడ్డు పక్కనే గల లోయలో బోల్తా పడింది. కూలీలు ఉన్న ట్రక్ బోల్తా పడటంతో యార్లగడ్డ వరమ్మ, ఆత్మకూరి లక్ష్మీదేవి, లింగనబోయిన నాగమణి, మరీదు ధనలక్ష్మి ట్రక్కు కింద పడ్డారు. మిగిలిన 16 మంది కూలీలు ఆ పక్కనే నీటి గుంతలో పడ్డారు. ట్రక్కు కిందపడిన యార్లగడ్డ వరమ్మ(60) అక్కడకక్కడే మృతి చెందింది. ఆత్మకూరు లక్ష్మీదేవి, లింగనబోయిన నాగమణి, మరీదు ధనలక్ష్మి లకు అత్యంత తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే స్థానికులు, పొలాలలో ఉన్న రైతులు బోల్తా పడిన ట్రక్కును పైకి లేపారు. మిగిలిన 16 మంది నీటి గుంతలోనే పడి ఉన్నారు. వారందరినీ స్థానికులు బయటకు తీశారు. వీరిలో మరీదు పద్మ, గాలి కృష్ణవేణి, నిమ్మగడ్డ సుబ్బమ్మ, మొర్ల మహాలక్ష్మి, మరీదు శైలజ, మోర్ల నారాయణమ్మ, లింగం సుశీల, పసల త్రివేణి, పెద్ద గౌండ్ల వెంకటరమణ, మరీదు సత్యం, జామిలి లకు తీవ్ర గాయాలయ్యాయి. మిగిలిన వారికి స్వల్ప గాయాలయ్యాయి. సంఘటన విషయం తెలుసుకున్న బోనకల్ గ్రామస్తులు పెద్ద ఎత్తున సంఘటన స్థలానికి చేరుకొని క్షతగాత్రులను కాపాడేందుకు ప్రయత్నాలు చేశారు. ఎస్సై కడగండ్ల మధుబాబు తన సిబ్బందితో హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకున్నారు. ఆ వెంటనే ట్రక్కు కింద పడి పరిస్థితి ప్రమాదకరంగా ఉన్న వారిని ముందుగా 108 లో ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మిగిలిన వారిని ట్రాలీ ఆటో, మరో మూడు 108 వాహనాలలో ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఎస్సై సంఘటన స్థలంలో ఉండి సహాయక చర్యలు చేపట్టారు. సంఘటన స్థలము వద్ద పరిస్థితి అతి భయంకరంగా ఉండటంతో వాహనాలు దాదాపు గంట పాటు నిలిచిపోయాయి. ఈ ప్రమాదానికి డ్రైవర్ నిర్లక్ష్యమే కారణమని తెలిసింది. ప్రమాదం జరిగిన వెంటనే ట్రాక్టర్ డ్రైవర్ పరారయ్యాడు. ఆత్మకూరు లక్ష్మీదేవి, నిమ్మగడ్డ సుబ్బమ్మ పరిస్థితి ఆందోళనకరంగా ఉండటంతో వైద్యులు హైదరాబాద్ తీసుకెళ్లాలని సూచించారు. మిగిలిన వారందరూ ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలోనే వైద్య చికిత్స పొందుతున్నారు. ఖమ్మంలో క్షతగాత్రులను వైరా ఏసిపి మహమ్మద్ అబ్దుల్ రెహమాన్ మధిర సిఐ దొంగరి మధు ఎస్ఐ కడగండ్ల మధుబాబు పరామర్శించారు. వరమ్మ మృతదేహానికి ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్టుమార్టం నిర్వహించారు. అనంతరం కుటుంబ సభ్యులు వరమ్మ మృతదేహాన్ని స్వగ్రామం తరలించారు. ఈ సంఘటనతో బోనకల్ గ్రామం అలుముకొని ఉంది. మృతి చెందిన గాయాలు పాలైన అందరూ కూడా ఒకే సామాజిక వర్గానికి చెందిన వారు కావటంతో పాటు బంధువులు కూడా కావడం విశేషం.

## పేకాట స్థావరంపై పోలీసులు దాడి

చంద్రుగొండ ప్రభాతవార్తే

పేకాట స్థావరంపై దాడి చేసి పేకాట ఆడుతున్న ఆరుగురు నీ అదుపులోకి తీసుకుని వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై శివరామకృష్ణ తెలిపారు. శుక్రవారం చంద్రుగొండ పోలీస్ స్టేషన్ లో ఎస్సై శివరామకృష్ణ పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేసి వివరాలు తెలిపారు.. మండల పరిధిలోని బెండలపాడు గ్రామ శివారులో కొంతమంది పేకాట ఆడుతున్నట్లు పోలీసు వారికి నమ్మదగిన సమాచారం రావడంతో తమ సిబ్బందితో కలిసి వెళ్ళి పేకాట స్థావరంపై దాడి చేయగా పేకాట ఆడుతూ ఆరుగురు వ్యక్తులను రెడ్ హ్యాండ్ గా పట్టుకోవడం జరిగిందన్నారు. వారి వద్ద నుంచి ఆరు సెల్ ఫోన్లు, నాలుగు మోటర్ సైకిల్లు, రూ 8,160 రూపాయలు నగదును స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. మండల పరిధిలో కోడి పందాలు, పేకాట, నిర్వహించినట్లు తెలిస్తే అట్టి వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. మీ ప్రాంతాల్లో చట్ట విరుద్ధమైన కార్యకలాపాలు ఎవరైనా నిర్వహిస్తే వెంటనే పోలీస్ వారికి లేదా 100 డయల్ చేసి చెప్పాలని తెలిపారు. చట్ట విరుద్ధమైన నేరాలు చేయడం ద్వారా వ్యక్తిగత జీవితానికే కాకుండా కుటుంబానికి హానికరం జరుగుతుందన్నారు. కావున ప్రతి ఒక్కరు చెడు వ్యసనాలకు దూరంగా ఉండి సమాజంలో శాంతిభద్రతలను కాపాడాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ రవి, కానిస్టేబుల్స్ రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## వ్యాపారంలో చక్కగా రాణించాలి.


కూసుమంచి, జనవరి31 (ప్రభాతవార్త) :



వినియోగదారులకు నాణ్యమైన వస్తువులు అందించి మంచి పేరుప్రఖ్యాతులు పొందాలని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వ్యక్తిగత సహాయకుడు తుంబూరి దయాకర్ రెడ్డి అన్నారు, శుక్రవారం పాలేరులో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ వరమహాలక్ష్మీ ఎంటర్ ప్రైజెస్ పెయింట్ షాపును ఆయన ప్రారంభించారు, ఈ సందర్భంగా ఆయన షాపు యజమాని మండవ నవీన్ గౌడ్ ను అభినందించారు. మంచి నాణ్యమైన రంగులు, ఇతర వస్తువులు మంచి మన్నిక గలవాటిని విక్రయించి వ్యాపార రంగంలో రాణించాలని ఆకాంక్షించారు. వ్యాపారంపై ఎక్కువ శ్రద్ధపెట్టి దినదినం ముందుకు సాగాలని దీవించారు. అనంతరం షాపు యజమాని నవీన్ గౌడ్ మాట్లాడుతూ అసలు ఈ కార్యక్రమానికి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హాజరు కావల్సి ఉందని, అనివార్య కారణాల వల్ల ఆయన పర్యటన వాయిదా పడిందని, తమ విన్నపం మన్నించి సకాలంలో హాజరై తమ వ్యాపారసముదాయాన్ని ప్రారంభించినందుకు తుంబూరికి నవీన్ గౌడ్ కుటుంబసభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం తుంబూరి నవీన్ గౌడ్ ను కౌంటర్ నందు ఏర్పాటు చేసిన చైర్ లో కూర్చోబెట్టి కొన్ని వస్తువులు కొనుగోలు చేశారు. ఈ కార్యక్రమంలో సీడీసీ చైర్మన్ యర్రబోలు సూర్యనారాయణ రెడ్డి, కూసుమంచి క్యాంపు కార్యాలయ ఇన్చార్జి భీమిరెడ్డి శ్రీనివాసరెడ్డి, మాజీ సి డి సి చైర్మన్ జూకూరి గోపాలరావు, కంచర్ల జీవన్ రెడ్డి, కంచర్ల ప్రదీప్ రెడ్డి, బంధుమిత్రులు, గ్రామస్తులు, పెయింటర్లు తదితరులు పాల్గొన్నారు.

## మిర్చితోటను ధ్వంసం చేసిన దుండగులు

బోనకల్: ప్రభాతవార్త,,



మండలంలోని మోటమర్రికి చెందిన గుడిద వీరభద్రం అనే కౌలురైతు ఎకరం మిర్చి పంటను గుర్తుతెలియని దుండగులు గురువారం రాత్రి ధ్వంసం చేశారు. ఓ మహిళ భూయజమాని దగ్గర భూమిని కౌలుకు తీసుకుని వీరభద్రం మిర్చి సాగుచేశాడు. కొడవళ్లతో పూర్తి ఎకరం మిర్చి పంటను నరికివేశారు. భూవివాదం ఉండటమే వంటను ధ్వంసం చేయడానికి కారణమని వీరభద్రం తెలిపాడు. సుమారు రూ.3లక్షల నష్టం వాటిల్లిందని కన్నీరుమున్నీరయ్యాడు.

## దోషులను కఠినంగా శిక్షించాలి

,మిర్చి పంటను ధ్వంసం చేసిన దోషులను శిక్షించాలని సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు డిమాండ్ చేశారు. శుక్రవారం ధ్వంసం చేసిన మిర్చి పంటను సిపిఐ జిల్లా సమితి సభ్యులు తూము రోషన్ కుమార్ కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆనందరావు మాట్లాడుతూ.. భూమి పట్టాదారునిపై, కౌలుదారునిపై వ్యక్తిగత కక్షను పెట్టుకొని గ్రామానికి చెందిన కొందరు ఈ ఘాతకానికి ఒడిగట్టారని ఆరోపించారు. పచ్చని పల్లెలో ఈ రకమైన సంస్కృతి మంచిది కాదని, రాజకీయనాయకులు ఈ రకమైన చర్యలకు ప్రత్యేక్షంగానీ, పరోక్షంగానీ దూరంగా ఉండాలని సూచించారు. కౌలురైతుకు రూ.3లక్షలపైగా నష్టం వాటిల్లిందని, పోలీసు అధికారులు వీరభద్రంకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బాలబోయిన రాము, వంగాల కృష్ణ, కౌలురైతు వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

## క్షతగాత్రులతో ఫోన్లో మాట్లాడిన డిప్యూటీ సీఎం భట్టి

బోనకల్.ప్రభాతవార్త,

,మృతురాలి కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని డిప్యూటీ సీఎం భట్టి క్షతగాత్రులతో ఫోన్లో మాట్లాడి ధైర్యం చెప్పారు. డిప్యూటీ గాయపడినతో మాట్లాడి ధైర్యం చెప్పిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమాఅ్కధికారులను అడిగి ప్రమాద తీవ్రతను తెలుసుకున్న భట్టిమృతి చెందిన మహిళా కూలీ యార్లగడ్డ వరమ్మ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమాగ్కాయాలు పాలైన వారికి మెరుగైన వైద్యం అందించాలని ఖమ్మం ప్రధాన ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులకు ఆదేశాలు ఇచ్చారు.




## విద్యార్థులందరూ రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కలిగి ఉండాలి

**-ట్రాఫిక్ ఎస్సై మధుప్రసాద్**

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*



విద్యార్థులందరూ రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కలిగి ఉండాలని ట్రాఫిక్ ఎస్సై మధుప్రసాద్ అన్నారు. జాతీయ రహదారి భద్రత వారోత్సవాల సందర్భంగా శుక్రవారం పట్టణంలోని శ్రీనన్నపనేని మోహన్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు పోటీ పరీక్ష నిర్వహించారు. పరీక్ష అనంతరం ఎస్సై మధుప్రసాద్ మాట్లాడుతూ ... విద్యార్థులు రోడ్డు భద్రత నియమాలను తెలుసుకుని, తమ తల్లిదండ్రులకు, బంధువులకు, ఇంటి చుట్టుపక్కల వాళ్ళకు తెలియజేయాలని సూచించారు. అలాగే చేయడం ద్వారా రోడ్డు ప్రమాదాలను అరికట్టవచ్చనని తెలియజేశారు. నేటి బాలలే రేపటి పౌరులు కనుక సమాజ శ్రేయస్సుకు విద్యార్ది దశ నుంచే పాటుపడాలని కోరారు. అనంతరం పోటీ పరీక్షలో 60 మంది విద్యార్థులు పాల్గొనగా ప్రతిభ చూపిన విద్యార్థులను ప్రథమ, ద్వితీయ, తృతీయ విజేతలుగా ఎంపిక చేసి మెమోంటో, బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీసు సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్దులు పాల్గొన్నారు.

## టీడీపీ నుంచి షేక్ అజీమ్ సస్పెండ్

*సారపాక, ప్రభాతవార్త :*

తెలుగుదేశం పార్టీ మహబూబాబాద్ పార్లమెంట్ మాజీ ప్రధాన కార్యదర్శి ఎస్కె అజీమ్‌ను ఆ పార్టీ జాతీయ క్రమశిక్షణ కమిటీ సభ్యుడు బంటు వెంకటేశ్వర్లు ముదిరాజ్ సస్పెండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం సస్పెండ్ ఉత్తర్వులను జారీ చేశారు. గత కొద్ది రోజులుగా పార్టీకు తీవ్ర నష్టం కలిగించే విధంగా పార్టీ కార్యకర్తలను పార్టీ అనుబంధ సంఘాలను ఇబ్బంది పెడుతూ కార్యక్రమాలను నిర్వహించినందుకు గాను ఈ చర్యలు తీసుకోవడం జరిగిందని, భద్రాద్రికొత్తగూడెం జిల్లా ఐటీసీ భద్రాచలం పేపర్ బోర్డు కర్మాగారం సారపాక కార్మిక సంఘం ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అనుబంధ సంఘం అయిన టీఎన్‌టీయూసీకు కాకుండా పార్టీ పెద్దలకు కానీ, పార్టీ శ్రేణులకు కాని ఎలాంటి సంప్రదింపులు చేయకుండా తన ఇష్టానుసారంగా పార్టీకు నష్టం కలిగించే విధంగా ఇతర పార్టీకు మద్దతు ఇచ్చి పార్టీకు తీవ్ర అన్యాయం చేసినందుకు ఈ చర్యలు తీసుకోవడం జరిగిందని బంటు వెంకటేశ్వర్లు ముదిరాజ్ సస్పెండ్ ఆదేశ పత్రంలో పేర్కొన్నారు.

## భద్రాచలం పట్టణ ఎస్సై రామకృష్ణకు లభించిన అరుదైన గౌరవం

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*




భద్రాచలం పట్టణ ఎస్సై బి.రామకృష్ణకు అరుదైన గౌరవం లభించింది. రాష్ట్ర ప్రభుత్వం నిజాయతీగా, నిబద్ధత, క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తున్న పోలీసులను ఎంపిక చేసి పతకాలతో సత్కరించే బృహత్కర కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఈ తరుణంలో ఎస్సై బీ.రామకృష్ణకు ఉత్కృష్ట సేవా పథక్ అనే పతకం వరించింది. దీంతో శుక్రవారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన సాయుధ బలగాల డీ -మొబిలైజేషన్ పరేడ్ మైదానంలో జిల్లా ఎస్పీ బీ.రోహిత్‌రాజు పతకంతో ఎస్సై రామకృష్ణను సత్కరించారు. ఈ సందర్భంగా ఎస్సై రామకృష్ణకు పలువురు పోలీసు శాఖ అధికారులు, భద్రాచలం పట్టణ ప్రముఖులు శుభాకాంక్షలు తెలియజేశారు.

## ప్రాణాంతక వ్యాధులను గుర్తించడానికి మెగా హెల్త్‌క్యాంపులు ఏర్పాటు

**-ఐటిడిఏ పీవో బీ.రాహుల్**

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



మారుమూల ప్రాంతాలలో నివసించే గిరిజనులు ముఖ్యంగా గర్భిణీ స్త్రీలు ప్రాణాంతకమైన వ్యాధులకు వైద్య పరీక్షలు చేయించుకోలేని గిరిజనుల సౌలభ్యం కొరకు ఈ మెగా హెల్త్ క్యాంపులు ఎంతో దోహదం చేస్తాయని ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి బి. రాహుల్ అన్నారు. శుక్రవారం దుమ్ముగూడెం మండలం గౌరారం ఆశ్రమ పాఠశాలలో ఐటీడీఏ, వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో జాతీయ ఆరోగ్య మిషన్ పదకం ద్వారా ఏర్పాటుచేసిన ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఆయన సందర్శించి శిబిరానికి వచ్చిన గిరిజన మహిళలతో అందుతున్న వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పీవో మాట్లాడుతూ కొండ కోనల్లో నివసించే ఆదివాసి గిరిజనులకు కార్పొరేట్ స్థాయిలో వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించి దానికి సంబంధించిన మందులు అందజేసి ప్రమాదకరమైన జబ్బులను నయం చేయడానికి వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈ వైద్య శిబిరంలో వివిధ భయంకరమైన జబ్బులకు సంబంధించిన ప్రత్యేక వైద్య నిపుణులచే వివిధ రకాల స్కానింగ్లు చేయించి రోగ నిర్ధారణ అయితే వాటికి సంబంధించిన మందులు అందజేయడం జరుగుతుందని అన్నారు. ఈ శిబిరంలో గర్భిణీ స్త్రీల ప్రత్యేక స్కానింగ్, సాత్విక కంటి కంటి పరీక్ష, చిన్నపిల్లల, చర్మవ్యాధి, చెవి, గొంతు వైద్య నిపుణులచే ఉదయం 10.00 గంటలనుండి 3 గంటలవరకు ప్రత్యేక వైద్య నిపుణులచే నిర్వహించడం జరిగిందని అన్నారు. ఇందులో భాగంగా గర్భిణీ స్త్రీలకు స్కానింగ్ , అవసరమైన ల్యాబ్ టెస్ట్ చేయడం జరిగిందని, 570 మంది పేషెంట్లకు వివిధ రకాల వైద్య పరీక్షలు జరిపి సరిపడా మందులు అందజేయడం జరిగిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డి ఎం హెచ్ ఓ భాస్కర్, ప్రోగ్రాం అధికారి బాలాజీ, డాక్టర్లు చైతన్య, పుల్లారెడ్డి, రేణుక రెడ్డి, నాగరాజు, సచిన్, మోనిక, వెంకన్న, వాణి, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమం గాలికి వదిలి ప్రజా ప్రభుత్వం

**-బిఎస్పీ జిల్లా ఇన్ చార్జ్ తడికల శివకుమార్**

*చర్ల, ప్రభాతవార్త :*




అనేక హామీలు ఇచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీ ప్రజా సంక్షేమాన్ని మరచిపోయిందని,సంక్షేమ పథకాలు అమలు చేయడం లో పూర్తి గా వైఫల్యం చెందిందని బహుజన్ సమాజ్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇన్ చార్జ్ తడికల శివకుమార్ అన్నారు. శుక్రవారం చర్ల మండలం కేంద్ర లోని బిఎస్పీ మండల కార్యాలయం లో చర్ల మండల అధ్యక్షుడు కొండా కౌశిక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆ పార్టీ ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ... కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం దాటినా ప్రజలకు ఇచ్చిన ఎన్నికల హామీలు నెరవేర్చడం లో మీన మేషాలు లెక్కిస్తూ కాలయాపన చేసిందని, ఇప్పుడు ఎన్నికల కోడ్ వచ్చిందని మరింత కాలం గడుపుతుందని, ప్రజా జీవనం అస్తవ్యస్తంగా మారడానికి ఇదే కారణమని అన్నారు.ఈ విషయాలను ప్రజా క్షేత్రం లో తెలియజేసి,కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలు ఎండగట్టి స్థానిక సంస్థల ఎన్నికలలో తగిన బుద్ధి చెబుతామని అన్నారు. ఈ కార్యక్రమం లో భద్రాచలం నియోజకవర్గ అధ్యక్షుడు కొండా చరణ్,నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి సామల ప్రవీణ్, మండల నాయకురాలు పంబి కుమారి తదితర బిఎస్పీ నాయకులు పాల్గొన్నారు.

## కానిస్టేబుల్స్‌ల సేవలు బేష్

**-సిఐ రాజువర్మ**

*చర్ల, ప్రభాతవార్త :*

చర్ల పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తూ ఉత్తమ సేవలు అందించిన ముగ్గరు కానిస్టేబుల్స్ కె.రవీంద్ర బి.ఉపేందర్ వి.అయ్యప్ప అప్పల నాయుడులకు కఠిన సేవా పథకాలు ఎంపిక అయ్యాడం అభినందనీయమని చర్ల సీఐ రాజువర్మ అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం నుండి యాంత్రిక్ సురక్ష పథకం పొందడం ఎంతో గర్వకారణం అన్నారు.వృత్తిలో మరింత రాణించి మరిన్ని సేవా పథకాలు పొందాలని ఆకాంక్షించారు.వీరిని చర్ల ఎస్.ఐ లు నర్సిరెడ్డి ,కేశవ్, స్టేషన్ సిబ్బంది సహచరులు అబినందించారు.



## బడికి వెళ్తేనే విద్యార్థులకు బంగారు భవిష్యత్తు

**-నర్సాపురం పాఠశాల హెచ్‌ఎం బెక్కంటి శ్రీనివాసరావు**

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



బడి ఈడు వచ్చిన సక్రమంగా బడికి వెళ్తేనే వారి భవిష్యత్తు బంగారు బాటలు వేస్తుందని నర్సాపురం కాంప్లెక్స్ హెచ్‌ఎం బెక్కంటి శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం కాంప్లెక్స్ పరిధిలోని అంబేద్కర్ కాలనీ ప్రాథమిక పాఠశాల ఆవరణలో గ్రామ విద్య పర్యవేక్షణ కమిటీ, నర్సాపురం పాఠశాలలో 6 నుంచి 10వ తరగతి చదువుకునే విద్యార్థుల తల్లిదండ్రులతో ఆయన సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులతో ఆయన మాట్లాడుతూ ... తూరుబాక గ్రామం నుంచి 10వ తరగతి చదువుతున్న విద్యార్థులు కొంతమంది పాఠశాలకు సక్రమంగా రావడం లేదని, మార్చి నెలలో 10వ తరగతి పరీక్షలు ఉన్న దృష్ట్యా ప్రతి విద్యార్థి అంకిత భావంతో ప్రతి రోజు పాఠశాలకు హాజరై ప్రణాళికంగా చదువుకుంటేనే మంచి ఫలితాలు వస్తాయని, విద్యార్థులను ఖచ్చితంగా క్రమం తప్పకుండా పాఠశాలకు పంపించాలని, తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. విద్యార్థి దశలోనే క్రమశిక్షణతో విద్యనభ్యసిస్తే వారికి బంగారు భవిష్యత్తు ఉంటుందని ఆ విధంగా విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు సహకరించి పిల్లల మంచి భవిష్యత్తుకు బాటలు వేయాలన్నారు.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ కాలనీ ప్రధానోపాధ్యాయుడు చిట్టిబాబు, కాంప్లెక్స్ రిసోర్స్ పర్సన్ దుర్గారావు, గ్రామస్తులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## కమనీయం గా రామయ్య నిత్య కళ్యాణం

*భద్రాచలం కల్చరల్ ప్రభాతవార్త:*



భద్రాచలం శ్రీ సీతరామ చంద్ర స్వామి వారి దేవస్థానం లో శుక్రవారం స్వామి వారి కళ్యాణం కమనీయము జరిగింది. ఆలయ అర్చకులు ముందుగా ఆలయ తలుపులు తెరిచి స్వామీవారికి సుప్రభాత సేవ నిర్వహించారు. అనంతరం ఆరాధన, సేవకాలం, నిత్య బలిహరణ తదితర పూజాది కార్యక్రమాలు యధా విధిగా నిర్వహించారు. అనంతరం బేడా మండపం లో కొలువుతీరిన లక్ష్మణ సమేత శ్రీ సీతారామచంద్రస్వామి వారి ఉత్సవమూర్తులకి లకు నిత్య కళ్యాణం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో పదుల సంఖ్య లో దంపతులు పాల్గొని స్వామివారి నిత్య కళ్యాణం జరిపించుకున్నారుతదుపరి మూల విరాట్ లని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. కళ్యాణం చేయించుకున్న భక్తులకు వైదిక పెద్దలు శేష వస్త్రాలను కళ్యాణం లడ్డూలను ప్రసాదాలను అందజేశారు

# రోడ్డు భద్రత మనందరి బాధ్యత

## జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్

*కొత్తగూడెం, జనవరి 31 - ప్రభాతవార్త:*
రోడ్డు భద్రత మనందరి బాధ్యత అని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాల ముగింపు లో భాగంగా శుక్రవారం రవాణా శాఖ ఆధ్వర్యంలో కొత్తగూడెం ప్రకాశం స్టేడియం నుండి రైల్వే







స్టేషన్ వరకు రోడ్డు భద్రత అవగాహన ర్యాలీని జిల్లా కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... రోడ్డు నిబంధనలను పాటిస్తూ ప్రమాదాలను అరికట్టాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. రోడ్డు భద్రత వారోత్సవాలను ఏటా నిర్వహించి వాహనదారులకు రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన కల్పిస్తున్నామన్నారు. వాహనాలలో ప్రయాణించేటప్పుడు సీటు బెల్టు విధిగా ధరించాలని, ఇన్సూరెన్స్, డ్రైవింగ్ లైసెన్స్ పత్రాలను తీసుకెళ్లాలని చెప్పారు. వాహనాలు నడిపేటప్పుడు మద్యం సేవించడం సెల్ఫోన్ లో మాట్లాడటం నిద్రలేమి వంటి కారణాలతో డ్రైవింగ్ చేయడం వలన ప్రమాదాలకు గురి అవుతున్నారని, ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించకూడదని ఆయన చెప్పారు. ద్విచక్ర వాహనదారులు వాహనాలు నడిపే సమయంలో విధిగా హెల్మెట్ ధరించాలని దాని ద్వారా ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు ప్రాణ నష్టం జరగకుండా హెల్మెట్ కాపాడుతుందని కలెక్టర్ అన్నారు. ఈ ర్యాలీలో రవాణా,పోలీస్ శాఖ అధికారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ప్రకాశం స్టేడియం నుండి ప్రారంభమైన ర్యాలీ బస్టాండ్ మీదుగా ముర్రేడు వాగు బ్రిడ్జి వద్ద నుండి తిరిగి రైల్వే స్టేషన్ వరకు సాగింది. ఈ కార్యక్రమంలో రవాణా శాఖ అధికారి వెంకటరమణ, చాతకొండ 6వ బెటాలియన్ సీఐ బ్రహ్మం, మోటార్ వెహికల్ అధికారులు మనోహర్, భీమ్ సింగ్, వెంకట పుల్లయ్య, ట్రాఫిక్ ఎస్ఐ నరేష్, సిబ్బంది పాల్గొన్నారు.

# పదవీ విరమణ పొందిన ముగ్గురు పోలీస్ అధికారులకు సన్మానం

*కొత్తగూడెం క్రైం, జనవరి 31 - ప్రభాతవార్త:*
పోలీస్ శాఖలో విధులు నిర్వర్తిస్తూ పదవీ విరమణ పొందిన ఇద్దరు ఏఎస్సైలు, ఏఆర్ఎస్సైలను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు జిల్లా హెడ్ క్వార్టర్స్‌లో ఘనంగా సత్కరించారు. ఇల్లందు పోలీస్ స్టేషన్‌లో ఏఎస్ఐగా విధులు నిర్వర్తిస్తున్న సర్వయ్య, మణుగూరు పోలీస్ స్టేషన్లో ఏఎస్సైగా విధులు నిర్వర్తిస్తున్న నిజాం అలీ, ఆర్మడ్ రిజర్వ్ విభాగంలో విధులు నిర్వర్తిస్తున్న ఓం ప్రకాష్ మిశ్రాలు శుక్రవారంతో పోలీసు శాఖలో తమ సర్వీస్‌ను ముగించుకొని పదవీ విరమణ పొందడం జరిగింది. గత 40 సంవత్సరాలుగా క్రమశిక్షణతో పోలీస్ శాఖలో పనిచేస్తూ ప్రజలకు సేవలు అందించిన ఈ ముగ్గురు అధికారులను ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. పదవీ విరమణ అనంతరం







ప్రభుత్వం నుంచి వారికి చెందాల్సిన అన్ని రకాల ప్రతిఫలాలను త్వరితగతిన అందేలా చర్యలు చేపట్టాలని జిల్లా పోలీస్ కార్యాలయ అధికారులకు సూచించారు. అనంతరం పదవీ విరమణ పొందిన పోలీసు అధికారుల కుటుంబ సభ్యుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. తమ శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో కలిసి సంతోషంగా గడపాలని తెలిపారు. భవిష్యత్తులో ఏ విధమైన సహాయం కావాలన్నా వెంటనే తమను సంప్రదించాలని వారికి తెలియజేశారు. పదవీ విరమణ పొందిన ముగ్గురు అధికారులు పోలీసు శాఖలో తమ అనుభవాలను ఎస్పీతో పంచుకున్నారు. అనంతరం జిల్లా పోలీసు శాఖలో వారు అందించిన సేవలకు గాను ఎస్పీ వారికి ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ డీఎస్పీ సత్యనారాయణ, వెల్ఫేర్ ఆర్ఐ కృష్ణారావు, హోమ్గార్డ్స్ ఆర్ఐ నరసింహారావు, అడ్మిన్ ఆర్ఐ లాల్ బాబు, ఎంటిఓ సుధాకర్, జిల్లా పోలీసు అధికారుల సంఘం అధ్యక్షులు శ్రీనివాసరావు, ఉపాధ్యక్షుడు ఏసోబు, తదితరులు పాల్గొన్నారు.

# పదవీ విరమణ పొందిన జీఎంకు సన్మానం

*కొత్తగూడెం, జనవరి 31 - ప్రభాతవార్త:*
సింగరేణి సంస్థ పర్సనల్ డిపార్ట్మెంట్‌లో సుమారు 34 సంవత్సరాలపాటు పనిచేసి శుక్రవారం పదవీ విరమణ చేస్తున్న జనరల్ మేనేజర్(పర్సనల్) వెల్ఫేర్ అండ్ ఆర్‌సి కే. శ్రీనివాసరావును జిఎం(పర్సనల్) ఐఆర్ అండ్ పిఎం కవితా నాయుడు, డిజిఎం(పర్సనల్) వెల్ఫేర్ జి.రాజేంద్ర ప్రసాద్, వెల్ఫేర్, ఏఈపిఏటిబి సెల్, ఆర్‌సి, ఐఆర్ పిఎం, ఈఈ సెల్, ఈఆర్‌పి, కమ్యూనికేషన్, స్పోర్ట్స్, సిపిఆర్ఎంఎస్, విభాగాల డిజిఎం(పర్సనల్)లు, పర్సనల్ మేనేజర్లు, డివై.పిఎంలు, సీనియర్ పిఓలు, ఇతర అధికారులు, పర్సనల్ డిపార్ట్మెంట్ల సిబ్బంది సింగరేణి ప్రధాన కార్యాలయ కాన్ఫరెన్స్ హాల్‌లో శుక్రవారం పూల మాలలతో, శాలువాలతో జ్ఞాపికలతో ఘనముగా సన్మానించారు. ఈ సంధర్భముగా వారు మాట్లాడుతూ... పదవీ విరమణ చేస్తున్న జనరల్ మేనేజర్(పర్సనల్) వెల్ఫేర్ ఆర్‌సి పర్సనల్ డిపార్ట్మెంట్ లో వెల్ఫేర్ ఆఫీసర్ నుండి జిఎం పర్సనల్ గా 34 సంవత్సరాల సుధీర్ఘ సర్వీసులో అంకిత భావం, క్రమశిక్షణ, సమయపాలనతో కష్టించి పనిచేశారని కొనియాడారు. ముఖ్యముగా కారుణ్య నియమకాలు, ఇంటర్నల్, ఎక్స్టర్నల్ ఉద్యోగ నియమకాల పరీక్షల నిర్వహణలో, స్పోర్ట్స్, స్కౌట్స్ అండ్ గైడ్స్ నిర్వహణ సక్రమముగా నిర్వహించటంలో ఎంతో కృషి చేశారని తెలుపుతూ తన శేష జీవితం సుఖ సంతోషాలతో ఆరోగ్యంగా గడపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డీజీఎం(పర్సనల్ )లు ఎస్. వరప్రసాద రావు, వైవిఎల్ వర ప్రసాద్, పర్సనల్ మేనేజర్ కే..ప్రకాశ రావు, డివై.పిఎంలు బి.సుశీల్ కుమార్, బి. గట్టు స్వామి కే.శివ కుమార్, వి.అనిల్, డి.నాగేశ్వర రావు, కే.సంతోష్ కుమార్, ప్రవీణ్ కుమార్, జికే.కిరణ్ కుమార్, సీనియర్ పిఓ టి.శ్రీనివాసరావు, డిపార్ట్మెంట్ అధికారులు, పర్సనల్ విభాగ సిబ్బంది పాల్గొన్నారు.




## చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

# బీసీ రాజకీయ యుద్ధభేరి సభ పోస్టర్ ఆవిష్కరణ



*కొత్తగూడెం టౌన్, జనవరి 31 - ప్రభాతవార్త:*
బీసీ జేఏసీ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 2 తారీఖున ప్రొఫెసర్ జయశంకర్ ప్రాంగణం ఆర్ట్స్ కాలేజ్ గ్రౌండ్ వరంగల్‌లో జరిగే బీసీ రాజకీయ యుద్ధభేరి సభను విజయవంతం చేయవలసిందిగా కోరుతూ పోస్టర్స్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా బీసీ జేఏసీ నాయకులు మాట్లాడుతూ... స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని, బీసీ నిరుద్యోగుల పాలిట శాపంగా మారిన ఈ డబ్ల్యూ సి రిజర్వేషన్ రద్దు చేయాలని, చేతి కులవృత్తులను పరిశ్రమలుగా గుర్తించి ప్రోత్సహించాలని, బీసీ పేద బిడ్డలకు ప్రభుత్వ భూములను పంపిణీ చేయాలని, దేశవ్యాప్తంగా కూడా కుల జనగణను చేయాలని, చట్టసభలలో బీసీ రిజర్వేషన్లు ప్రకటించాలని రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వాలను డిమాండ్ చేస్తూ ఎన్ని ఉద్యమాలు చేసినా చెవిటి వాడి ముందు శంఖం ఊదినట్టుగా మన పరిస్థితి ఉందన్నారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ సమావేశంలో మల్లెల రామనాథం ,మిట్టపల్లి సాంబయ్య ,అంకినీడు ప్రసాద్, కనుకుంట్లకుమార్ కురిమెళ్ళ శంకర్ ,కాసోజు రామాచారి బిక్షపతి బొడ్డు పెళ్లి సత్యనారాయణ శ్రీనివాస నాయుడు మెట్టల సైదిబాబు కుడికాల సమ్మయ్య రియాజ్ అహ్మద్ వేణు మహేష్ గౌడ్ కమలారాణి జయమ్మ మునీలా తదితరులు పాల్గొన్నారు

# ఎస్అండ్‌పీసీ సిబ్బందికి ముగిసిన శిక్షణ తరగతులు

*కొత్తగూడెం, జనవరి 31 - ప్రభాతవార్త:*
నాలుగు రోజుల పాటు జరిగిన 48వ ట్రాఫిక్ కంట్రోల్ శిక్షణా తరగతుల ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జనరల్ మేనేజర్ (సెక్యూరిటీ) చందా లక్ష్మీనారాయణ హాజరయ్యారు. సెక్యూరిటీ సిబ్బంది అందరికీ క్రమశిక్షణ అనేది ముఖ్యం అని, మనం క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తున్నపుడే మనకు గుర్తింపు వస్తుందని, ట్రాఫిక్ కంట్రోల్ శిక్షణ సెక్యూరిటీ సిబ్బంది అందరికీ అవసరం అని, ఈ శిక్షణ వలన డ్యూటీ జీవితంలోనే కాకుండా, వ్యక్తిగతంగా కూడా ఉపయోగకరమైనదని, ఈ శిక్షణ వలన ఎటువంటి రోడ్డు ప్రమాదాలు జరగకుండా, మెయిన్ గేటు వద్ద, చెక్ పోస్ట్ ల వద్ద రద్దీ లేకుండా సాఫీగా అందరు తమ విధులను సక్రమంగా నిర్వహించేందుకు దోహదం చేస్తుంది అని అన్నారు. యస్అండ్‌పిసి విభాగము పటిష్టంగా ఉండేందుకు కావలసిన అన్ని రకాల చర్యలు, యస్అండ్‌పిసి ట్రైనింగ్ సెంటర్ అభివృద్ధికి అన్ని రకాల సహాయ సహకారాలు యాజమాన్యం అందిస్తుంది అని, కావున సెక్యూరిటీ సిబ్బంది అందరు మెరుగైన వృత్తి నైపుణ్యంతో, అంకిత భావంతో విధులు నిర్వహిస్తూ, సింగరేణి ఆస్తులు, స్థలాలను పరిరక్షించాలని, సమాజ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ సమాజానికి ఆదర్శంగా నిలవాలి అని తెలిపారు. ట్రైనింగ్ అధికారి యం.డి. జాకీర్ హుస్సేన్, ట్రైనింగ్ ఇన్ స్పెక్టర్ నారాయణరెడ్డి, జి. భాస్కర్ రెడ్డి, జమేదార్, ట్రైనింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా వాసవీమాత ఆత్మార్పణ దినోత్సవం

*పాల్వంచ టౌన్, జనవరి 31 - ప్రభాతవార్త:*
ఆర్యవైశ్యుల కుల దైవం శ్రీవాసవి మాత ఆత్మార్పణం దినోత్సవం సందర్భంగా నటరాజ్ సెంటర్ అపోలో మెడికల్ దగ్గర నుండి లలిత పరమేశ్వరి అమ్మవారి గుడి దాకా పల్లకిలో అమ్మవారిని పాటలతో కీర్తనలతో అనేకమంది వాసవి అమ్మవారి సేవాదళ్ సభ్యులచే ఊరేగింపుగా తీసుకువెళ్లడం జరిగింది. అక్కడ గుడిలో ఉన్న పంచలోహ వాసవి మాత అమ్మవారికి వేద పండితులు చైతన్య శర్మ ఆధ్వర్యంలో అభిషేకములు పూజలు అష్టోత్తరములు జరిపించారు. ఆర్యవైశ్యుల కులదైవం వాసవి అమ్మవారు ఆత్మగౌరవానికి ప్రత్యేకగా ఆదిపరాశక్తిగా అవతరించి



హోమగుండమును ఏర్పాటు చేసుకొని ఆత్మార్పణం చేసుకోని ఆర్యవైశ్యులకు కులదైవం వాసవి మాతగా అయింది. ఈ కార్యక్రమంలో పాల్వంచ ఆర్యవైశ్య మండల అధ్యక్షులు, వాసవి క్లబ్ నాయకులు చలువాది ప్రకాష్, జిల్లా ఆర్యవైశ్య మహాసభ మహిళా అధ్యక్షురాలు పెండ్యాల రోజాలక్ష్మీ, ఉభయ జిల్లాల వాసవి క్లబ్స్ ఉప గవర్నర్ ధారా నరసింహారావు, వాసవి క్లబ్ బాధ్యులు ప్రెసిడెంట్ సంక సర్వేశ్, వాసవి వనితక్లబ్ అధ్యక్షురాలు సంక రమ, గుబ్బ దుర్గ, అరవపల్లి శ్రీలక్ష్మీ, దేవి ప్రసాద్, కొప్పరపు రాము, పెండ్యాలసతీష్, బచ్చు శ్రీనివాస్, ఆర్యవైశ్య మహాసభ పట్టణ అధ్యక్షులు తాటికొండ సురేష్, పద్మ, అరవపల్లి వెంకటేశ్వరరావు, అరవింద్, ప్రదీప్, అపోలో ప్రకాష్ వంకదారఇందిరా, కొప్పరపు సౌజన్య, తాటిపల్లి దీప్తి, తాటికొండ స్వప్న, రాధిక, వాసవి అనేకమంది మహిళా భక్తులు భక్తులు పాల్గొన్నారు

## తెలంగాణలో డేర్ అండ్ డైనమిక్ ఉమెన్ సీతాలక్ష్మీ

### - సన్మానించిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



*కొత్తగూడెం టౌన్, జనవరి 31 - ప్రభాతవార్త:*

తెలంగాణలో డేర్ అండ్ డైనమిక్ ఉమెన్ కొత్తగూడెం మున్సిపల్ మాజీ చెర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మీ అని, మహిళ అని చూడకుండా ఎన్ని ఇబ్బందులు పెట్టినా ఎదురు నిలబడ్డారని, అవిశ్వాసం పెట్టి పదవి నుంచి తొలగించాలని చూసినా తన దృఢమైన సంకల్పంతో తిరిగి ప్రథమ పౌరురాలుగా నిలిచారు... వందల కోట్ల నిధులతో కొత్తగూడెంను ఐదేండ్లలో కనీవినీ ఎరుగని రీతిలో అభివృద్ధి చేశారని, 2020 - 2025 కాలంలో మున్సిపల్ పాలక మండలిలో ఉండడం ఎంతో అదృష్టమని, పదవులు శాశ్వతం కాదు... చేసిన పనులే శాశ్వతంగా నిలిచిపోతాయని, బిఆర్ఎస్ హయాంలో మున్సిపాలిటీల్లో జరిగిన అభివృద్ధి దేశంలో ఎక్కడా జరగలేదని బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు అన్నారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో పదవి కాలం పూర్తి చేసుకున్న బిఆర్ఎస్ పార్టీ మున్సిపల్ చెర్మన్‌లు, వైస్ చెర్మన్‌లకు సన్మాన కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. దీనిలో భాగంగా కొత్తగూడెం మున్సిపల్ మాజీ చెర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మీని కేటీఆర్‌తో పాటు బిఆర్ఎస్ పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు తాతా మధు శాలువా, మెమోంటోతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. సమైక్య రాష్ట్రంలో మున్సిపాలిటీలు మురికి కూపాలుగా ఉండేవని, స్వరాష్ట్రం సాధించుకున్న పదేండ్లలో మున్సిపాలిటీలను ఎంతో సుదరంగా తీర్చిదిద్దామన్నారు. కొత్తగూడెం మున్సిపాలిటీ అభివృద్ధికి చెర్‌పర్సన్‌గా కాపు సీతాలక్ష్మీ ఎంతో శ్రమించారని, ఎన్ని ఇబ్బందులు పెట్టినా తట్టుకని నిలబడి వారికి చెంపపెట్టులా అభివృద్ది చేసి చూపించారన్నారు. అనంతరం కాపు సీతాలక్ష్మీ మాట్లాడుతూ.. తనకు చెర్‌పర్సన్‌గా అవకాశం కల్పించి సహకరించిన మాజీ సీఎం కేసీఆర్, కేటీఆర్, మాజీ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావుకు, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ తాతా మధుతో పాటు బిఆర్ఎస్ ముఖ్య నాయకులకు ధన్యవాదాలు తెలిపారు.

## ప్రజా ఉద్యమాలకు ఊపిరి పోసిన వీరుడు గద్దర్

*చంద్రుగొండ ప్రభాతవార్త*



ప్రజా ఉద్యమాలను తన మాట పాటల ద్వారా ఊపిరి పోసిన మహానీయుడు గద్దర్ అని అంబేద్కర్ యూత్ నాయకులు అన్నారు. శుక్రవారం గద్దర్ జయంతిని పురస్కరించుకొని చంద్రగొండ మండల కేంద్రంలో అంబేద్కర్ యూత్ మాల మహానాడు ఆధ్వర్యంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా గద్దర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ... శ్రామిక కూలీలతో మమేకమై ఎన్నో ప్రజా ఉద్యమాలు తన మాట పాటలతో నడిపి ప్రజల హక్కులను పొందేందుకు ఆయన చేసిన కృషి అమోఘమన్నారు. ఉద్యమాలకు తన మాట పాటల ద్వారా ఊపిరి నింపిన విప్లవకారుడుగా గొప్ప పేరు గావించారన్నారు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఉద్యమం సమయంలో దళిత బహుజనులను తన పాటతో ఏకం చేసి స్వరాష్ట్రం సాధించుకోవడంలో కూడా ఆయన కృషి అమోఘం అన్నారు. తెలంగాణ ఉద్యమంలో ముఖ్యంగా అమ్మ తెలంగాణమి ఆకలి కేకల గానమా, పొడుస్తున్న పొద్దు మీద నడుస్తున్న కాలమా, గంగమ్మ గంగమ్మ, కవి, వ్యాసకర్తగా ఉపన్యాసకుడిగా భారత దేశ చరిత్రలో మిగిలిపోయిన వ్యక్తి గద్దర్ అని, అలాంటి వ్యక్తి జన్మదినాన్ని తెలంగాణ ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాగబాబు, బాలకృష్ణ, బడుగు శంకర్, దాసరి రామారావు, రాయి రాజా, తలారి నాగరాజు, బడుగు సీతారాములు, పిల్లి నాగార్జున, బర్ల ప్రభాకర్, బేతి ప్రేమ్ దాస్, తలారి అరవింద్, బడుగు గణేష్, కొండ వంశీ, బేతి విష్ణు, అల్లి సుజాత, బడుగు కృష్ణవేణి, తదితరులు

## నేడు తెలంగాణ కాంగ్రెస్ కమిటీ లీగల్ సెల్ చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్ పర్యటన

*కొత్తగూడెం లీగల్, జనవరి 31 - ప్రభాతవార్త:*

తెలంగాణ కాంగ్రెస్ లీగల్ సేల్ రాష్ట్ర చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్ శనివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పర్యటిస్తారని లీగల్ సెల్ వైస్ చైర్మన్ బి. సంజయ్ కుమార్ తెలిపారు. మొదట భద్రాచలం వెల్లి అక్కడ న్యాయవాదులతో భేటీ అయిన తర్వాత, కొత్తగూడెం చేరుకుంటారని, కొత్తగూడెం లో న్యాయవాదుల తో ఇష్టా గోష్టి సమావేశం తర్వాత ఖమ్మం జిల్లా పర్యటన కు వెళతారని ఈ ప్రకటన లో పేర్కొన్నారు.

## పదవీ విరమణ పొందిన జీఎం పర్సనల్‌కు సన్మానం



*కొత్తగూడెం, జనవరి 31 - ప్రభాతవార్త:*

సింగరేణి కొత్తగూడెం హెడ్ ఆఫీస్ కార్పొరేట్‌లో వెల్ఫేర్ అండ్ ఆర్.సి,జి.ఎం గా విధులు నిర్వహిస్తూ పదవి విరమణ చేసిన కె.శ్రీనివాసరావును ఐఎన్టీయూసీ సెక్రెటరీ జనరల్ జనక్ ప్రసాద్‌ఆదేశాల మేరకు, కొత్తగూడెం ఏరియా ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ ఆధ్వర్యంలో హెడ్ ఆఫీస్ లోని వారి కార్యాలయంలో ఘనంగా సన్మానించడం జరిగింది. ఆయన వెల్ఫేర్ ఆఫీసర్ నుండి అంచెలంచెలుగా ఎదిగి సింగరేణి సంస్థ జిఎం వెల్ఫేర్ అండ్ ఆర్ సి గా పదవులు నిర్వహిస్తూ కార్పొరేట్ హెడ్ ఆఫీస్‌లో పదవి విరమణ చేయుచున్న వారికి అభినందనలతో పాటు ఆరోగ్యం మంచిగా ఉండాలని రజాక్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అధికారులు ఐటి జిఎం హరి శంకర్, ఎజిఎం మెయిన్ వర్క్ షాప్ రాజీవ్ కుమార్, ఆఫీస్ సిబ్బంది వరప్రసాద్, శ్రీనివాస్, పాస్‌నెట్, కోటేశ్వరరావు, ట్రెజరర్ బీముడు, సెంట్రల్ కమిటీ మెంబర్స్ విప్లవ రెడ్డి, కాసర్ల సమ్మయ్య, ఫిట్ కార్యదర్శిలు, ఎం.డి సత్తార్ పాష, శనిగరపు కుమార్, కే నట్రాజ్, డి శంకర్ బాబు, ఐఎన్టియుసి నాయకులు కలవల శ్రీనివాస్, సీతారామరాజు, యాకుబుద్దీన్, బాబుదిన్, కొప్పుల కుమార్, భాను కమల్, భరత్, చందులాల్, అధర్ శ్రీనివాసరావు ఎస్. ప్రభాకర్, కే కుమార్, సంజయ్, అల్తాఫ్, కాంపల్లి శ్రీనివాస్, మిత్రులు, శ్రేయోభిలాషులు, ఐఎన్టియుసి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 30 కుటుంబాలు సీపీఐలో చేరిక



*కొత్తగూడెం టౌన్, జనవరి 31 - ప్రభాతవార్త:*

స్థానిక శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు చొరవతో ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులుగా ఉన్న ప్రతి కుటుంబానికి చేర్చే విధంగా కృషి జరుగుతోందని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. సిపిఐ జిల్లా కార్యాలయం ఖిశేషగిరిభవన్‌ఖిలో శుక్రవారం చుంచుపల్లి మండలం, పెనగడప గ్రామపంచాయతి వనమానగర్‌కు చెందిన 30 కుటుంబాలు సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ సాబీర్ పాషా సమక్షంలో సిపిఐలో చేరాయి. వీరికి ఎర్రకండువా కప్పి పార్టీలోని ఆహ్వానించారు. అనంతరం జరిగిన సమావేశంలో సాబీర్ మాట్లాడుతూ... సంక్షేమ పథకాల ప్రతి పేదకుటుంబానికి చేరాలన్నదే కంమ్యూనిస్టు పార్టీ లక్ష్యాన్ని అందుకోసం ప్రభుత్వంపై పోరాడేందుకు వెనుకాడబోమన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, ఇతర సంక్షేమ పథకాలకోసం దరఖాస్తు చేసుకున్న వారిపేర్లు రాజకీయాలకు తావులేకుండా జాబితాలో చేర్చి పథకాలు అందించాలని, అధికారులు ఈ అంశంపై ప్రేత్యేక ద్రుష్టి సారించాలన్నారు. సింగరేణి స్థలాలపేరుతో పేదల ఇండ్లను ఖాళీచేసి నిర్వాసితులను చేసే చర్యలను సింగరేణి యాజమాన్యం మానుకోవాలని, సంస్థకు అవసరం లేని స్థలాలను ప్రభుత్వానికి అప్పగించి పేదలకు న్యాయం చేయాల కోరారు. సింగరేణి నిర్వాసిత కుటుంబాలకు ప్రస్తుత ధరలకు అనుగుణంగా పరిహారంతోపాటు ప్రత్యామ్నాయ గృహ వసతి కల్పించే బాధ్యత సింగరేణి యాజమాన్యానిదేనన్నారు. పార్టీలో చేరుతున్న నూతన సభ్యులు ప్రజలకు సేవలందించాలని సూచించారు. సిపిఐలో చేరిన ముఖ్యుల్లో దొమ్మేటి శ్రీనివాస్, తోట నవీన్, బోళ్ల సాయికుమార్, గుండ్ల రమేష్, తమ్మిశెట్టి సురేష్, వేముల నాగమణి, తోట స్వరూప వున్నారు. కార్యక్రమంలో చంద్రగిరి శ్రీనివాసరావు, సలిగంటి శ్రీనివాస్,వాసిరెడ్డి మురళి, జి వీరాస్వామి, ఎస్ నాగేశ్వర్ రావు, నీడలా సుధాకర్, మన్నెం వెంకన్న, మల్లేష్, తిరుపతి, మన్నెం భాస్కర్, కట్టాశంకర్, ఉదయ్,భద్రరావు పాల్గొన్నారు.




**పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మీదేవిపల్లి, చంద్రుగొండ**

## ఘనంగా వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవం



*జూలూరుపాడు, జనవరి 31 - ప్రభాతవార్త:*

ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవం శ్రీ వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవాన్ని శుక్రవారం జూలూరుపాడు లో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో వాసవి మాతాకు ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు 50 రకాల నైవేద్యాలు అమ్మవారికి సమర్పించారు ప్రత్యేక హారతులు పాటలతో మహిళలు సందడి చేశారు ఆర్యవైశ్యులతో పాటు ప్రజలందరినీ చల్లంగా చూడాలని వ్యాపారంగ అభివృద్ధితోపాటు పాడి పంట లు పిల్లాపాపలతో తులతూగాలని కోరుకున్నారు ఈ కార్యక్రమంలో మహిళా సంఘ రాష్ట్ర నాయకురాలు తొండెపు నాగమణి, జిల్లా నాయకులు తొండెపు సరిత ,పెండ్యాల నదియా, పెండ్యాల భానుమతి, సీమ కుర్తి చిట్టెమ్మ, నంగునూరి మీనా, పెండ్యాల సీతాకుమారి ,కంచర్ల రమాదేవి, పెండ్యాల ఝాన్సీ ,వందనపు నాగమణి, కొదుమూరి అంజలి, చిట్లూరి పద్మ, పెండ్యాల రామలక్ష్మీ ,వెచ్చ తాయారు, సీమ కుర్తి నాగలక్ష్మీ, పెండ్యాల శిరీష, పుల్లకండం సంధ్య, పెండ్యాల చంద్రకళ, ఉడతా శైలజ, ఉడతా సారిక ,పెండ్యాల కావ్య, కొ దుమూరి గాయత్రి, పెండ్యాల శైలజ ,వేముల అనురాధ ,చిట్లూరి సాహితీ, దివ్య రీతు, తదితరులు పాల్గొన్నారు

## పెద్దమ్మతల్లికి ఘనంగా పంచామృతాభిషేకం

*పాల్వంచ టౌన్, జనవరి 31 - ప్రభాతవార్త:*




మండలంలోని కేశవాపురం - జగన్నాధపురం గ్రామంలో వెలిసిన పెద్దమ్మతల్లి అమ్మవారికి శుక్రవారం పంచామృతాభిషేకం నిర్వహించారు. మేళతాళాలతో ముందుగా దేవస్థాన అర్చకులు, భక్తులు జన్మస్థలం వద్ద ఉన్న అమ్మవారికి పంచామృతాలు, పసుపు, కుంకుమ, గాజులు, హారతి సమర్పించి అనంతరం దేవాలయంలోని అమ్మవారి మూలవిరాట్‌కు పంచామృతాలతో అభిషేకం చేశారు.

## నేడు ఉచిత యోగా శిబిరం ఏర్పాటు

*రుద్రంపూర్, జనవరి 31 - ప్రభాతవార్త:*

కొత్తగూడెం ఏరియాలోని రుద్రంపూర్ ప్రగతి వనం పార్క్‌లో శనివారం ఉచిత యోగ శిబిరం ఏర్పాటు చేసినట్లు ఏరియా జీఎం శాలెంరాజు ఒక ప్రకటనలో తెలిపారు.




సింగరేణి సంస్థ కొత్తగూడెం ఏరియాలోని నూతనంగా ఆధునికరించిన రుద్రంపూర్ ప్రగతి వనం పార్క్ నందు యోగ నేర్చుకొనుటకు ఆసక్తిగల ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులు, కొత్తగూడెం పట్టణ పరిసర ప్రాంత ప్రజలు కొత్తగూడెం ఏరియా పర్సనల్ డిపార్ట్మెంట్‌లో సంప్రదించి తమ పేర్లు నమోదు చేసుకోవాలని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని యోగా ద్వారా ప్రతి ఒక్కరు ఆరోగ్యవంతంగా జీవించొచ్చని అలాగే యోగ చేయడం ద్వారా అనేక అనారోగ్య రుగ్మతలను తొలగిపోతాయని ఈ సందర్భంగా తెలియజేశారు.




మధిర, బోనకల్, చింతకాని, ఎర్రుపాలెం, ముదిగొండ

# క్షేత్రగాత్రులను పరామర్శించిన కమల్ రాజు, కొండబాల

**మృతురాలి కుటుంబానికి 20 లక్షలు,**

**గాయపడ్డ వారి కుటుంబాలకు 10 లక్షల**

**చొప్పున ఎక్స్గ్రేషియా ఇవ్వాలని డిమాండ్**

*బోనకల్. ప్రభాతవార్త,,*



సాగర్ కాల్వ సమీపంలో ఈ రోజు ఉద్యమ జరిగిన యాక్సిడెంట్ లో ట్రాక్టర్ బోల్తా పడి ఒకరు మృతి చెంది చెందడం తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది అని జిల్లా పరిషత్ మాజీ చైర్మన్, బిఆర్ఎస్ మధిర నియోజకవర్గ ఇంచార్జ్ లింగాల కమల్ రాజు, మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరరావు అన్నారు. మృతి చెందిన యార్లగడ్డ వరమ్మ మృతిదేహాన్ని ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలో సందర్శించి, వారి కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం ప్రమాదంలో గాయపడ్డ క్షేత్రగాత్రులను పరామర్శించి మెరుగైన వైద్య సేవలు అందించాలని డాక్టర్లను కోరారు. పరామర్శించిన వారిలో టిఆర్ఎస్ మండల నాయకులు బానోతుకొండ, బంధం శ్రీనివాసరావు, నమస్తే తెలంగాణ విలేకరి తమ్మారపు బ్రహ్మ, మోదుగుల నాగేశ్వరరావు ఉన్నారు. లింగాల కమల్ రాజు మాట్లాడుతూ చనిపోయిన కుటుంబానికి 20 లక్షలు మరియు గాయపడ్డ కుటుంబాలకు 10 లక్షల చొప్పున ఎక్స్గ్రేషియా ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## ప్రతి ఒక్కరు కంప్యూటర్ విద్య పై అవగాహన కలిగి ఉండాలి



*మధిర జనవరి 31 ప్రభాతవార్త*

ప్రతి ఒక్క విద్యార్థి ఉద్యోగులు ప్రస్తుత సాంకేతిక కంప్యూటర్ అవగాహనతో పాటు నైపుణ్యాన్ని పెంపొందించుకోవాల్సిన ఆవశ్యకత తప్పనిసరి అని మండల విద్యాశాఖ అధికారి వై. ప్రభాకర్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని ఆల్ఫా కంప్యూటర్స్ ఎడ్యుకేషన్ ట్రైనింగ్ సెంటర్లో డిసిఏ, పిజిడిసిఏ తదితర కోర్సుల్లో శిక్షణ పొంది ఉత్తీర్ణత సాధించిన వారికి సర్టిఫికెట్ల ప్రధాన కార్యక్రమాన్ని ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ 20 ఏళ్ల క్రితం కంప్యూటర్ సెంటర్ ను ప్రారంభించి అనేకమంది విద్యార్థులకు యువతకు కంప్యూటర్ కోర్సుల్లో శిక్షణ ఇచ్చి ప్రభుత్వ ప్రైవేటు రంగాలలో ఉద్యోగులుగా తీర్చిదిద్దిన ఘనత ఈ ఇన్స్టిట్యూట్ కు, నిర్వాహకుడు పొట్ట పెంజర నాగరాజుకు దక్కుతుందని అన్నారు. ప్రస్తుతం గ్లోబలైజేషన్ లో కంప్యూటర్ పై పరిజ్ఞానం అత్యున్నతమైన అర్హతగా ఉన్నదని శ్రీనిధి కాన్సెప్ట్ స్కూల్ అధినేత బట్ట అంజన్ బాబు అన్నారు. ప్రస్తుత పోటీ ప్రపంచానికి అవసరమైన కోర్సులను ఈ ప్రాంతంలోని పేద మధ్యతరగతి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకువచ్చేందుకు ఇన్స్టిట్యూట్ యాజమాన్యం కృషి చేయాలని ఆయన కోరారు. అనంతరం ఉత్తీర్ణులైన25 మంది అభ్యర్థులకు సర్టిఫికెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో పోలిశెట్టి నాగరాజు, పాస్టర్ టైటస్ తదితరులు పాల్గొన్నారు.

## వరమ్మ కు నివాళులు అర్పించిన రాయల

*బోనకల్. ప్రభాతవార్త,,*



బోనకల్లు మండలం కేంద్రంలో ట్రాక్టర్ బోల్తా పడిన ఘటనలో మృతి చెందిన మహిళా కూలీ యార్లగడ్డ వరమ్మ భౌతిక కాయానికి రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ పూల మాలలు వేసి నివాళులు అర్పించి, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో జిల్లా ఓబిసి సెల్ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, పైడిపల్లి కిషోర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాలి దుర్గారావు తదితరులు పాల్గొన్నారు..

## నూతన ఎంపిడివో గా సునీల్ శర్మ బాధ్యతలు

*పినపాక ప్రభాతవార్త, జనవరి 31.*

మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా సునీల్ శర్మ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. విధులు నిర్వహించిన ఎంపిడివో రాఘవరపు రామకృష్ణ ఖమ్మం ఏపిడిగా బదిలీ అయ్యారు. నూతనంగా వచ్చిన ఎంపిడివో సునీల్ శర్మ బూర్గంపాడు మండలం ఏపిఓ గా పనిచేశారు. ఎంపిడివో సునీల్ శర్మకు కార్యాలయ సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేశారు.

## కేంద్రబడ్జెట్‌లో బిసిలకు లక్షకోట్లు కేటాయించాలి

*మహబూబాబాద్ టౌన్,జనవరి31,ప్రభాతవార్త:*



కేంద్ర బడ్జెట్‌లో బిసిలకు లక్ష కోట్లు కేటాయించాలని జాతీయ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి శంతన్ రామరాజు అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ దేశంలో సగానికిపైగా వెన్నుముకగా ఉన్న బిసిలు అన్ని రంగాల్లో వెనుకబడిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. బిసిలను ఓటు బ్యాంకుగానే చేస్తున్న ప్రభుత్వాలు ఇకనైనా కళ్లు తెరవాలన్నారు. ఈ బడ్జెట్ సమావేశాల్లో బిసిలకు లక్ష కోట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. బిసి బ్యాంకు ఏర్పాటు చేసి యువతకు ఉపాధి కల్పనకై తోడ్పాటు అందించాలని సూచించారు. ఈ లోటును తక్షణమే పూరించి బిసిల అభ్యున్నతికి పాటుపడాల్సిన బాధ్యత బిసి ప్రధానమంత్రిదని అన్నారు. జనాభా దామాషా ప్రకారం బిసిలకు అన్ని హక్కులు కల్పించాలని అన్నారు. ఏది ఏమైనా బిసిలు తమ హక్కుల సాధనలో ఐక్యతతో ముందుకు పోవాలని పిలుపునిచ్చారు. వచ్చే స్థానిక ఎన్నికల్లో బిసిలు ఒకరికొకరు సహకరించుకొని విజయం సాదించాలని హితవుపలికారు. ఈ కార్యక్రమంలో కమ్మగాని కృష్ణమూర్తి, నలమాస సాయి, చిత్తారి సోమన్న, పురుషోత్తం, సాయికిరణ్, మల్లేష్, శంతన్, హన్మంతు, బాలరాజు, లాలయ్య, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గద్దర్ జయంతి వేడుకలు

*మహబూబాబాద్,జనవరి31,ప్రభాతవార్త:*



మహబూ బాబాద్ పట్టణంలోని స్థానిక అమర వీరుల స్థూపం వద్ద సామాజిక చైతన్య వేధిక,దళిత గిరిజన సంఘాలతో గద్ధర జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గిరిజన సామాజిక చైతన్య వేధిక వ్యవస్థాపక అధ్యక్షులు గుగులోతు కిషన్‌నాయక్ మాట్లాడుతూ గత ఐదు దశాబ్దాలుగా భారతదేశంలో దళిత, గిరిజన బడుగు బలహీన వర్గాల కోసం దేశమంతా తిరిగి చైతన్యపరిచి హక్కుల సాధన కోసం తన ఆటపాటతో లక్షలాది మందిని కదిలించిన గొప్ప ప్రజా యుద్ధనౌక గద్ధర్ అని తన ఉద్యోగాన్ని సైతం వదిలి ఉద్యమాన్ని నడిపిన మహనీయుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్ ఆనంద్, దుడ్డెల రామ్మూర్తి, ఫైండ్ల యాకయ్య, సామ పాపయ్య, శశికుమార్, హన్మంతు, రామచంద్రు తదితరులు పాల్గొన్నారు.

## 10న శివాలయం జాతరకు వేలంపాట



*మధిరరూరల్, జనవరి 31, ప్రభాతవార్త:*

మధిరలో మహాశివరాత్రి జాతరను విజయవంతంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని తహసీల్దార్ రాంబాబు, సీఐ మధు కోరారు. శుక్రవారం శ్రీమృత్యుంజయస్వామి దేవాలయ ప్రాంగణంలో అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 10వతేదీన జాతరలో ఏర్పాటుచేసే ఐటమ్స్‌కు వేలంపాట నిర్వహించటం జరుగుతుందని పేర్కొన్నారు. వేలంపాట పాడే రోజు పాడినవారు సగం డబ్బులు చెల్లించాలని మిగతా సగం 15వతేదీన చెల్లించాల్సి ఉంటుందన్నారు. జాతరలో జెయింట్‌వీల్స్‌కు పెద్దలు, పిల్లలకు రూ.100, పిల్లల ఐటమ్స్‌కు రూ.50 ధర నిర్ణయించామని చెప్పారు. జాతరను విజయవంతం చేసేందుకు ప్రజలు, అధికారులు, నాయకులు, జర్నలిస్టులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో ఆలయ ఈవో జగన్మోహన్‌రావు, మునిసిపల్ కమిషనర్ సంపత్‌కుమార్, టౌన్ ఎస్ఐ ఎన్.సంధ్య, వైద్య, విద్యుత్, ఎక్సైజ్‌శాఖల అధికారులు పాల్గొన్నారు.

## కుష్టు వ్యాధిపై అపోహాలు వద్దు



*మధిరరూరల్, జనవరి 31, ప్రభాతవార్త:*

కుష్టు వ్యాధిపై అపోహాలు వద్దని ప్రతి ఒక్కరూ ఈ వ్యాధి పట్ల అవగాహన పెంచుకోవాలని దెందుకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ పృథ్వీరాజ్‌నాయక్ సూచించారు. జిల్లా వైద్యాధికారిణి డాక్టర్ కళావతిబాయి, జిల్లా ఎయిడ్స్ అండ్ లెప్రసీ ప్రోగ్రాం అధికారి డాక్టర్ వెంకటరమణ ఆదేశాల మేరకు శుక్రవారం దెందుకూరు హైస్కూల్, ఖమ్మంపాడు ఎస్సీ,బీసీ కాలనీలతోపాటు అంగన్‌వాడీ కేంద్రాల్లో కుష్టు వ్యాధి నిర్మూలనపై అవగాహన సదస్సులు నిర్వహించి కరపత్రాలను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ శరీరంపైన మొద్దుబారిన నొప్పి లేని స్పర్శలేని రాగివర్ణం, గోధుమరంగు మచ్చలు ఉంటే పారామెడికల్ సిబ్బంది ద్వారా వైద్యులను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీహెచ్‌వో వడ్లమూడి వెంకటేశ్వర్లు, హైస్కూల్ హెచ్‌ఎం ఎం.రామకృష్ణ, పీడీ చిన్ని విజయరాజు, ఉపాధ్యాయులు, వైద్యసిబ్బంది లంకా కొండయ్య, సుబ్బలక్ష్మి, భారతి, రత్నమాల, రాజేశ్వరి, నాగమణి, ఆశకార్యకర్తలు పాల్గొన్నారు.

## మల్లారంలో వరిగడ్డి వామి దగ్ధం

*మధిరరూరల్, జనవరి 31, ప్రభాతవార్త:*

మధిర మండల పరిధిలోని మల్లారం గ్రామంలో శుక్రవారం సాయంత్రం వరిగడ్డి వామికి మంటలు అంటుకొని దగ్ధమైంది. గ్రామంలోని అరిగేల నాగరాజుకు చెందిన వరిగడ్డి వామి గ్రామశివారులో ఉంది. శుక్రవారం సాయంత్రం ప్రమాదవశాత్తూ వరిగడ్డి వామికి మంటలు అంటుకున్నాయి. ప్రజలు ఫైర్‌స్టేషన్‌కు సమాచారం ఇచ్చారు. ఫైర్ సిబ్బంది సంఘటనాస్థలానికి చేరుకొని మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. ఈ ప్రమాదంలో 80శాతం మేర వరిగడ్డి దగ్ధమైందని రూ.40వేల మేరకు నష్టం వాటిల్లిందని రైతు నాగరాజు వాపోయాడు.

### అర్హులైన గిరిజన లబ్ధిదారులందరికి

# సంక్షేమ పథకాలు అందేలా చర్యలు చేపట్టాలి

**-ఐటిడిఏ పీవో బీ.రాహుల్**

*భద్రాచలం, ప్రభాతవార్త :*

గిరిజనుల కొరకు ఐటీడీఏ ద్వారా ప్రవేశపెడుతున్న వివిధ రకాల జీవనోపాధికి సంబంధించిన పథకాలు గిరిజనుల కుటుంబాలు సద్వినియోగం చేసుకొని జీవించేలా యూనిట్ అధికారులు చర్యలు చేపట్టాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. శుక్రవారం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి చాంబర్లో ఐటీడీఏ పీవో బి. రాహుల్ తో కలిసి ఐటీడీఏ యూనిట్ ఆఫీసర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించి శాఖల వారీగా సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీసీసి ద్వారా గిరిజనుల నుండి సేకరించే కరక్కాయ ఇప్ప పూలు విషముష్టి వివిధ ఔషధ గుణాలకు సంబంధించిన గింజలు కొనుగోలు చేయడమే కాక గిరిజనులు వాటిని మార్కెటింగ్ చేసుకునేలా ప్రతి డి ఆర్ డిపోలో ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు చేసి వారే సొంతంగా అమ్ముకునేలా చూడాలని, ఇప్ప పూలు ద్వారా నూనె తీసి అమ్ముకోవడానికి యంత్రాలు సమకూరుస్తామని, వాటికి సంబంధించిన శిక్షణ గిరిజన మహిళలకు అందిస్తామని అన్నారు. గిరిజన పాఠశాలల్లో చదివే పిల్లలకు ఇప్ప పూలు సేకరణ గురించి అవగాహన కల్పించి, వేసవి సెలవులలో ఇప్ప పూలు మొక్కలు నాటించి ప్లాంటేషన్లు ఏర్పాటు చేసేలా చూడాలని, ఎక్కువ శాతం ఇప్ప పూలు



సేకరించిన పిల్లలకు ప్రోత్సాహకాలు అందించే విధంగా అవగాహన కల్పించాలని అన్నారు. ఈ సంవత్సరం వన మహోత్సవం సందర్భంగా పనస చెట్లు, జీడి మామిడి చెట్లు, మునగా చెట్లు తప్పకుండా నాటించేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. పాఠశాలల్లో కాంపౌండ్ వాల్, కిచెన్ షెడ్లలో గ్రైండర్, స్టీమ్ కుక్కర్లు రిపేర్ చేయించాలని, కరెంటు అవసరం ఉన్నచోట సోలార్ ప్యానల్ ద్వారా కరెంట్ సౌకర్యం కల్పించాలని అలాగే ఇంజనీరింగ్ విభాగం ద్వారా గిరిజన గ్రామాలలో రోడ్లు మరియు పొలాలకు మట్టితో తయారుచేసిన సిమెంటును వేసి రోడ్లు వేయించాలని, సిమెంటు ఇటుకలు తయారీ కొరకు న్యాక్ ద్వారా శిక్షణ తీసుకున్న గిరిజన యువకులకు శిక్షణ ఇచ్చి ఉపాధి పొందేలా చూడాలని, జాబు కార్డు హోల్డర్లకు ఈజీఎస్ ద్వారా 100 రోజుల పని తప్పనిసరిగా కల్పించి, ఖాళీ సమయంలో ఉన్నతి క్యాంపు శిక్షణ ద్వారా బోర్వెల్ ఉన్న గిరిజన రైతులకు పొంపొడ్ నిర్మించుకునేలా చూడాలని, వైద్య ఆరోగ్యశాఖ ద్వారా గిరిజన గ్రామాలలో పీహెచ్సి లలో పనిచేసే డాక్టర్లు సమయపాలన పాటించే విధంగా చూడాలని, నిర్లక్ష్యం వహించే డాక్టర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. కొండరెడ్ల గ్రామాలలో ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా వారి పొలాలలో వెదురు మొక్కలు, పామ్ ఆయిల్ మొక్కలు నాటించి అంతర్ పంటలుగా కూరగాయలు, ఆకు కూరలు అలాగే మునగ చెట్లు వేసుకునేలా అవగాహన కల్పించాలని, వర్షపు నీరు వృధా పోకుండా వాటర్ షెడ్ ద్వారా పర్కులేస్ ట్యాంక్స్, చిన్న చిన్న చెక్ డ్యాములు నిర్మించుకునేలా చూడాలని అన్నారు. విద్యుత్ సౌకర్యం లేని గిరిజన గ్రామాలలో ఫారెస్ట్ వారి అనుమతి తీసుకొని విద్యుత్ సౌకర్యం కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ పరిపాలన అధికారి రాంబాబు, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ, ఎస్ డి సి రవీంద్రనాథ్, ఆర్ సి ఓ గురుకులం నాగార్జున రావు, డి టి ఆర్ ఓ ఎఫ్ ఆర్ లక్ష్మీనారాయణ, డి ఎం జి సి సి సమ్మయ్య, ఏపీవో పవర్ వేణు, ఎస్సిసి ఉదయ్ కుమార్, జేడీఎం హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మంచిని గుర్తించారు మరోసారి గెలిపించారు

**-ఐటీసీ గుర్తింపు సంఘం ఎన్నికల్లో టిఎన్టియుసి విజయం**

*బూర్గంపహాడ్/సారపాక, ప్రభాతవార్త :*



స్థానిక ఎన్నికలను తలపిస్తూ ప్రతిష్టాత్మకంగా సాగిన ఐటిసి గుర్తింపు సంఘం ఎన్నికలలో మరోసారి అధికార టిఎన్టియుసి విజయం సాధించింది. సారపాక లోని ఐటిసి పిఎస్పీడీలో శుక్రవారం ఉదయం 6 గంటల నుండి గుర్తింపు సంఘం ఎన్నికలు పోలింగ్ ప్రారంభమైంది. సాయంత్రం నాలుగు గంటలకు పోలింగ్ ముగిసింది. మొత్తం ఓటర్లు



1253 మంది ఉండగా 1252 మంది కార్మికులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఓట్ల లెక్కింపు కార్యక్రమాన్ని సాయంత్రం ఐదున్నర గంటలకు ఎన్నికల అధికారులు అభ్యర్థుల సమక్షంలో లెక్కించారు. పోలైన ఓట్లలో టిఎన్టియుసికి 480, ఐఎన్టీయూసీకి 420, బిఆర్టియుకి 310, బిఎంఎస్ కి 21, టీ యూ కి 18 ఓట్లు రాగా మిగిలిన మూడు ఓట్లు చెల్లనివిగా పరిగణించారు. ప్రతిపక్ష ఐఎన్టియుసి కంటే 60 ఓట్ల మెజార్టీతో అధికార టిఎన్టియుసి మరోసారి విజయాన్ని నమోదు చేసుకుంది బిఆర్టియు 310 ఓట్లు సాధించింది. టిఎన్టియుసి గెలుపుతో కార్మికులు అభిమానులు ఆనందంతో మిఠాయిలు పంచుకున్నారు ఐటిసి పిఎస్పీడీ పరిశ్రమ నుండి టిఎన్టియుసి మిత్రపక్షాల నాయకులు కార్యకర్తలు సారపాక ప్రధాన కూడలి వరకు విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ విజయంతో టిఎన్టియుసి కార్మిక వర్గాల్లో ఆనందంతో టపాసులు కాల్చి తమ ఆనందాన్ని పంచుకున్నారు.

## శ్రీముత్యాలమ్మ తల్లి జాతరకు "తరలిరండి"

**-ఫిబ్రవరి 3 నుంచి 11వ తేదీ వరకు**

**9 రోజుల పాటు**

**శ్రీముత్యాలమ్మ వారి జాతర**

**-దుమ్ముగూడెంలో జరిగే అమ్మవారి జాతరను విజయవంతం చేయండి**

**-జాతరకు ఏర్పాట్లు పూర్తి**

**-ఆలయ అధ్యక్ష, కార్యదర్శులు**

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

ఎంతో పేరు ప్రసిద్ధి గాంచిన భద్రాద్రికొత్తగూడెం జిల్లా దుమ్ముగూడెం మండలం దుమ్ముగూడెం గ్రామంలో వెలసి ఉన్న శ్రీముత్యాలమ్మ అమ్మవారి 23వ జాతర మహోత్సవాలకు భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చి అమ్మవారికి తమ మొక్కుబడులు చెల్లించుకోవాలని, జాతరను విజయవంతం చేయాలని శ్రీముత్యాలమ్మ అమ్మవారి దేవాలయ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు చుక్క గణేష్‌రెడ్డి, బైరెడ్డి సతీష్‌లు భక్తులకు విజ్ఞప్తి చేశారు.



శుక్రవారం దేవాలయ ప్రాంగణంలో జరిగిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ ... తరతరాలుగా వెలసి ఉన్న గ్రామదేవత శ్రీముత్యాలమ్మ అమ్మవారి పేరు ప్రతిష్టలు మహిళలు ఉభయ రాష్ట్రాలలోనే కాకుండా ఇతర రాష్ట్రాల కూడా పేరు ప్రసిద్ధి గాంచిందని, అనేక మంది భక్తులు అమ్మవారిని దర్శించుకుని తమ కోరికలను కోరుకుని జాతర సమయంలో అమ్మవారి మొక్కులు చెల్లించుకునే ఆనవాయితీ ఉందని, అమ్మవారి 23వ జాతర మహోత్సవాలు మాఘమాసం ఫిబ్రవరి 3వ తేదీ నుంచి 11వ తేదీ వరకు 9 రోజుల పాటు అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లను చేస్తున్నట్లు వారు తెలిపారు. జాతర జరుగు తొమ్మిది రోజులు అమ్మవారికి ప్రతి రోజు నూతన పట్టువస్త్రాలతో అలంకరణలు, దూపదీప నైవేద్యాలు, మేళతాళాలు, డప్పు వాయిద్యాల నడుమ ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని వారు తెలిపారు. జాతర జరుగు 9 రోజులు దేవాలయానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం అమ్మవారి దర్శనం సులభతరంగా జరిగేలా ప్రత్యేక క్యూలైన్‌లు నిర్మించామని, దేవాలయంలో త్రాగునీటి సౌకర్యాన్ని పెంచామని, భక్తులకు అసౌకర్యం కలుగకుండా మరుగుదొడ్ల నిర్మాణం, శానిటేషన్ పనులు చేపట్టినట్లు కమిటీ తెలిపింది. అలాగే జాతర 9 రోజులు ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు దేవాలయ ప్రాంగణంలో అన్నదాన కార్యక్రమం భారీ ఎత్తున నిర్వహిస్తున్నట్లు దేవాలయానికి ఎంతమంది భక్తులు వచ్చినా అన్నదానం సౌకర్యాన్ని కల్పిస్తున్నట్లు వారు తెలిపారు. ప్రతి రోజు సాంస్కృతిక కార్యక్రమంలో ఉభయ రాష్ట్రాల్లో పేరుగాంచిన కళాకారులచే వివిధ కళా ప్రదర్శనలు, సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు వారు అన్నారు. భక్తులు జాతరకు అధిక సంఖ్యలో తరలి వచ్చి జాతరను విజయవంతం చేయాలని దేవాలయ కమిటీకు సహకరించాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు దేవాలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సందర్శకులను ఆకర్షించేలా ఐటిడిఏ పరిసరాలను ముస్తాబు చేయాలి

**-జిల్లా కలెక్టర్ జితేష్ వీ.పాటిల్**

*భద్రాచలం, ప్రభాతవార్త :*



ఐటీడీఏ కార్యాలయం క్యాంపస్ లో ఖాళీగా ఉన్న ప్రదేశాలలో చెత్తాచెదారం పేరుకు పోకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేసి సేంద్రియ ఎరువులకు సంబంధించిన గుంతలు నిర్మాణం చేపట్టి సేంద్రియ ఎరువులు తయారు చేసుకుంటే గిరిజన రైతులకు ఉపయోగపడుతుందని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. శుక్రవారం ఐటీడీఏ కార్యాలయంలోని పరిసరాలను ఆయన పరిశీలించిన అనంతరం మాట్లాడుతూ ఐ టి డి ఏ పక్కన ఉన్న గ్రౌండ్లో వర్షం నీరు చేరకుండా ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలని, ఐటీడీఏ కార్యాలయం కు వచ్చే సందర్శకులు సేదా తీరడానికి పక్కనే ఉన్న పార్కును, ఐటీడీఏ క్యాంటీన్ సర్వ సుందరంగా ముస్తాబు చేయాలని అలాగే ఉద్యోగస్తుల పిల్లలు ఆడుకునే విధంగా బ్యాడ్మింటన్ కోర్టు ఏర్పాటు చేయాలని, ఐటీడీఏ నివాసగృహాల మరమ్మత్తులకు సంబంధించిన ప్రతిపాదనలు తయారుచేసి తనకు పంపించాలని అన్నారు. అనంతరం రాశి వనం పార్క్, కలెక్టర్ క్యాంప్ ఆఫీస్, పి ఎమ్ ఆర్ సి కార్యాలయం, నాప్కిన్ మరియు మిల్లెట్ బిస్కెట్ యూనిట్, కోయబొమ్మల తయారీ కేంద్రమును సందర్శించి వివిధ రకాల డిజైన్లలో తయారు చేసే కోయ బొమ్మల శిక్షణ గిరిజన యువకులకు అందించి మార్కెటింగ్ సౌకర్యం కల్పించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ పరిపాలన అధికారి రాంబాబు, ఏపీవో పవర్ వేణు, ఉద్యానవన అధికారి ఉదయ్ కుమార్, డిఎస్ఓ ప్రభాకర్ రావు, డి టి ఆర్ వో ఎఫ్ ఆర్ లక్ష్మీనారాయణ, జేడీఎం హరికృష్ణ, గ్రామపంచాయతీ ఈవో శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## వేద పండితులు హనుమత్ శాస్త్రి సేవలు అభినందనీయం

*: భద్రాచలం కల్చరల్ ప్రభాతవార్త*

భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో వేద పండితులుగా నాలుగు దశాబ్దాల పాటు సేవలందించిన చిట్టి హనుమత్ శాస్త్రి సేవలు అభినందనీయమని దేవస్థానం ఈవో ఎల్ రమాదేవి అన్నారు. శుక్రవారం వేద పండితులుగా ఉద్యోగ విరమణ చేసిన హనుమత్ శాస్త్రి కి దేవస్థానం ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సన్మాన సభ నిర్వహించారు. ఈ సమయంలో హనుమత్ శాస్త్రి దంపతులకు



వేదాశీర్వచనం వైదిక సిబ్బంది అందజేశారు. కాగా శాలువా, జ్ఞాపికను ఈవో రమాదేవి అందజేశారు ఇదే సమయంలో దేవస్థానం వైదిక పరిపాలన ఉద్యోగులు వారిని ఘనంగా సన్మానించారు.

# విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన వారిపై కమిషనర్ కొరడా

**పలువురికి సోకాజ్ నోటీసులు జారీ**

**4వ డివిజన్ జవాన్ విధుల నుంచి తొలగింపు**

**ఖమ్మం కార్పొరేషన్ జనవరి 31 ప్రభాత వార్త**

ఖమ్మం కార్పొరేషన్ 4 డివిజన్లో వి నాగుబాయి ఔట్సోర్సింగ్ జవాన్ విధులకు సరిగా రానందున ఆమెని విధుల నుంచి తొలగిస్తూ, ఈ విషయాన్ని మహాత్మా గాంధీ టౌన్ ఫెడరేషన్ కి తెలియజేస్తూ వి నాగు బాయ్ పనిచేస్తున్నటువంటి నాలుగో డివిజన్ లో ఆరో డివిజన్ సానిటరీ జవాన్ నియమించడం జరిగినది. కమిషనర్ అభిషేక్ అగస్త్య శుక్రవారం అకస్మతికంగా దీతీ సెక్షన్ ని తనిఖీ చేయడం జరిగినది. వారి ఆర్డర్ ప్రకారం పని చేయకుండా ఉన్నందుకు ఎవరి ఆర్డర్ ప్రకారం ఆరే పని చేయాలని వారికి సూచించడం జరిగినది. దానికి సంబంధించిన స్టిక్కర్ ని దీతీ సెక్షన్ ముందు అతికించడం జరిగినది. ఇంజనీరింగ్ సెక్షన్ లో పని చేస్తున్నటువంటి ముగ్గురు ఔట్సోర్సింగ్ పవన్ ,శ్రీనివాస్ ,శ్రీకాంత్ ఈ ముగ్గురిని తక్షణమే వారి విధుల నుంచి కలెక్షన్ కి ఆర్ ఓ శివీ గారికి అప్పగించడం జరిగినది వీళ్ళ రెస్పాన్సిబిలిటీ కింద వాటర్ ట్యాక్స్ కలెక్షన్ త్వరగా కలెక్ట్ చేయాలని ఆదేశాలు ఇవ్వడం జరిగింది పవన్, శ్రీనివాస్ ,శ్రీకాంత్ ,ఇప్పటివరకు ఎటువంటి బిల్లు వసూలు చేయనందుకుగాను వారికి సంబంధించిన ఏఈ గారికి సోకాసు నోటీసు ఇవ్వడం జరిగింది.తదుపరి మూడు రోజులకెల్లా వారు బిల్ కలెక్షన్ చేయకపోతే వారిపైన శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని వార్నింగ్ ఇవ్వడం జరిగింది. ఇంజనీరింగ్ సెక్షన్ ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్లో పని చేస్తున్నటువంటి కరుణాకర్ వీధి దీపాలు మార్చటంలో మరియు ఇతర పనులలో నిర్లక్ష్యం ప్రదర్శించడం వల్ల మరియు కొత్తగా వచ్చినటువంటి వార్డు ఆఫీసర్ గారికి చార్జ్ అప్పగించకపోవడం, కారణంగా కరుణాకర్ కి ఇమ్మీడియేట్గా సోఫాస్ నోటీసు ఇవ్వడం జరిగింది. మున్సిపల్ కమిషనర్ ఖమ్మం నగరపాలక సంస్థ ద్వారా నర్సరీ ఎస్టాబ్లిష్ చేయడం జరిగినది దీనికి సంబంధించి మొక్కలని హెచ్ఎండిఏ ద్వారా ఉచితంగా తెప్పించుకోవడం జరిగినది సొంత నర్సరీ పెంచుకోవడం వల్ల ఇకపై మున్సిపాలిటీ బయట నుంచి మొక్కలు కొనుక్కోవాల్సిన అవసరం లేకుండా ఈ కొత్త నర్సరీ ఎస్టాబ్లిష్మెంట్ చేయడం జరిగింది దీనికి సంబంధించి ఎటువంటి ఓపెనింగ్ ఇనాగరేషన్ జరగలేదు కాబట్టి పని మొదలు పెట్టడం జరిగింది లీలిది కోడ్ ఆఫ్ కండక్ట్ ఉండటం వల్ల ఎటువంటి ఇనాగ్రేషన్స్ లేకపోవడం వల్ల పని మొదలు పెట్టడం జరిగింది రాబోయే వాన కాలనీ దృష్టిలో ఉంచుకొని బ్యాగులు నింపి వాటిలో సీలింగ్ చేయడం జరిగింది. ఆఫీసర్స్ వెహికల్స్ కి సరైన బ్లాక్ బుక్ మైంటైన్ చేయకపోవడం కారణంగా ఆ బిల్లుని వెనక్కి పంపించడం జరిగింది ఈఈ గారికి ఆ కాంట్రాక్ట్ ని రద్దు పరచవలసిందిగా ఆదేశాలు ఇవ్వడం జరిగింది ల. ఎవరైతే ఉన్నారో వారికి రేపటికల్లా ఆర్డర్స్ రెడీ చేయాలని నిని గారిని ఆదేశించడం జరిగినది. ఆఫీస్ మెయింటెనెన్స్ సరిగ్గా లేకపోవడం కారణంగా వివిధ రకమైన కంప్లైంట్స్ సారి దృష్టికి వచ్చిన కారణంగా మరియు ఈపీఎఫ్ రూల్స్ ప్రకారం పేమెంట్ చేయకపోవడం కారణంగా ఆ కాంట్రాక్ట్ ని రద్దు పరుస్తూ కొత్త టెండర్ ని ఓపెన్ చేయాలని ఈ గారికి ఆదేశాలు ఇవ్వడం జరిగినది.






**ఖమ్మం, కార్పొరేషన్, రఘునాధపాలెం, కల్చరల్, ఖమ్మం రూరల్**

# సుదీర్ఘకాలం బాధ్యతాయుతంగా సేవలందించారు



**12 మంది పోలీస్ అధికారులకు వీడ్కోలు**

**ఉద్యోగ విరమణ పొందిన వారికి సన్మానం**

**పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ప్రశంసలు**

**క్రైమ్ ఖమ్మం జనవరి 31 ప్రభాతవార్త**

విధి నిర్వహణలో సుదీర్ఘకాలంగా వివిధ విభాగాల్లో బాధ్యతయుతమైన విధులు నిర్వహించిన వారి సేవలు ఎనలేనివని జిల్లా పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ప్రశంసించారు శుక్రవారం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో జరిగిన సన్మాన కార్యక్రమాలు ఆయన మాట్లాడుతూ ఉద్యోగ విరమణ పొందిన పోలీసు అధికారులు వారి సర్వీసులో మన్ననలు పొందారని పేర్కొన్నారు పదవీ విరమణ చేసిన మీరందరూ ఇకపై కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపాలని సూచించారు వారి భావి జీవితం ఆయురారోగ్యాలతో గడపాలన్నారు అనంతరం మీద వివిధ విభాగంలో పనిచేసిన 12 మంది అధికారులను పూల మాలలు వేసిఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు ఉద్యోగ విరమణ పొందిన వారిలో ఎస్సైలు డి వెంకటేశ్వర్లు సిహెచ్ లింగయ్య ఎం ఏ రఉఫ్ కె.వి కృష్ణారావు బి మంగయ్య జయమురళీకృష్ణ ఏఎస్ఐలు ఎం బాబు ఆర్ నాగేశ్వరావు ఉన్నారు ఈ కార్యక్రమంలో లా అండ్ ఆర్డర్ జి ప్రసాదరావు వైరా ఏసిపి రెహమాన్ ఏ ఆర్ ఏ సి పి నరసయ్య కామరాజు పోలీస్ అసోసియేషన్ సెక్రటరీ వెంకటేశ్వర్లు పంతులు పాల్గొన్నారు.

# వాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయంలో ప్రత్యేక పూజలు

**ఖమ్మం కల్చరల్ జనవరి 31 ప్రభాతవార్త:**

ఖమ్మం గుట్టల బజార్ శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవ్యాలయములో ఘనంగా వాసవి కన్యకాపరమేశ్వరి దేవి ఆత్మార్పణ దినోత్సవము సందర్భంగా (అగ్నిగుండ ప్రవేశము చేసినరోజు) గోపూజ , ఆలయ ప్రదక్షిణం , గణపతి పూజ , క్షీరఘటపూజ , 18 మంది కన్యలచే సంకల్ప సిద్ధి కొరకు క్షీరాభిషేకం , మూలవిరాటికి క్షీరాభిషేకం తదుపల అమ్మవారి అలంకార దర్శనము, ప్రత్యేక పూజ, మహిళా భక్తులచే సామూహిక శ్రీ లలితాసహస్రనామ సహిత కుంకుమార్చన మహానివేదన, నీరాజన మంత్రపుష్పములు, మహిళా భక్తులచే సామూహిక శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మ వారి జీవిత చరిత్ర పారాయణము , సౌందర్యలహరి పారాయణము తదుపరి వాసవి మూలమంత్ర హవనము , పూర్ణాహుతి తదుపరి అమ్మవారి ఆజ్ఞానుసారం 102 జ్యోతుల ప్రజ్వలన తదుపరి అమ్మవారికి పంచహారతులు , దర్బారుసేవ , నీరాజన , మంత్రపుష్పములు , తీర్ధప్రసాద వితరణ వంటి కార్యక్రమం నిర్వహించారు.



ఈ కార్యక్రమంలో అధ్యక్షులు మేళ్ళ చెరువు వెంకటేశ్వరరావు , ప్రధాన కార్యదర్శి దేవత అనిల్ కుమార్ , గౌరవ అధ్యక్షులు చెరుకూరి కృష్ణమూర్తి , చిన్ని కృష్ణారావు , గోళ్ళ భాస్కర్ , ఆమంచి రవిచంద్ర , శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



# సర్వజ్ఞ విద్యార్థినికి నాట్య శిరోమణి అవార్డు

**ఖమ్మం విద్యా విభాగం జనవరి 31, ప్రభాత వార్త:**

జాతీయస్థాయి పోటీలలో ఖమ్మంలోని వీడివోస్ కాలనీలో ని సర్వజ్ఞ పాఠశాల విద్యార్థిని పీ. యోగ్నశ్రీ ఉత్తమ ప్రతిభను కనబరిచింది . హైదరాబాద్ భాస్కర ఆడిటోరియం లో సాంస్కృతిక లలిత కళల సమాఖ్య వారు నిర్వహించిన 7వ జాతీయ నృత్య, సంగీత. ఛాంపియన్ షిప్ కార్యక్రమంలో 6వ తరగతి చదువుతున్న సర్వజ్ఞ విద్యార్థిని పీ. యోగ్నశ్రీ. అత్యుత్తమ ప్రతిభ కనబరిచి నాట్య శిరోమణి అవార్డు గెలుచుకుంది. వేలాదిమంది పాల్గొన్న పోటీలలో సర్వజ్ఞ విద్యార్థిని బహుమతి సాధించడం గర్వకారణం.ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ ఆర్ వి నాగేంద్ర కుమార్ మాట్లాడుతూ.. తమ విద్యార్థిని విజయం సాధించడం పట్ల ఎంతో సంతోషంగా ఉందని అన్నారు, విద్యార్థులు సృజనాత్మకతను ప్రతిభను విద్యార్థి దశలోనే గుర్తించి వారి భవిష్యత్తు కోసం వారిని ప్రోత్సహించడం ద్వారా విద్యార్థులు ఆశించిన లక్ష్యాన్ని సాధించడంలో సర్వజ్ఞ పాఠశాల ముందంజలో ఉంటుందని పేర్కొన్నారు. ఈ విజయం సర్వజ్ఞ పాఠశాల విద్యార్థుల కష్టసాధనకు, ప్రతిభకు నిదర్శనంగా నిలిచింది అని తెలియజేశారు. దీనిలో భాగంగా పాఠశాల డైరెక్టర్ నీలిమ ప్రధానోపాధ్యాయులు అధ్యాపకులు సిబ్బంది విద్యార్థిని పీ. యోగ్నశ్రీ ని అభినందించారు.

# నర్సింగ్ కళాశాలలో పోస్టులకు తుది మెరిట్ జాబితాపై అభ్యంతరాలు ఉంటే ఫిబ్రవరి, 2 లోగా అందించాలి

**నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ రత్న**

**ఖమ్మం విద్యా విభాగం జనవరి 31, ప్రభాతవార్త :**

నర్సింగ్ కళాశాల, పాలేరులో ఖాళీగా ఉన్న వివిధ పోస్టుల భర్తీకి రూపొందించిన తుది మెరిట్ జాబితాపై ఎవరికైనా అభ్యంతరాలు ఉంటే అందించాలని పాలేరు నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ రత్న శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.పాలేరు ప్రభుత్వ నర్సింగ్ కళాశాలలో అవుట్ సోర్సింగ్ ఆధారంగా ఖాళీగా ఉన్న వివిధ కేటగిరీల పోస్టుల భర్తీ కోసం డిసెంబర్ 7 నుంచి 14 వరకు దరఖాస్తులు ఆహ్వానించామని, ఆ దరఖాస్తుల నుంచి మెరిట్ ఆధారంగా తాత్కాలిక జాబితాను ఖమ్మం కలెక్టర్ కార్యాలయ వెబ్ సైట్ నందు ప్రదర్శించి, జనవరి 25 నుంచి 28 వరకు అభ్యంతరాలను స్వీకరించామని తెలిపారు.తాత్కాలిక మెరిట్ జాబితాపై వచ్చిన అభ్యంతరాలను పరిశీలించి, తుది మెరిట్ జాబితాను సిద్ధం చేసి ఖమ్మం జిల్లా వెబ్ సైట్ https://www.khammam.telangana.gov.in నందు ప్రదర్శించినట్లు, అభ్యంతరాలు ఏవైనా ఉంటే ఫిబ్రవరి, 2 సాయంత్రం 4.00 గంటల లోపు ప్రభుత్వ నర్సింగ్ కళాశాల, పాలేరు, ఖమ్మంలో సమర్పించాలని నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ రత్న ఆ ప్రకటనలో పేర్కొన్నారు.




## మణుగూరులో పర్యటించిన డీఎఫ్‌వో క్రిష్టగౌడ్

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 31 :*



మణుగూరు, పినపాక మండలాల్లో డీఎఫ్‌వో క్రిష్టగౌడ్ శుక్రవారం పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా తొలుత పినపాక మండలంలోని చిరుమల్ల రిజర్వ్‌ఫారెస్ట్ ప్రాంతాల్లో, మణుగూరు మండలంలోని బుగ్గ అడవుల్లో పర్యటించి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎఫ్‌డీవో సయ్యద్ మక్సూద్ మోహిద్దీన్, మణుగూరు రేంజర్ ఉపేందర్, ఫారెస్ట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం అభినందనీయం

**- మణుగూరు డీఎస్పీ వి.రవీందర్‌రెడ్డి**

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 31 :*



మారుమూల ఏజెన్సీలోని మణుగూరులో ఐపీఎల్ తరహా క్రికెట్ టోర్నమెంట్‌ను నిర్వహించడం అభినందనీయమని మణుగూరు డీఎస్పీ వి.రవీందర్‌రెడ్డి అన్నారు. ఆయన శుక్రవారం మణుగూరు ఏరియా ఓల్డ్ స్పోర్ట్స్ వద్దగల గ్రౌండ్‌లో ఆక్షన్ క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించి మాట్లాడారు. క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని అన్నారు. యువక్రీడాకారులు క్రీడాస్ఫూర్తిని ప్రదర్శించి నైపుణ్యతను చాటాలన్నారు. తొలుత బ్యాటింగ్ చేసి తొలి మ్యాచ్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎక్స్‌లెంట్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ యూసఫ్‌షరీఫ్, ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు పింఢిగ వెంకట్, సెక్రెటరీ మార్తి శ్రీనివాసరావు, కోశాధికారి షాబీర్‌పాషా, జొన్నలగడ్డ వెంకటేశ్వరరావు, నిర్వాహకులు ఉమామాస్టర్, బేతమల్ల శశికిరణ్, రంజిత్, నాగరాజు, సతీష్ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన సీఎస్‌కే కప్ క్రికెట్ టోర్నమెంట్

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 31 :*

మణుగూరు మండలంలోని పీవీకాలనీ భద్రాద్రి స్టేడియంలో నిర్వహిస్తున్న సీఎస్‌కే కప్ టోర్నమెంట్ శుక్రవారం విజయవంతంగా ముగిసింది. మూడు రోజుల పాటు హోరాహోరీగా సాగిన టోర్నీలో మొత్తం 12జట్లు పాల్గొనగా తుది పోరులో బాంబేకాలనీ ఎక్స్‌లెంట్ స్కూల్, సింగరేణి హైస్కూలు జట్లు తలపడగా.. బాంబేకాలనీ ఎక్స్‌లెంట్ జట్టు విజేతలుగా నిలిచి ట్రోఫీని అందుకున్నారు. ఈ ట్రోఫీని టీపీసీసీ సభ్యులు చందా సంతోష్‌కుమార్ చేతుల మీదుగా విజేతలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మణుగూరుయూత్ సభ్యులు, టోర్నీ నిర్వాహకులు ముజ్జు, అమూల్ శ్రీను, సాయి, మధు, ఎక్స్‌లెంట్ స్కూల్ డైరెక్టర్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.



# పేపర్‌లెస్ విధానంపై శిక్షణ

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 31 :*



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా జీఎం కార్యాలయంలోని కాన్ఫిరెన్స్ హాలు నందు పేపర్‌లెస్ విధానంపై శుక్రవారం శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏరియా ఇన్‌చార్జి జీఎం టి.లక్ష్మీపతిగౌడ్ మాట్లాడుతూ.. ఏప్రిల్ 1వ తేదీ నుంచి సింగరేణి వ్యాప్తంగా అన్ని ఏరియాలలో పేపర్‌లెస్ విధానం అమలుకానుందన్నారు. అందులోభాగంగానే ఒక్కరోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఎస్వోటూ జీఎం డి.శ్యాంసుందర్, ఏజీఎం(సివిల్) డి.వెంకటేశ్వర్లు, డీజీఎం(ఐటీ) శ్రీహర్షప్రసాద్, ఏరియా డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్, మణుగూరు ఓసీ పీవో శ్రీనివాసచారి, ఏఎస్‌వో డి.వెంకటరామారావు, డీజీఎం(ఐఈడీ) కె.వెంకట్రావు, డీజీఎం(పర్చేజ్) శ్రీనివాసమూర్తి, డీజీఎం(ఓసీ స్టోర్స్) పి.రామకృష్ణ, డీజీఎం (కేసీహెచ్‌పీ) మదన్‌నాయక్, డాక్టర్ శేషగిరిరావు, డి.రాంబాబు, కె.శ్రీనివాస్, బాబుల్ రాజు, జి.నాగేశ్వరరావు, కిరణ్‌కుమార్, సాయిల సురేష్, శంకర్, నబీ, రవి, శ్రీనివాస్, రమ్య తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక రీచ్‌లలో గిరిజనేతరుల పెత్తనాన్ని అరికట్టాలి

**- ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర జాయింట్ కార్యదర్శి ఈసాల సురేష్**

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 31 :*



ఏజెన్సీలోని గిరిజన మహిళా సొసైటీలలో జరుగుతున్న అక్రమాలతో పాటు ఇసుక రీచ్‌లలో గిరిజనేతరుల పెత్తనాన్ని అరికట్టాలని ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర జాయింట్ కార్యదర్శి ఈసాల సురేష్ అన్నారు. ఆయన శుక్రవారం మణుగూరులో జరిగిన ఆదివాసీసంక్షేమపరిషత్ ముఖ్యకార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఇసుకరీచ్‌లలో గిరిజనేతరుల పెత్తనాన్ని తొలగించి ఆదివాసీలే నిర్వహించేలా ఐటీడీఏ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఏజెన్సీలో రాష్ట్రప్రభుత్వం ప్రవేశపెడుతున్న ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయభరోసా, రేషన్‌కార్డులు, రైతుభరోసా వంటి పథకాలను వందశాతం ఆదివాసీలకు అందజేయాలన్నారు. తొలుత జర్నలిస్ట్ పూనెం రమేష్‌ను ఆదివాసీ సంక్షేమ పరిషత్ సంఘంలోకి కండువాకప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి తాటి వెంకటేశ్వర్లు, జిల్లా అధ్యక్షులు వాగబోయిన చంద్రయ్యదొర, వాగబోయిన శ్రీను, తుర్రం రవికుమార్, సోలం హరిశంకర్, వంకా శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## డీజీఎం(పర్సనల్) సలగల రమేష్‌కు ఘనసన్మానం

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 31 :*



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా ఏఐటీయూసీ బ్రాంచి కమిటీ ఆధ్వర్యంలో ఏరియా ఉత్తమ అధికారిగా ఎన్నికైన డీజీఎం(పర్సనల్) సలగల రమేష్‌ను శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏరియా బ్రాంచి సెక్రెటరీ వై.రాంగోపాల్ మాట్లాడుతూ.. ఏరియా ఉత్తమ అధికారిగా డీజీఎం(పర్సనల్) సలగల రమేష్ ఎంపిక కావడం అభినందనీయమని, ముున్ముందు ఇదే స్ఫూర్తితో సింగరేణి కార్మికవర్గానికి సేవలు అందించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పుల్లారావు, ఆవుల నాగరాజు, గోలి గంగాధర్‌రావు, ఆదర్ల సురేందర్, శనిగారపు కుమారస్వామి, రాజశేఖర్, సాయిప్రకాష్‌చారి, శ్రీనివాసరావు, రాజేందర్, శరత్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయిలో మణుగూరు ఉపాధ్యాయుడి ప్రతిభ

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 31 :*



మణుగూరు మండలం రామానుజవరం ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న వీవీ.కోటేశ్వరరావు సైబర్ అవేర్నెస్ టేల్స్ విభాగం నందు తెలంగాణ రాష్ట్రం నుంచి ప్రథమ బహుమతి కైవసం చేసుకున్నారు. మినిస్ట్రీ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ వారు నిర్వహించిన జాతీయస్థాయి సైబర్ సెక్యూరిటీ పోటీల్లో ప్రత్యేక ప్రతిభ కనబరిచారు. ఈ పోటీలను దేశవ్యాప్తంగా నిర్వహించారు. ఈ పోటీల్లో గెలుపొందిన వీవీ.కోటేశ్వరరావుకు వచ్చే నెలలో జాతీయస్థాయి వేదికపై అవార్డును అందజేయనున్నారు. తెలంగాణ రాష్ట్రం నుంచి ప్రథమబహుమతి పొందిన ఉపాధ్యాయునికి ఎంఈవో స్వర్ణజ్యోతి, కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు నాగశ్రీ, శ్రీలత, యశోదలతో పాటు మండలంలోని ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

## శ్రీవాసవీ అమ్మవారి ఆలయనిర్మాణానికి భూమిపూజ

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 31 :*



మణుగూరు మండల కేంద్రంలోని వాసవీనగర్‌లో వాసవీఅమ్మవారి ఆలయనిర్మాణానికి శుక్రవారం భూమి పూజ నిర్వహించారు. మణుగూరు పట్టణ ప్రముఖులు, ఛాంబర్‌ఆఫ్‌కామర్స్ అధ్యక్షులు దోసపాటి వెంకటేశ్వరరావు చేతులమీదుగా భూమిపూజ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఆర్యవైశ్యుల ఆరాధ్యదైవమైన వాసవీమాత అమ్మవారి ప్రత్యేక ఆలయాన్ని నిర్మించాలనే సంకల్పంతో వాసవీనగర్‌లో అమ్మవారి ఆలయ నిర్మాణానికి భూమిపూజ కార్యక్రమం చేపట్టినట్లు ఆయన తెలిపారు.

## జీతాలు రాక ఇబ్బందులు.

**నల్లబ్యాడ్జి ధరించి నిరసన తెలిపిన ఎన్ఆర్ఈజిఎస్ ఉద్యోగులు.**

*అశ్వాపురం, ప్రభాతవార్త, జనవరి 31.*

అశ్వాపురం మండలం లో ఎన్ఆర్ఈజిఎస్ లో పనిచేస్తున్న ఉద్యోగులు ఏపీఓ, ఈసి, సిఏ, ఎఫ్ఏ, కేటగిరిలలో ఉద్యోగాలు చేస్తున్న అధికారులకు గత మూడు నెలలుగా జీతాలు,పే స్కేల్ రాక ఇబ్బంది పడుతున్నామని, కావున ఆగిన జీతాలు మరియు హామీలో ఇచ్చిన పే స్కేల్ వెంటనే విడుదల చేయాలనీ శుక్రవారం ఈజీయస్ ఉద్యోగులు నల్ల బ్యాడ్జిలు ధరించి నిరసన తెలిపారు. స్థానిక ఎంపీడీఓ కు సమస్యలతో కూడిన వినతి పత్రం అందచేశారు. ఈ కార్యక్రమం లో ఏపీఓ సీతారామయ్య, ఈసీ విజయకుమారి, టి ఏ లు కాంతారావు, వెంకటేష్, స్వరూప రాణి , సి ఓ లు నర్సింహా రావు, రాంబాబు మరియు ఎఫ్ ఏ లు మంగపతి, నర్సింహా రావు, వీరబద్రం పాల్గొన్నారు.

# సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులపై ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి: గుమ్మడి



ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త: ప్రభుత్వాలు మారినా సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల తరగతులు మారలేదని ఇల్లందు మాజీ ఎమ్మెల్యే, సంఘం గౌరవ అధ్యక్షుడు గుమ్మడి నర్సయ్య, టి యు సి ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి. సూర్యం అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందులో ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ రాష్ట్ర రెండవ మహాసభ కామ్రేడ్ చంద్ర కృష్ణమూర్తి మెమోరియల్ ట్రస్ట్ భవన్ లో సంఘం రాష్ట్ర అధ్యక్షులు షేక్ యాకుబ్ షావలి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంవత్సరాలు గడుస్తున్న సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు వేతనాలు మాత్రం పెరగడం లేదన్నారు. వేతనాల పెంపుదల కాలేదు. చట్టబద్ధంగా రావలసిన హక్కులు గాని వేతన ఒప్పందాలు గానీ సింగరేణి యాజమాన్యం అమలు చేయడంలేదని పేర్కొన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాల్సిన ప్రభుత్వాలు ఆ దిశగా చర్యలు తీసుకోకపోవడం 10 సంవత్సరాలు గడిచినప్పటికీ వేతన జీవోలను సవరించకపోవడం కాంట్రాక్టు కార్మికులు అత్యంత ఇబ్బందులను ఎదుర్కొంటున్న పరిస్థితి ఎదుర్కొంటున్నారు అన్నారు. దాన ధర్మాల పేరిట, ఎమ్మెల్యేల నియోజకవర్గ అభివృద్ధి పేరిట విచ్చలవిడిగా ఖర్చు చేస్తున్న సింగరేణి యాజమాన్యం పర్మినెంట్ కార్మికులతో పాటు సమానంగా పనిచేస్తూ సింగరేణికి వస్తున్న లాభాలలో కాంట్రాక్టు కార్మికుల శ్రమ కూడా ఉన్నది అనే విషయాన్ని మరిచి కనీసం వారికి వేతనాలు పెంచే ఆలోచన కూడా సింగరేణి యాజమాన్యం చేయకపోవడం అత్యంత దుర్మార్గమైన విషయం అని తెలిపారు. అధికారంలోకి వచ్చిన నెల రోజుల్లో వేతనాలు పెంచుతామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది కాలం గడిచినప్పటికీ వేతనాల పెంపుదల చేయకపోవడం కాంట్రాక్టు కార్మికులను ఆందోళనకు గురిచేస్తుంది. ఇప్పటికైనా సింగరేణి యాజమాన్యం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు వేతనాలు పెంచే విధంగా నిర్దిష్ట చర్యలు తీసుకోవాలని సింగరేణి సంస్థలో ఖాళీగా ఉన్న క్వార్టర్లను కాంట్రాక్టు కార్మికులకు కేటాయించాలని వేజుబోడు ఒప్పందాలను కాంట్రాక్టు కార్మికులకు కూడా వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులంతా ఐక్యంగా తమ హక్కుల సాధనకై నిలబడాలని పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఇంకా ఈకార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి తోకల రమేష్, ఉపాధ్యక్షులు ఆర్ మధుసూదన్ రెడ్డి, సహాయ కార్యదర్శి పెద్ద బోయిన సతీష్, కోశాధికారి సి వై పుల్లయ్య, తదితరులు పాల్గొని ప్రసంగించారు. ఈకార్యక్రమంలో, ఆటో మోటార్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాయం వెంకన్న, రాష్ట్ర నాయకులు, ఎం చంద్రశేఖర్, మూడు సంజీవ్, కొత్తపల్లి రఘు, రాజశేఖర్, అమర్లపూడి శరత్ టియుసిఐ ఇల్లందు ఏరియా కార్యదర్శి మల్లెల వెంకటేశ్వర్లు శేషయ్య గురునాథం, బాలు, మంద పద్మ, దుర్గ సుమిత్ర, లింగమూర్తి, కృష్ణ, నిర్మల వీరమ్మ, కే ఓసి, రామ్ కుమార్ ప్రసాద్ భాగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## సింగరేణి ఎస్ ఓ టు జి ఎం కు సన్మానం

ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త:



ఉద్యోగ విరమణ పొందిన ఎస్.ఓ. టు జి.యం. బొల్లం వెంకటేశ్వర్లు ను జియం కార్యాలయం నందు జి.యం. కృష్ణయ్య మరియు ఇతర విభాగ అధిపతులు శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భముగా ఏరియా జి.యం. మాట్లాడుతూ బొల్లం వెంకటేశ్వర్లు సింగరేణి సంస్థ లో వివిధ హోదాలలో పనిచేశారని చేసిన సేవలు మరువలేనివని అంకితభావంతో పని చేసి అందరిమన్నలను పొందారని, సంస్థకు వారు అందించిన సేవలు ఎంతో స్ఫూర్తిదాయకమని, వారి శేష జీవితం సుఖమయంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్ నరసింహ రాజు, (డీజీఎం) సివిల్ రవికుమార్ ఇతర అధికారులు ధనుంజయ రెడ్డి, నాగరాజు నాయక్, అంజిరెడ్డి, దిలీప్ కుమార్, కె.రామదాసు, శివ వీరకుమార్, నాగేశ్వరరావు, సాయి స్వరూప్, మురళి తదితరులు పాల్గొన్నారు.

# నిలిచిపోయిన ఊట్కూరు, గాదెపాడు ఆర్టీసీ బస్సు సర్వీసులను పునరుద్ధరించండి

## బస్సు సర్వీసుల కొనసాగింపునకు హామీ

కామేపల్లి, జనవరి 31 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును కామేపల్లి మండలం ఊట్కూరు గ్రామస్తులు శుక్రవారం జిల్లా కేంద్రం లో కలిసి నిలిచిపోయిన ఊట్కూరు, గాదెపాడు ఆర్టీసీ బస్సు సర్వీసులను పునరుద్ధరించాలని విన్నవించారు. గత 20రోజులుగా బస్సు సర్వీసులు నిలిచిపోవడంతో ప్రయాణీకులు, ప్రజలు, వ్యాపారులు, విద్యార్థులు, రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. దీంతో మంత్రి తుమ్మల స్పందించి సత్వరమే



నిలిచిపోయిన ఊట్కూరు, గాదెపాడు ఆర్టీసీ బస్సు సర్వీసులను పునరుద్ధరించాలని తద్వారా ప్రయాణీకుల అవస్థలను తొలగించాలని ఖమ్మం ఆర్టీసీ ఆర్ఎం, డిఎంలను ఆదేశించారు. దీంతో బస్సు సర్వీసుల కొనసాగింపుకు వారు హామీ ఇచ్చారు. స్పందించిన మంత్రి తుమ్మల, సమస్య పరిష్కారానికి కృషి చేసిన గ్రామపెద్దలకు ప్రయాణీకులు, గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

## జిసిసిలో మైసమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట..

## ప్రత్యేక పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే కోరం..



ఇల్లందు, జనవరి 31, ప్రభాతవార్త: పట్టణంలోని జిసిసి కార్యాలయంలో మైసమ్మ తల్లి, పోతురాజు విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం ఘనంగా జరిగింది. కార్యాలయ ఆవరణలో నిర్మించిన ఆలయంలో విగ్రహాల ప్రతిష్ట కార్యక్రమం సందర్భంగా శుక్రవారం పూజలు నిర్వహించారు. ప్రత్యేక పూజలు, హోమాలు, పవిత్ర జలాలతో వేదపండితుల మంత్రోచ్ఛరణాలతో విగ్రహ ప్రతిష్ట జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జిసిసి మేనేజర్ నరసింహారావు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ మడత వెంకట్ గౌడ్, డిసిసి కార్యాలయ సిబ్బంది, హమాలీలు, పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మహిళను చంపిన కేసులో ఐదుగురు నిందితుల అరెస్ట్

## -జిల్లా ఎస్పి సుధీర్ రాంనాథ్‌కేకన్

మహబూబాబాద్, జనవరి31, ప్రభాతవార్త: మహబూబాబాద్ పట్టణంలోని సిగ్నల్‌కాలనీలో మహిళను చంపి ఇంటి ముందు పాతి పెట్టిన కేసులో ఐదుగురు నిందితులను అరెస్ట్ చేసినట్లు జిల్లా ఎస్పి సుధీర్ రాంనాథ్ కేకన్ తెలిపారు. శుక్రవారం స్థానిక టౌన్‌పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఎస్పి వివరాలు వెల్లడిస్తూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం మొండికట్ట గ్రామానికి చెందిన కాటి రాములు, లక్ష్మిలు బ్రతుకు దెరువు కోసం 12 సంవత్సరాల క్రితం మహబూబాబాద్‌కు వచ్చారు. వారి కుమారుడు గోపి సుతారి పని కోసం ఏలూరు వెళ్లగా అక్కడ నాగమణి అనే మహిళ పరిచయం అయింది. ఆమెకు భర్త చనిపోయి ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఆమెతో సాన్నిహిత్యం పెంచుకొని ఆమెను మహబూబాబాద్‌కు తీసుకొచ్చి పెళ్లి చేసుకున్నాడు. ఈ వివాహం గోపి కుటుంబ సభ్యులకు ఇష్టం లేదు. దీంతో గోపి స్థానిక




గుండ్లకుంట కాలనీలో అద్దెకు ఉన్నాడు. కొన్ని రోజుల క్రితం గోపి తన తల్లిదండ్రుల ఇంటికి వెళ్దామని చెప్పగా భార్య నాగమని ఒప్పుకోకపోవడంతో ఆమెను చిత్రహింసలు పెట్టాడు. జనవరి మొదటి వారంలో ఆమెతో గొడవపడి కర్రలతో చితకబాదగా ఆమెకు బాగా దెబ్బలు తగలడంతో ఆమెను గోపి తన తల్లిదండ్రుల వద్దకు తీసుకెళ్లాడు. ఈ నెల 7న సిగ్నల్ కాలనీలో తన తల్లిదండ్రులు అద్దెకు ఉంటున్న ఇంటికి భార్య నాగమణిని తీసుకెళ్లి ఆమెను బండలపై గుద్ది చంపెడు. విషయం ఎవరికి తెలియకూడదని కాటి రాములు, లక్ష్మి, అతని చెల్లె, బావ హెచ్.మహేందర్, దుర్గ, తన మేనమామ బత్తుల వెంకటేశ్వర్లు సహాయంతో బొందతీసి బొంద పెట్టారు. వాసన రాకుండా బొందపై రోజు అలుకు చల్లేవారు. ఈ క్రమంలో కాలనీ వాసులకు నాగమణి కనిపించకపోవడంతో ఆమె ఆచూకి అడుగడంతో సంక్రాంతి పండగ రోజు అందరు ఇల్లు విడిచి పారిపోయినట్లు తెలిపారు. దీంతో కాటి గోపి, కాటి రాములు, కాటి లక్ష్మి, హెచ్.మహేందర్, దుర్గలను అరెస్ట్ చేయగా బత్తుల వెంకటేశ్వర్లు పరారీలో ఉన్నట్లు తెలిపారు. నిందితుల నుండి గడ్డపార, ఒక పార, 3ఫోన్‌లు స్వాదీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ కేసులో నిందితులను అరెస్ట్ చేయటకు మహబూబాబాద్ డిఎస్పి ఎన్.తిరుపతిరావు పర్యవేక్షణలో చాకచక్యంగా వ్యవహరించిన టౌన్ ఇన్‌స్పెక్టర్ పి.దేవెందర్, కె.శివ, సిబ్బంది రుద్రయ్య, సుధీర్‌లను అభినందించారు.

## ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తే కఠిన చర్యలు..

ఇల్లందు, జనవరి 31, ప్రభాతవార్త: ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించిన కోడ్ అమలులో ఉన్నదని, ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని తహసిల్దార్ కోట రవికుమార్ హెచ్చరించారు. శుక్రవారం తహసిల్దార్ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఈనెల 27న



ఎమ్మెల్సీ ఎన్నికలు జరుగుతాయని, మార్చి మూడో తేదీ వరకు ఎన్నికల కోడ్ అమల్లో ఉంటుందన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో వాల్ పోస్టర్లు, బ్యానర్లు తదితర ప్రచార పోస్టర్లను తొలగించామన్నారు. రైల్వే స్టేషన్, బస్టాండ్లు, ఇండ్ల ప్రహరీ గోడలపై కూడా ఎటువంటి పోస్టర్లు అందించరాదన్నారు. అలా చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# ఘనంగా వాసవి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవం

## 102 మంది మహిళలచే సామూహిక కుంకుమ పూజలు

*దమ్మపేట, జనవరి 31 ప్రభాతవార్త:*

ఆర్యవైశ్యులు ఆరాధ్యదైవం అయిన శ్రీ వాసవి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవాన్ని మండల కేంద్రం దమ్మపేటలో ఆర్యవైశ్య సంఘం, వాసవిక్లబ్‌ల ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక అయ్యప్పస్వామి దేవాలయంలో గల వాసవి అమ్మవారి ఆలయంలో ఉదయం నుండి వాసవి మాత అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు, అలంకరణలు, పూజలు చేశారు.









అమ్మవారికి పంచామృతాలతో అభిషేకాలు, 102 మంది మహిళలతో సామూహిక కుంకుమ పూజలను భక్తిప్రపక్తులతో వైభవోపేతంగా నిర్వహించారు. అనంతరం వాసవిమాత జెండాలతో జై వాసవి నినాదాలతో ఆర్యవైశ్యులు పట్టణంలో ద్విచక్రవాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా దమ్మపేటలో ఆర్యవైశ్య వ్యాపారస్థులు దుకాణాలను బంద్ చేసి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం అయ్యప్పస్వామి దేవాలయంలో అమ్మవారి సన్నిధిలో భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో అనేక మంది భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకొని పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘ మండల, పట్టణ ప్రెసిడెంట్‌లు పసుమర్తి రామభద్రం, దారా ప్రసాద్, వాసవిక్లబ్ అధ్యక్షులు మండవల్లి సురేష్, సంఘ పెద్దలు పైడి వెంకటేశ్వరావు, వాసవిక్లబ్ ఇంటర్నేషనల్ కోఆర్డినేటర్ దారా మల్లిఖార్జునరావు, ఆర్యవైశ్య సంఘ జిల్లా కమిటి సభ్యులు దారా యుగంధర్, చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు మాడా లక్ష్మినారాయణ, అయ్యప్ప దేవాలయ కమిటి కన్వీనర్ రామభద్రం, వేణుగోపాల స్వామి దేవాలయ కమిటి చైర్మన్ పసుమర్తి వీరేశ్వరావు, ప్రదీప్, దొడ్డ వినోద్, సాయిరామ్, గుప్త, శివకృష్ణ, రమేష్, కిషోర్, అడపా సాయి, దారా నాగేశ్వరావు, వీరేంద్రరావు, ఆర్యవైశ్య ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

అమ్మవారికి కిరీటం బహుకరణ:

స్థానిక శ్రీ వాసవి అమ్మవారికి కాంట్రాక్టర్ సుబ్బారావు వెండి కిరీటాన్ని వితరణగా అందజేశారు. శుక్రవారం జరిగిన కార్యక్రమాల్లో పాల్గొన్న ఆయన అమ్మవారికి చేయించిన కిరీటాన్ని దేవస్థాన సభ్యులకు ఇచ్చారు.

# భక్తిశ్రద్ధలతో వాసవి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవం

## 108 కలిశాలతో అభిషేకాలు

*అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త:*

మండల కేంద్రం అశ్వారావుపేటలో గల శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో శుక్రవారం వాసవి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవ కార్యక్రమాన్ని భక్తిప్రపక్తులతో నిర్వహించారు. ఆర్యవైశ్యుల ఆరాధ్య దేవత, కులదేవత అయిన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారు అగ్నిగుండ ప్రవేశం చేసిన రోజు కావడంతో ఈ సందర్భంగా ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరిపారు. అమ్మవారికి కుంకుమ పూజలు,





అభిషేకాలు, అలంకరణలు జరిపారు. అమ్మవారికి 108 కలిశాలతో అభిషేకాల కార్యక్రమాన్ని జరిపారు. అదే విధంగా అమ్మవారి విగ్రహం, కలిశాలతో ఊరేగింపు జరిపారు. అనంతరం తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం, వాసవిక్లబ్, దేవస్థాన కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా బొడ్రాయి ప్రతిష్ట

*పాల్వంచ టౌన్, జనవరి 31 - ప్రభాతవార్త:*

పాల్వంచ పట్టణ పరిధిలోని మంచికంటినగర్ లో గ్రామ దేవత (బొడ్రాయి) కార్యక్రమంలో భద్రాది కొత్తగూడెం జిల్లా సిపిఐ జిల్లా కార్యదర్శి షాబీర్ పాష పాల్గొని మంచి కంటినగర్‌లో బొడ్రాయి ప్రతిష్ట సందర్భంగా గ్రామ ప్రజలకు వివిధ ప్రాంతాల నుండి వచ్చిన కుటుంబ సభ్యులకు నిర్వహణ కమిటీ సభ్యులకు బొడ్రాయి శుభాకాంక్షలు తెలిపారు. సిపిఐ నాయకులు ఇట్టి వెంకట్రావు . కొమ్మవరపు ఆదాము. మద్దినేని నాగమణి, సిపిఎం నాయకురాలు కందుకూరి లక్ష్మీ, కనకం ముత్తయ్య, దాసరి రాములు, గ్రామ కమిటీ సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు.



# జగ్గయ్యను పరామర్శించిన రాంరెడ్డి గోపాల్‌రెడ్డి

*కామేపల్లి, జనవరి 31 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం పండితాపురం గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు నాగండ్ల జగ్గయ్యను తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ డైరెక్టర్ రాంరెడ్డి గోపాల్‌రెడ్డి శుక్రవారం పరామర్శించారు. జగ్గయ్య అనారోగ్యంతో బాధపడుతున్న విషయాన్ని తెలుసుకున్న గోపాల్‌రెడ్డి వారి నివాస గృహానికి వెళ్లి పరామర్శించారు. ఆరోగ్యపరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అధైర్య పడొద్దని మనోధైర్యం కల్పించి త్వరితగతిన ఆరోగ్యవంతంగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు దొడ్డ వేణు, బిసి సెల్ మండల అధ్యక్షులు చల్ల మల్లయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు డి. శబరినాధ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు జక్కంపూడి వెంకటేశ్వర్లు, భద్రయ్య, మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు దారావత్ అనురాధ తదితరులు పాల్గొన్నారు.






## మిషన్ భగీరధ కార్యాలయంలో పాము హాల్‌చల్

*అశ్వారావుపేట రూరల్, జనవరి 31 ప్రభాతవార్త:*



మండల కేంద్రం అశ్వారావుపేటలోని మిషన్ భగీరధ మానిటరింగ్ యూనిట్ కార్యాలయంలో ఓ పాము శుక్రవారం హాల్‌చల్ చేసింది. ఉదయం కార్యాలయానికి వచ్చిన ఉద్యోగులకు పాము దర్శనం ఇవ్వడంతో హడలెత్తిపోయారు. కార్యాలయంలోని బస్తాల కిందన పాము ఉండటంతో ఉద్యోగులు పరుగులు తీశారు. ఈ విషయాన్ని సమీపంలోని ఆంధ్రాలోని మక్కినవారిగూడెంకు చెందిన స్నేక్ కాచర్ ప్రదీప్‌కు సమాచారం ఇవ్వగా కార్యాలయానికి వచ్చిన ఆయన పామును చాకచక్యంగా పట్టుకోవడంతో ఉద్యోగులు, సిబ్బంది ఊపిరి పీల్చుకున్నారు. పట్టుకున్న పామును సమీప అటవీ ప్రాంతంలో విడిచిపెట్టారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి



*దమ్మపేట, జనవరి 31 ప్రభాతవార్త:*

ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషిచేస్తున్నట్లు అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయణ పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని గండుగులపల్లి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే జారె ప్రజాపాలన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురి వద్ద నుండి పలు సమస్యలపై దరఖాస్తులను స్వీకరించారు. ఈక్రమంలో రెండు వారాల క్రితం అశ్వారావుపేట మండలంలోని కావిడగుండ్ల గ్రామానికి పిసోడి మంగరాజు-రజని దంపతుల కుమారుడు శివనాగరాజు అత్యవసర సర్జరీ నిమిత్తం ఎమ్మెల్యేను కలిశారు. వెంటనే స్పందించిన జారె వారిని హైదరాబాద్ పంపించి ఎల్‌ఓసి మంజూరి చేయించి శస్త్ర చికిత్స జరిగేలా చూశారు. ఇందుకు గాను ఎమ్మెల్యే జారెనుకలుసుకున్న ఆ దంపతులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. ఈ కార యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవం

*చంద్రుగొండ ప్రభాతవార్త*



వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవాన్ని పురస్కరించుకుని చంద్రుగొండ వాసవి క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రంలోని శ్రీ మహాలక్ష్మి అమ్మవారి ఆలయంలో వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందు అమ్మవారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించిన అనంతరం ఆలయ ప్రాంగణంలో మహిళలు సామూహిక కుంకుమ పూజలు నిర్వహించారు. ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవమైన వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆర్యవైశ్యులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ మండల అధ్యక్షుడు పద్మనాభుని కృష్ణారావు, ఆర్యవైశ్య సంఘం జిల్లా నాయకులు దారా వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీవాసవి మాత ఆత్మార్పణ దినోత్సవం

వైరా, జనవరి31,ప్రభాతవార్త:

వైరాలోని శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి ఆర్యవైశ్య కళ్యాణ మండపం నందు ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవం కులదేవత వాసవి మాత పరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవ వేడుకలు శుక్రవారం అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గణపతి పూజ వాసవి మాత అభిషేకాలు మహా మంగళహారతి అమ్మవారి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆర్యవైశ్య మహిళలు కుంకుమార్చన భవజనలు ప్రదక్షిణలు చేశారు. ఆర్యవైశ్యుల కులదేవత ఆరాధ్యదైవం శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవం శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆర్యవైశ్య సామాజిక వర్గం యొక్క ఆదిదేవతగా విశ్వసించబడతారు. ఆమె కథ నైతికథ ధర్మం త్యాగం, భక్తికి మార్గదర్శకంగా నిలుస్తుంది. ఈ చరిత్ర ఆదిశేషుని అవతారమైన రాజశేఖర్



వంశస్తుడైన కూస్మాండ రాజుకాలంలో చోటు చేసుకుంది. పుట్టుపూర్వత్తురాలు పూర్వజన్మ కథనం స్వర్గలోకంలో దేవతలు, రాక్షసుల మధ్యయుద్ధం జరిగినప్పుడు దేవతలకు సహాయపడటానికి మహాలక్ష్మి మైనాదేవి, పార్వతిదేవి తమ శక్తులు ఒకే రూపంగా సమకూర్చి ఓ మహాశక్తిని సృష్టించారు. ఈ శక్తి భూలోకంలో వాసవి దేవిగా అవతరించింది. వాసవి కన్యకాపరమేశ్వరి దేవి తన భౌతికదేహాన్ని విడిచి భగవంతునితో ఐక్యమైన రోజునే ఆత్మార్పణ దినోత్సవంగా నిర్వహిస్తారు. భూమిని విడిచి వెళ్లే ముందు తాను ఆదిపరాశక్తి దేవత అవతారం అని స్త్రీల గౌరవాన్ని కాపాడటానికి , ధర్మాన్ని కాపడటానికి ఆమె వాసవి మాత యొక్క అవతారాలు వచ్చినట్టు మహిళ భక్తులకు వివరించారు. ఈ వేడుకల్లో ఆర్యవైశ్య కళ్యాణ మండపం అధ్యక్షుడు డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణమూర్తి, సెక్రటరీ నూకల శ్రీనివాసరావు, నూకల వాణిశ్రీ, ఆర్యవైశ్య సంఘం జిల్లా నాయకులు నూకల ప్రసాదరావు, నూకల అన్నపూర్ణ, వనమా మణికుమారి, రంగా వాసవి, మిట్టపల్లి మహాలక్ష్మి, మిట్టపల్లి మంజుల, రాయల రోజా, రాయల అన్నపూర్ణ, రాయపూడి రజిని, అనుమోలు సుజాత, గజ్జల మణి, అనుమోలు రజిత, కొదుమూరి భాగ్యలక్ష్మి, రాయల విజయలక్ష్మి, వజినేపల్లి సునీత అధిక సంఖ్యలో మహిళలు పాల్గొని పూజలు నిర్వహించారు.




కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

## వాసవి క్లబ్ వైభవం వైరా నూతన కమిటీ ఎన్నిక



వైరా, జనవరి31,ప్రభాతవార్త:

వాసవి క్లబ్ వైభవం వైరా నూతన కమిటీకి అన్ని విధాలుగా సహకరించి వారు మంచి కార్యక్రమాలు చేసే విధంగా ప్రోత్సహిస్తామని జిల్లాలో ఒక ప్రత్యేక గుర్తింపును పొందే విధంగా వారు చేసే సేవా కార్యక్రమాలు ఉండాలని, వాసవి క్లబ్ జిల్లా గవర్నర్ కొత్తా వెంకటేశ్వరరావు అన్నారు. వైరా నందు నూతన కమిటీ ఎన్నిక సందర్భంగా ధృవపత్రాన్ని అందజేస్తూ క్లబ్ అధ్యక్షుడిగా ఎన్నికైన రాయల నాగేశ్వరరావు, కార్యదర్శిగా గొండెల రవి, కోశాదికారిగా మైలవరపు శ్రీనులను వారు అభినందించారు. జిల్లా ఆఫీసర్లుగా గ్రంధి ప్రవీణ్‌ను, జిల్లా జాయింట్ కార్యదర్శిగా పెనుగొండ ఉపేంద్రరావును నియమించి అభినందించారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ మాజీ గవర్నర్ గుమ్మడవెల్లి శ్రీనివాసరావు, జిల్లా నాయకులు మాడిశెట్టి వరప్రసాద్, బచ్చు మురళి తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.

## మేడా రాణికి నివాళులు అర్పించిన సిఐ

వైరా, జనవరి31,ప్రభాతవార్త:

విప్పలమడక గ్రామంలో శుక్రవారం మేడా రాణికి వైరా సిఐ నునావత్ సాగర్ నివాళులు అర్పించారు. దిశా వైరా నియోజకవర్గ ఇంచార్జి మేడా సంపత్ మాతృమూర్తి మేడా రాణి(57) ఈ నెల23వ తేదీన మృతి చెందింది. ఈ విషయం తెలుసుకున్న వైరా సిఐ నునావత్ సాగర్ శుక్రవారం విప్పలమడక గ్రామానికి వెళ్లి మేడా రాణి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం మృతురాలి భర్త మేడా శ్రీనివాసరావు, కుమారుడు దిశా వైరా నియోజకవర్గ ఇంచార్జి మేడా సంపత్‌లను సిఐ సాగర్ పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మేడా సూర్యప్రసాద్, ముదిగొండ్ల మహేష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## విశ్రాంత ఉద్యోగుల సమస్యలు పరిష్కరించండి

వైరా, జనవరి31,ప్రభాతవార్త:



వైరా రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం భవనం అభివృద్ధి పనులను మండల అధ్యక్షులు పి.సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి టివి.కృష్ణయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వద్ద పెండింగ్‌లో ఉన్న విశ్రాంత రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని అన్నారు. ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ మాట్లాడుతూ విశ్రాంత ఉద్యోగుల భవనం త్వరగా పూర్తి కావాలని కోరుకుంటూ విశ్రాంత ఉద్యోగులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమానికి హాజరైన రాష్ట్ర కార్యదర్శి పైడిపల్లి శరత్‌బాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వద్ద పెండింగ్‌లో ఉన్న పిఆర్‌సి లాంటి దీర్ఘకాలిక సమస్యలు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బొర్రా రాజశేఖర్, కాంగ్రేస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, శీలం నర్సి రెడినడ, రిటైర్డ్ ఉద్యోగులు సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి మేదరమెట్ల సుబన్బయ్య, రిటైర్డ ఉద్యోగలు కె.జగన్నాధరావు, చల్లా కృష్ణారావు, ఎన్.పెంటయ్య, వాసుదాస్, షేక్ వలీజాన్, సిహెచ్ఎస్వి.ప్రసాద్, జి.కట్టా నర్సింహారావు, ఎం.శారద దంపతులు, కొంగర నాగేశ్వరరావు, కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

## సన్నబియ్యాన్ని పరిశీలించిన రాయల

వైరా, జనవరి31,ప్రభాతవార్త:



వైరాలోని గిడ్డంగుల సంస్థ గౌడాన్‌లను రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు సందర్శించారు. గౌడాన్‌లో ఉన్న నిల్వలను వారు శుక్రవారం పరిశీలించారు. కాంగ్రేస్ ప్రభుత్వం త్వరలోనే రేషన్ దుకాణాల ద్వారా కార్డుదారులకు సన్నబియ్యాన్ని పంపిణీ చేయనుండి. గిడ్డంగుల సంస్థ గౌడాన్‌లో మిల్లర్లు అప్పగిస్తున్న బియ్యాన్ని నిల్వ చేస్తున్నారు. ఈ బియ్యాన్ని రాయల నాగేశ్వరరావు పరిశీలించారు.

## ధర్మాన్ని ఆచరిస్తే అదే మనలను రక్షిస్తుంది శాఖ ఆహారంతో మెరుగైన జీవనం

కారేపల్లి, జనవరి31 ప్రభాతవార్త

ధర్మాన్ని మనం నిత్యజీవితంలో ఆచరిస్తే అదే మనలను రక్షిస్తుందని శాఖఆహారంతో మెరుగైన జీవనం లభిస్తుందని పిరమిడ్ స్పిరిచ్యువల్ సొసైటీ సభ్యులు అన్నారు. సొసైటీ ఆధ్వర్యంలో శుక్రవారం కారేపల్లి లో విశ్వశాంతి కై మహాకరుణ సద్భావన శాంతి ర్యాలీని ముక్క సీతారాములు స్వరాజ్యలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఖిపని చేస్తుంటే పని మీద ధ్యాస పని లేకుంటే శ్వాస మీద ధ్యాసఖి అని రుషులు పేర్కొన్నారు. అంటే పని మీదే పూర్తి ధ్యాస పెట్టినప్పుడు ఏ ఆలోచనలు దరిచే వ న్నారు. మన నైపుణ్యాలన్నీ కేంద్రీకరించి ఆ పనిలోనే పూర్తిగా నిమగ్నమవు తామని పనిలేకుంటే శ్వాస మీద ధ్యాస ఉంచమన్నారు పెద్దలు. అప్పుడు అనవసరమైన ఆలోచనలు మన దరికి చేరవు. ధ్యానంతో అక్కరకు రాని సమాచారాన్ని వడబోసే సామర్థం పెరుగుతుందని తీసుకునే నిర్ణయాలు స్పష్టంగా ఉంటాయన్నారు. బుద్ధి వికసిస్తుందని. భయాలు మాయం అవుతూ అతీతమైన స్థితికి చేరిన మనిషికి చివరికి అనంతమైన తృప్తి మిగులుతుందన్నారు. దీంతో అచంచలమైన విశ్వాసం కలగడంతో పాటు. ఈ రెండూ సాధించిన మానవ ధన్యమని తెలిపారు.మానవులు ఆచరించవలసిన అత్యంత ఉదాత్తమైన, మహోన్నతమైన ధర్మం అహింస అన్నారు. భారతదేశం ప్రపంచ దేశాలకు ఇచ్చిన మహా అద్భుత బహుమతి అహింస పరమోధర్మ అనే సూత్రమని పేర్కొన్నారు. ధర్మాన్ని నీ వాచరిస్తే నీ ఆచరించిన ధర్మం నిన్ను కాపాడుతుందని ఆ విధంగా జీవించాలన్నారు. శాకాహారులుగా మనుషులంతా జీవించాలని, ధ్యానం వల్ల అనేకమైన రోగాలు నయమైనట్లు వైద్యరంగం తెలిపిన సందర్భాలు ఉన్నాయన్నారు. వయసుతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరు శాఖాహార విధానం, ధ్యానమార్గంలో పయనించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాటేపల్లి శైలజ, కే అనంత ప్రసాద్, సీతయ్య, ప్రసాద్, రమేష్, శ్రీలక్ష్మి, భారతి, ఖమ్మం గోదాదేవి, ఇల్లందు పట్టాభి రామారావు, కొత్తగూడెం 108 సదన్ పిరమిడ్స్ మాస్టర్స్, తదితరులు పాల్గొన్నారు.

## వేతనాలు సకాలంలో ఇవ్వండి

కారేపల్లి,జనవరి 31 ప్రభాతవార్త

గత మూడు నెలలుగా వేతనాలు లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని సమస్యలు ప్రభుత్వం గుర్తించాలని జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంలో పనిచేస్తున్న సిబ్బంది శుక్రవారం పెన్ డౌన్ చేపట్టారు.గత మూడు నెలలుగా సిబ్బందికి వేతనాలు అందకపోవడంతో విధులను బహిష్కరించినట్లు సిబ్బంది తెలిపారు.బకాయిలను వెంటనే విడుదల చేయాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారికి వినతి పత్రాన్ని అందజేశారు.


## పర్యవేక్షణ కరువైన ప్రకృతి వనం పట్టించుకోని పంచాయతీ వేలాది రూపాయలు వృధా!



కారేపల్లి జనవరి 31 ప్రభాతవార్త

పల్లె సీమలు పచ్చని చెట్లతో కళకళలాడాలని సదుద్దేశం తో గత ప్రభుత్వం ప్రకృతి వనాల ఏర్పాటుకు చేయూతనిచ్చే వేలాది రూపాయలు వ్యయం చేశారు. అయితే ప్రత్యేక అధికారుల పాలనలో నేడు పర్యవేక్షణ కరువై ప్రకృతి వనాలు ఎండిపోయిన చెట్లు దర్శనం ఇవ్వడంతోపాటు వాటికి ఏర్పాటు చేసిన ఫినిషింగ్ పడిపోయి అధ్వానంగా చేరుకున్నాయి. వివరాల్లోకెళ్తే సింగరేణి మండలం గుంపెళ్ళగూడెం గ్రామపంచాయతీ పరిధిలో మాదారం చెరువు కట్ట అలుగు సమీపంలో కట్టపై వేలాది రూపాయల వ్యయంతో ప్రకృతి వనం ఏర్పాటు చేశారు. ప్రతినిత్యం ఈ మార్గంలో వందలాది పశువులు వాహనాలు తిరుగుతూ ఉంటాయి. వాస్తవానికి చెట్లు నాటకముందే చెరువు కట్టపై ఎందుకు ఏర్పాటు చేస్తున్నారని విమర్శలు వచ్చాయి. అయినా వాటిని పట్టించుకోకుండా చెట్లు నాటారు. అయితే నేడు ఫినిషింగ్ పూర్తిగా పడిపోవడంతో పాటు చెట్లు ఎండిపోయి నిర్మానుష్యంగా తయారయ్యాయి. మేకలు పశువులు సంచరిస్తూ ఉన్న చెట్లను విరగ్గొడుతున్నాయి. ఇంత జరుగుతున్న గ్రామపంచాయతీ మాత్రం పట్టించుకోకపోవడం విస్మయం కలిగిస్తుంది. ఉన్న చెట్లకు కూడా నీరు లేకపోవడంతో అవి ఎండిపోతున్నాయి. ప్రభుత్వ ధనం వృధా అయ్యింది అనడానికి ఈ ప్రకృతి వనాన్ని పరిశీలిస్తే అర్థమవుతుంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రకృతి వనాన్ని పరిరక్షించే విధంగా చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## పెళ్లి వేడుకలో పాల్గొన్న బెల్ కంపెనీ మేనేజర్



కారేపల్లి,జనవరి 31 ప్రభాతవార్త

బ్తానోత్ జ్యోధ్యా నాయక్‌బుజ్జిల పుత్రిక ప్రియాంక వివాహం శుక్రవారం బల్లునగర్ తండాలో ఘనంగా జరిగింది.ఈ వివాహ వేడుకలో బెల్ కంపెనీ మేనేజర్ గూగులోత్ రవికుమార్ దంపతులు పాల్గొని నూతన వధూవ రులను ఆశీర్వదించారు. తన మేనమామ కూతురైన ప్రియాంక ఇటీవలే ప్రభుత్వ ఉపాధ్యాయురాలుగా ఎంపిక అవడంతో సంతోషంగా ఉందని, తండాలోని ప్రతి యువత ఉపాధ్యాయులను ఆదర్శంగా తీసుకుని ఉన్నత చదువుల్లో రాణించాలని రవికుమార్ అన్నారు. వీరితోపాటు ఇమ్మడి తిరుపతిరావు,మల్లెల నాగేశ్వరరావు,తొగర శ్రీను ఆశీర్వదించారు.

# కాంగ్రెస్ వైఫల్యాలపై ఉద్యమిస్తాం

## ఫిబ్రవరి నుంచి ప్రజల్లోకి కేసీఆర్

### సత్తుపల్లిలో" డీ "టాక్స్ ప్రారంభమైంది

### పాలకవర్గ వీడ్కోలులో మాజీ ఎమ్మెల్యే సండ్ర

*సత్తుపల్లి జనవరి 31 ప్రభాత వా ర్త*



రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు చేసిన వాగ్దానాలు ప్రభుత్వం ఏర్పడి ఏడాది దాటిన అమలు చేయడంలో విఫలమైందని వారి వైఫల్యాలను ఎండ కట్టటానికిఉద్యమిస్తామని మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య పేర్కొన్నారు. సత్తుపల్లి మున్సిపాలిటీ పాలకవర్గం పూర్తి అయి ఐదేళ్ళు అయిన సందర్భంగా స్థానిక మాధురి ఫంక్షన్ హాల్లో శుక్రవారం ఏర్పాటు చేసిన పాలకవర్గ సభ్యుల సన్మాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య హాజరై పై విధంగా అన్నారు. కాంగ్రెస్ పాలన ఏర్పడి ఏడాది సంవత్సరం అయినాప్పటికీ వారు చేసిన వాగ్దానాలు నెర వేరుస్తారని వేసి చూసామని కానీ నేటికీ 425 రోజులు అయినప్పటికీ వాగ్దానాలు అలాగే ఉండిపోయాయని దరఖాస్తులు పేరుతో ప్రభుత్వం ప్రజల్ని విసిగిస్తుందని ఈ సందర్భంగా సండ్ర అన్నారు. ఓటమి చెందామని బిఆర్ఎస్ పార్టీ ప్రజలకి దూరంగా లేమని ప్రభుత్వం వైఫల్యాలు ఏడాదిపాడు చూసి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఫిబ్రవరి నుంచి ప్రజల్లోకి రావడానికి సిద్ధంగా ఉన్నాడని ఈ సందర్భంగా సండ్ర తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో పర్యటిస్తూ కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగట్టానికి సమాయత్తమవుతున్నారని ఈ సందర్భంగా సండ్ర గుర్తు చేశారు . నేడు రాష్ట్రంలో ప్రజలు ఫామ్హౌస్ పాలన కావాలంటున్నారని ట్విట్టర్లో కోరుకుంటున్నారని సండ్ర గుర్తు చేశారు. రెండు లక్షల రూపాయల రుణమాఫీ గ్రామాల్లో కేవలం 30 శాతం మాత్రమే పూర్తి అయిందని పూర్తి అయిందని, రైతు భరోసా, ఇందిరమ్మ ఇల్లు, రైతు కూలీల కే ఇందిరమ్మ భరోసా, లాంటి పథకాలు వాగ్దానాలకే పరిమితం అయ్యాయని సండ్ర ఆరోపించారు. సత్తుపల్లి మున్సిపాలిటీని నెంబర్ వన్ గా చేసాం: సత్తుపల్లి మున్సిపాలిటీని బీఆర్ఎస్ ప్రభుత్వంలో 300 కోట్ల రూపాయల నిధులతో రాష్ట్రంలోనే నెంబర్ వన్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దామని ఈ ఐదేళ్ల లో చైర్మన్ కోసంపూడి మహేష్ పాలకవర్గం నీతివంతమైన పాలనఅందించారని సండ్ర వెంకట వీరయ్యఅన్నారు. మున్సిపాలిటీలోని ఉన్న 23 వార్డులు ను టికి నూరు శాతం గెలుచుకొని ఆయా వార్డులలో డి ఎం ఎఫ్ టి, ఎఫ్ ఐ డి సి, మున్సిపాలిటీ నిధులతో నాటి సీఎం కేసీఆర్ నాటి మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ సహకారంతో పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దామని ఈ సందర్భంగా ఆయన అన్నారు. సత్తుపల్లిలో డీ టాక్స్ ప్రారంభమైంది: రాజకీయాలకి అతీతంగా తాము సత్తుపల్లిలో పాలన అందించామని దేశంలో జీఎస్టీ మాత్రమే కొనసాగుతుందని కానీ కొత్తగా సత్తుపల్లిలో



డీటాక్సులు ప్రారంభమయ్యాయని ఈ సందర్భంగా పరోక్షంగా అధికార పార్టీ వారిని సండ్రవెంకట వీరయ్య ఎద్దేవా చేశారు. మున్సిపల్ చైర్మన్గా ఐదేళ్లు పాలన పూర్తిచేసిన సన్మాన గ్రహీత కుసం పొడిమహేష్ మాట్లాడుతూ సామాన్యుడినైనా నన్ను మున్సిపల్ చైర్మన్ హోదా కు తీసు వచ్చిన మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్యకు రుణపడి ఉంటానని తన రాజకీయ జీవితం ఆయనే వెంటే కొనసాగుతుందని ఈ సందర్భంగా అన్నారు. నాటి మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ నాటి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్యాల సహాయ సహకారాలతో పట్టణంలోని ప్రతి వార్డు కి కోటి రూపాయలు చొప్పున ఖర్చు చేయటంజరిగిందని మహేష్ అన్నారు. మాజీ కౌన్సిలర్స్ ప్రసంగించి గా అనంతరం ఈ సందర్భంగా తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ కోసంపూడి మహేష్ ల తో పాటు మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు మాజీ తాజా కౌన్సిలర్స్ వీరపనేని రాధిక బాబి షేక్ చాంద్ పాషా అమరారపు విజయనిర్మల మల్లూరు అంకమరాజు తదితరులను పేరుపేరునా సండ్ర వెంకట వీరయ్య సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దొడ్డ హైమావతి శంకర్ ఎస్ హరికృష్ణ రెడ్డి వల్లభనేని పవన్ పలువురు బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు హాజరైన వారిలోఉన్నారు.




**సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, వేంసూర్**

## నామినీకు తపాలా జీవిత భీమా నగదు అందజేత

*కల్లూరు, జనవరి 31, ప్రభాతవార్త*



కల్లూరు మండలం, చిన్నకోరుకొండి గ్రామానికి చెందిన చిన్నాల త్రివేణి తపాల శాఖలో గ్రామీణ తపాలా జీవిత భీమా లక్ష రూపాయలకు తీసుకుని రూ. 11,000లు ప్రీమియం చెల్లించి ఆకస్మాత్తుగా మృతిచెందడంతో అందుకు గాను తపాల శాఖ త్రివేణి తీసుకున్న లక్ష రూపాయల సమ్ ఎస్యూర్డ్, బోనస్ కలిపి రూ. 1,15,000ల నగదును శుక్రవారం నామిని అయిన వారి భర్త చిన్నాల అశోకకు సత్తుపల్లి పోస్టల్ ఇన్స్పెక్టర్ జి. రాజేష్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కారక్రమంలో ఎస్పిఎం రామకృష్ణ, ఎంఓ రాజా, స్థానిక బిపిఎం కోమలి, రామకృష్ణ, హరికృష్ణ, తపాలా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే



*కల్లూరు, జనవరి 31, ప్రభాతవార్త*

వేంసూరు మండలం, కొండెగట్ల గ్రామంలో గురువారం రాత్రి జరిగిన మోరంపూడి నరసింహారావు, దేవి దంపతుల కుమారుడు చి. అజయ్ నిశ్చయ తాంబూరాల వేడుక కార్యక్రమంలో మరియు కొండెగట్ల గ్రామంలో కారు మంచి ప్రసాద్ మేనల్లుడు గడ్డా విజయ్బాబు వివాహ వేడుకలో సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ హాజరై వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వేంసూరు మండలం, కల్లూరు మండలం కోంద్రుపాడు గ్రామ కాంగ్రెస్ నాయకులు, కృష్ణమోహన్ పంతులు, పుల్లారావు, వాసు పాల్గొన్నారు.

## సత్తుపల్లి కొత్త కమిషనర్గా నరసింహ

*సత్తుపల్లి జనవరి 31 ప్రభాతవా ర్త*



సత్తుపల్లి మున్సిపల్ కమిషనర్ గా విధులు నిర్వహిస్తున్న కే రవిబాబును ప్రభుత్వం బదిలీ చేస్తూ ఆదేశాలు జారీ చేసింది. ఇక్కడ 11 నెలల పాటు విధులు నిర్వహించిన రవిబాబును వనపర్తి జిల్లా అమరచింత మున్సిపల్ కమిషనర్ గా నియమిస్తూ ఆదేశాలు జారీ చేయటంతో ఆయన రిలీవ్ అయ్యారు. ఆయన స్థానంలో పరకాల మున్సిపల్ కమిషనర్ గా పనిచేస్తున్న కొంద్ర నరసింహం నియమించారు. శుక్రవారం ఆయన పదవి బాధ్యతలు స్వీకరించారు. మున్సిపాలిటీలోని అన్ని వీధులలో పరిసరాలు పరిశుభ్రంగా ఉండేందుకు మొదటగా ప్రాధాన్యత ఇస్తూ ప్రజల ఆరోగ్యం ధ్యేయంగా పనిచేయటానికి కృషి చేస్తానని ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన కమిషనర్ నరసింహా అన్నారు

## భూసార పరీక్షలపై రైతులకు అవగాహన

*ములకలపల్లి, జనవరి 31 ప్రభాతవార్త:*

చింతపేట గ్రామంలో భూసార పరీక్షలపై రైతులకు అవగాహన నిర్వహించారు. శుక్రవారం ఐటిసి ప్లాంటేషన్ ఏరియా మేనేజర్ జితేందర్ కుమార్ రైతులకు పలు అంశాలపై వివరించారు. పొలంలో జామాయిల్ వేసుకునే రైతులు ఉచితంగా భూసార పరీక్షలను లక్ష్మీపురం ఐటిసి లిమటెడ్ పిఎస్పిడి కార్యాలయంలో చేయించుకోవాలన్నారు. జామాయిల్ సాగులో ప్రతీ ఏడాది వాడే రసాయనిక ఎరువులు ఎంత మోతాదులో వాడాలో తెలిపారు. ప్లాంటేషన్ వేయదలచుకునే రైతులు ముందుగా మొక్కలు బుకింగ్ చేసుకొని వర్షాలు పడే జూన్, జూలై నెలల సమయంలో నాటుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కృష్ణారావు, శ్రీధర్, శివ, స్థానిక రైతులు నాగేశ్వరావు, రామారావు, నాగు, కృష్ణ, రాంబాబు, పెద్దన్న, వెంకటేశ్వరావు, రమేష్, ముత్తయ్య, లోకేష్ పాల్గొన్నారు.

## అమ్మవారి సన్నిధిలో ప్రత్యేక పూజలు



*సత్తుపల్లి జనవరి 31 ప్రభాతవార్*

శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవ సందర్భంగా శుక్రవారం సత్తుపల్లి గ్రేటర్ ఆధ్వర్యంలో మహిళలు చే నిర్వహించిన కుంకుమ పూజలు అంగరంగ వైభవంగా జరిగాయి. కార్యక్రమంలో అధ్యక్షుడు సరాబు శివనాథ్ ప్రభు కార్యదర్శి గోళ్ళ ప్రసాద్ కోశాధికారి అడపా రవికుమార్ ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కో ఆర్డినేటర్ కొత్తూరు రాజేశ్వరరావు సభ్యులు కోరుకొండ వెంకటేశ్వరరావు, కొత్తూరు ఉమా మహేశ్వర రావు వనమా నరేష్ గుడిమెట్ల రామకృష్ణ,వనమా శ్రీనివాసరావు పసుమర్తి గోపాలరావు,అడపా చక్రధర రావు,గాంధంశెట్టి సతీష్,దోసపాటి చిన్న రాఘవులు, మహిళా సభ్యులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రత పట్ల అవగాహన పెంచుకోవాలి

*నేలకొండపల్లి, జనవరి 31 ప్రభాతవార్త:*

విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత పట్ల అవగాహన పెంచుకోవాలని నేలకొండపల్లి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఆర్.శ్రావణ్కుమార్ వెల్లడించారు. శుక్రవారం నేలకొండపల్లి లోని సింగారెడ్డిపాలెం ప్రభుత్వ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల, కళాశాలల నందు స్దానిక ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో పల్లె దవాఖాన వైద్యులు వైద్య శిభిరం నిర్వహించారు. ఈ శిభిరంలో విద్యార్థులకు డాక్టర్ మాధవి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేసారు. విద్యార్థులు ఆరోగ్యపరంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలను డాక్టర్ మాధవి వివరించి చెప్పారు. వివిద అంశాల పట్ల విద్యార్థులకు వైద్యులు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల కళాశాల ప్రిన్సిపాల్ పద్మావతి, హెచ్ఇవోలు బి.వీరన్న, చంద్రశేఖర్, హెల్త్ సూపర్వైజర్ దివ్య, సిస్టర్ రాణి, ఆశ కార్యకర్త సుభద్ర తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక హక్కులను కాలరాస్తున్న కేంద్ర ప్రభుత్వ విధానాలను ఎండకట్టండి



*తల్లాడ, జనవరి 31, ప్రభాతవార్త*

కార్మిక హక్కులను కాలరాస్తున్న కేంద్ర ప్రభుత్వ విధానాలను ఎండకట్టాలని సిఐటియు రాష్ట్ర కమిటి సభ్యులు చలమాల విఠల్రావు అన్నారు. మండల కేంద్రమైన తల్లాలో సిఐటియు మండల కమిటి ఆధ్వర్యంలో మార్కెట్ హమాలీ కార్మికుల జనరల్ బాడీ యూనియన్ అధ్యక్షుడు కె. వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రంలో పాలన సాగిస్తున్న బిజేపి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తుందని అన్నారు. కార్మికవర్గంపై కక్ష కట్టి 44 చట్టాలను మార్చి 4 కోడ్లుగా మార్చి కార్మికుల రక్త మాంసాలు పీల్చే విధంగా చట్టాలు మార్పు చేయడం ఏ విధంంగా సమంజసం అన్నారు. రోజుకు 12 గంటలు 18 గంటలు పనిచేయాలని చట్టాలలో మార్పులు తీసుకురావడం, పేద కార్మికుల జీవనాన్ని నాశనం చేయడమే అన్నారు. ఈ చట్టాలను నిలుపుదల చేయకపోతే రానున్నకాలంలో మరిన్ని పోరాటాలకు సిద్ధమవుతామని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షురాలు పి. రమ్య, సిఐటియు మండల కన్వీనర్ ఎస్కె. మస్తాన్, జిల్లా నాయకులు అయినాల రామలింగేశ్వరరావు, హమాలి యూనియన్ బాధ్యులు ఎస్కె.జాని, రమేష్, వెంకటేశ్వరరావు, కొండ శ్రీనివాసరావు, గుడిపల్లి కృష్ణయ్య, నల్గొండ కృష్ణ, ముతా వెంకట కృష్ణ, పాలపు వెంకటేశ్వర్లు, కె.నవీన్, గుడిపల్లి నరసింహారావు పాల్గొన్నారు.

# నేటి భక్తరామదాసు జయంతి ఉత్సవాలకు సర్వం సిద్ధం

**-భక్తరామదాసుకు పట్టువస్త్రాలను సమర్పించిన కంచర్ల వంశస్థులు**

**-జయంతి ఉత్సవాలకు హాజరుకానున్న మంత్రులు...**

*నేలకొండపల్లి, జనవరి 31 ప్రభాతవార్త:*

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి దేవాలయం నిర్మాత, పరమ భక్తాగ్రేసరుడు, ప్రముఖ వాగ్గేయకారుడు భక్తరామదాసు (కంచర్ల గోపన్న) జన్మస్థలమైన నేలకొండపల్లి లోని భక్తరామదాస ధ్యాన మందిరం నందు ఫిబ్రవరి 1వ తేదీ నుంచి 3వ తేదీ వరకు మూడు రోజుల పాటు జరుగనున్న భక్తరామదాసు 392వ జయంతి ఉత్సవాలకు గాను సర్వం సిద్ధమైంది. మూడు రోజుల పాటు జరిగే ఈజయంతి ఉత్సవాలకు తొలిరోజైన శనివారం ప్రారంభించేందుకు భక్తరామదాసు విధ్వత్ కళాపీఠం వారు అన్ని ఏర్పాట్లు చేసారు. రాష్ట్రా భాషా సాంస్కృతికశాఖ, భద్రాద్రి సీతారామచంద్రస్వామి దేవాలయం, జిల్లా కలక్టర్, భక్తరామదాస విధ్వత్ కళాపీఠం సంయుక్త ఆధ్వర్యంలో నేలకొండపల్లి నందు భక్తరామదాసు జయంతి ఉత్సవాలు జరిపేందుకు





నిర్ణయించిన విషయం విధితమే. భక్తరామదాసు జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని భక్తరామదాసు పదవతరం వారసుడు కొత్తగూడెంకు చెందిన కంచర్ల శ్రీనివాసరావు, నాగలక్ష్మీ దంపతులు శుక్రవారం ఇక్కడి భక్తరామదాస ధ్యాన మందిరం నందు పట్టువస్త్రాలను భక్తరామదాస ధ్యాన మందిరం అర్చకులు సౌమిత్రిరమేష్‌కు అందచేసి ప్రత్యేక పూజలు చేసారు. మూడు రోజుల పాటు జరుగనున్న భక్తరామదాసు జయంతి ఉత్సవాల ప్రారంభోత్సవ సభకు ముఖ్యఅతిధిగా రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, విశిష్ట అతిధులుగా రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ఆర్ధికశాఖ మంత్రి మల్లు భట్టివిక్రమార్క, రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర పర్యాటక, సాంస్కృతికశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, జిల్లా కలక్టర్ ముజమ్మిల్‌ఖాన్‌తో పాటు మరి కొందరు ప్రముఖులు హాజరౌతున్నట్లు నిర్వాహకులు కరపత్రాల ద్వారా విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఇక్కడ మూడు రోజుల పాటు జరిగే భక్తరామదాసు జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని నిర్వాహకులు విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. భక్తరామదాసు జయంతి ఉత్సవాలలో భక్తులు, కళాకారులు, భక్తరామదాసు అభిమానులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని భక్తరామదాస విద్వత్ కళాపీఠం అధ్యక్షుడు సాధు రాధాకృష్ణమూర్తి తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తరామదాసు విద్వత్ కళాపీఠం సభ్యులు, మాజీ సర్పంచ్ వంగవీటి నాగేశ్వరరావు, పెండ్యాల గోపాల కృష్ణమూర్తి, నంచర్ల దేవిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.




**నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం**

# కాలుష్యానికి కారణమైన ఫ్యాక్టరీల పై చర్యలు చేపట్టండి

*నేలకొండపల్లి, జనవరి 31 ప్రభాతవార్త:*

పర్యావరణ కాలుష్యానికి కారణమౌతున్న అప్పలనర్సింహపురం గ్రామం పరిధిలో గల భద్రాద్రి ఐరన్, స్పాంజ్ కర్మాగారం, ఎంఎస్‌పిఆర్ కెమికల్ కర్మాగారాల పైన ప్రభుత్వం వెంటనే తగిన చర్యలు చేపట్టాలని నేలకొండపల్లి మండల బిజేపి అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ డిమాండ్ చేసారు. అప్పలనర్సింహపురం గ్రామ రెవెన్యూ పరిధిలో గల భద్రాద్రి ఐరన్, స్పాంజ్ కర్మాగారం, ఎంఎస్‌పిఆర్ కెమికల్ కర్మాగారాల వలన వెలువడుతున్న కాలుష్యం వలన నష్టపోతున్న పంట పొలాలను శుక్రవారం నేలకొండపల్లి మండల బిజేపి అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ ఆధ్వర్యంలో బిజేపి ప్రతినిధి బృందం వెళ్ళి పరిశీలించారు. ఆయా కర్మాగారాల వలన



జరుగుతున్న నష్టాలను రైతులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. పంట పొలాలు తీవ్రంగా దెబ్బతినడమే కాక, పశువులకు, పక్షులు, గొర్రెలు, ఆవులు, గేదెలు కాలుష్యమైన నీటిని త్రాగి అనారోగ్యం పాలౌవుతున్నాయని రైతులు బిజేపి ప్రతినిధుల బృందంకు వివరించి చెప్పారు. ఈ సందర్బంగా పాగర్తి సుధాకర్ మాట్లాడుతూ ఆయా ఫ్యాక్టరీల వలన వచ్చే కాలుష్యం వలన మనుషులకు క్యాన్సర్ వచ్చే అవకాశం ఉందని చెప్పారు. భద్రాద్రి ఐరన్, స్పాంజ్ కర్మాగారం, ఎంఎస్‌పిఆర్ కెమికల్ కర్మాగారాలను గ్రామం నుంచి దూర ప్రాంతాలకు తరలించే విధంగా సంభందిత అధికారులు చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేసారు. అలాగే, అప్పలనర్సింహపురం గ్రామంను వైద్యాధికారుల బృందం వెంటనే సందర్శించి అనారోగ్యం పాలైన గ్రామ ప్రజలకు వైద్య పరీక్షలు చేసి ఆదుకోవాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల బిజేపి మైనార్టీ మోర్చా అధ్యక్షుడు సయ్యద్ మోహినుద్దీన్, మండల కిసాన్ మోర్చా అధ్యక్షుడు కళ్యాణం నాగేశ్వరరావు, మండల బిజేపి నాయకులు మల్లెబోయిన గోవిందరావు, సూరేపల్లి జ్ఞానరత్నం, కొండా హర్ష, నాయకులు మూడు రమేష్, బాధిత రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా కుంకుమ, గోపూజలు



*నేలకొండపల్లి, జనవరి 31 ప్రభాతవార్త:*

ఆర్యవైశ్యుల కులదేవత అయిన శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవంను పురస్కరించుకుని శుక్రవారం నేలకొండపల్లి లోని శ్రీవాసవి భవన్ నందు ఆర్యవైశ్య కులస్తులు, వాసవి క్లబ్ ప్రతినిధులు గోపూజ, కుంకుమ పూజలు ఘనంగా నిర్వహించారు. దాదాపు 100 మంది ఆర్యవైశ్య మహిళలు పూజలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ సీనియర్ వైస్ ప్రసిడెంట్, నేలకొండపల్లి వర్తక సంఘం అధ్యక్షుడు, స్దానిక పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు రేగూరి హనుమంతరావు, వాసవి క్లబ్ గ్రేటర్ నేలకొండపల్లి అధ్యక్షుడు డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు హజరైనారు. అలాగే, ఈ కార్యక్రమంలో కొరట్లగూడెం, నేలకొండపల్లి మాజీ ఎంపిటిసి మెంబర్‌లు రేగూరి వాసవి, దోసపాటి కల్పన, నేలకొండపల్లి మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు దోసపాటి చంద్రశేఖర్, స్దానిక శ్రీవాసవి భవన్ అధ్యక్షుడు మాటూరి సుబ్రమణ్యం, ప్రధాన కార్యదర్శి దోసపాటి అచ్యుతరామయ్య, సహయ కోశాధికారి అప్పన ధనుంజయరావు, అడ్మినిస్ట్రేషన్ కార్యదర్శి, 2023 వాసవి క్లబ్ అధ్యక్షుడు బోనగిరి రామశేషయ్య, 20,20 వాసవి క్లబ్ అధ్యక్షుడు కొత్త క్రాంతికిరణ్, శ్రీకన్యకాపరమేశ్వరి రాజేశ్వరపురం అధ్యక్షులు కొత్త శారద, వనిత భక్తరామదాసు నేలకొండపల్లి అధ్యక్షులు కొత్త నవ్య, వాసవి క్లబ్ ముదిగొండ అధ్యక్షులు గుండా అంజయ్య, వాసవి క్లబ్ ముదిగొండ అధ్యక్షులు ఒరుగంటి వరలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## పిడియస్‌యు జనరల్ కౌన్సిల్‌ను జయప్రదం చేయండి



*నేలకొండపల్లి, జనవరి 31 ప్రభాతవార్త:*

ఫిబ్రవరి 4,5వ తేదీలలో భద్రాచలం నందు జరుగనున్న పిడిఎస్‌యు రాష్ట్ర జనరల్ కౌన్సిల్ సమావేశాలను జయప్రదం చేయాలని ఆసంఘం జిల్లా నాయకుడు ప్రసాద్ పిలుపు నిచ్చారు. పిడిఎస్‌యు రాష్ట్ర జనరల్ కౌన్సిల్ సమావేశాలను విజయవంతం చేయాలని కోరుతూ పిడిఎస్‌యు ఆధ్వర్యంలో విద్యార్థులు శుక్రవారం నేలకొండపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణ నందు వాల్‌పోస్టర్‌లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో స్దానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల పిడిఎస్‌యు నాయకులు వెంకటేష్, అనిల్, అఖిల్, అశోక్, కళ్యాణ్, నిఖిల్, గోపి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవాసవి భవన్ అధ్యక్షుడుగా సుబ్రమణ్యం ప్రమాణ స్వీకారం

*నేలకొండపల్లి, జనవరి 31 ప్రభాతవార్త:*

నేలకొండపల్లి లోని శ్రీవాసవి భవన్ నూతన అధ్యక్షుడుగా వ్యాపార ప్రముఖుడు, ఆర్యవైశ్య సంఘం నాయకుడు మాటూరి సుబ్రమణ్యం శుక్రవారం స్దానిక వాసవి భవన్ నందు ప్రమాణ స్వీకారం చేసారు. ఈ నూతన కమిటీ ప్రధాన కార్యదర్శిగా దోసపాటి అచ్యుత రామయ్య, అడ్మినిస్ట్రేటివ్ కార్యదర్శిగా బోనగిరి రామశేషయ్య, కోశాధికారిగా యర్రా నాగేశ్వరరావుతో పాటు 7గురు ఉపాధ్యక్షులు, 7గురు సహయ కార్యదర్శులు, 5గురు సహయ కోశాధికారులు, 4గురు కార్యవర్గ సభులు, గౌరవ సలహదారులుగా రేగూరి హనుమంతరావు, దోసపాటి చంద్రశేఖర్, రాయపూడి నవీన్, వంగవీటి నాగేశ్వరరావు, గెల్లా జగన్‌మోహన్‌రావు ప్రమాణ స్వీకారం చేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు పసుమర్తి సీతాచందర్‌రావు, విశిష్ట అతిధులుగా



వాసవి క్లబ్ ఉమ్మడి ఖమ్మం జిల్లా గవర్నర్ కొత్త వెంకటేశ్వరరావు, ఆర్యవైశ్య సంఘం జిల్లా నాయకులు వనమా వేణుగోపాలరావు, డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, ఆర్యవైశ్య ప్రముఖులు రాయపూడి నాగేశ్వరరావు, అప్పన ధనుంజయరావు, షరాబు పవన్‌కుమార్, రాయపూడి నారాయణరావు, తెల్లాకుల అశోక్, కొత్త వేణుబాబు, ఈగ అనీల్‌కుమార్, రాయపూడి రాజేష్, మాటూరి శేషగిరిరావు, అయ్యప్ప శ్రీను, యెందూరి బ్రహ్మం, దోసపాటి వెంకటేశ్వర్లు, బోనగిరి యుగంధర్, దేవరశెట్టి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# డాక్టరేట్ పొందిన భట్టు సోదరులకు సన్మానం

*కామేపల్లి, జనవరి 31 ప్రభాతవార్త:*

ఆల్ ఇండియా బంజారా సేవా సంఘ్ జాతీయ కోశాధికారి డాక్టర్ భట్టు వెంకన్న,భారత ప్రభుత్వ టెలికమ్యూనికేషన్ సభ్యులు డాక్టర్ భట్టునాగేశ్వరరావులను శాలువా కప్పి పూలమాలలతో శుక్రవారం ఘనంగా సన్మానించారు.ఇటీవల డాక్టరేట్‌ను విఎన్ బ్రదర్స్ పొందడంతో రాష్ట్ర రాజధానిలో గిరిజన ఆశ్రమ పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు సన్మానించి వారి సేవలను కొనియాడారు.అనంతరం జరిగిన సభలో విఎన్ బ్రదర్స్ మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలని పిలుపు నిచ్చారు.విద్యార్థులు విద్యారంగంలో రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు లాలు నాయక్ ఆహ్వానం మేరకు వారుపాఠశాలను సందర్శించి విద్యార్థులకు మంచి సందేశంను విద్యారంగంలో రాణింపుపై ఇచ్చి చైతన్య పరిచారు.విద్యార్థులను



తమ భోధనతో ఉత్సహపరిచినందుకు పాఠశాల ఉపాధ్యాయులు,సిబ్బంది,విద్యార్థుల తల్లిదండ్రులు కామేపల్లి మండలం గరిడేపల్లి గ్రామానికి చెందిన భట్టు సోదరులకు కృతజ్ఞతలు తెలిపారు.

# అనాధ పిల్లలకు తాము అనాధలమే భావన రాకుండా ఉండాలి

**-శిశు గృహ, అనాధ పిల్లల ఆశ్రమానికి కావాల్సిన సౌకర్యాలన్ని కల్పిస్తాం**

**-జిల్లా కలెక్టర్ జితేష్ వీ.పాటిల్**

**భద్రాచలం, ప్రభాతవార్త :**

తల్లిదండ్రులకు భారమై అలాగే పెంచి పోషించలేక అనాధగా వదిలేసిన చిన్నపిల్లలను, అంగవైకల్యం ఉన్న చెవిటి మూగవారు ఉన్నా వారికి భద్రాచలంలోని శిశు గృహ అనాధ పిల్లల ఆశ్రమంలో వారికి అన్ని సౌకర్యాలు కల్పించి తల్లిదండ్రుల వలె లాలించి వారిని పెంచి పెద్ద చేయవలసిన బాధ్యత శిశు గృహ నిర్వాహకులపై ఉందని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ అన్నారు. శుక్రవారం భద్రాచలంలోని శిశు గృహ అనాధ పిల్లల ఆశ్రమాన్ని ఆయన సందర్శించారు. ఆశ్రమంలోని పరిసరాలను పిల్లలకు అందుతున్న ఏర్పాట్ల గురించి



సంబంధిత నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనాధ పిల్లలను పెంచి పోషించడానికి అన్ని సౌకర్యాలు కల్పిస్తామని, అనాధ ఆశ్రమంలో చేరే పిల్లలకు వారు అనాధలం అన్న ఆలోచన వారి మనసులో రాకుండా ఇక్కడ పనిచేస్తున్న సిబ్బంది వారికి ప్రేమానురాగాలు చూపించాలని అన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ఎక్కడైనా రోడ్లమీద తిరుగుతున్న అనాధ పిల్లలను, రైల్వే స్టేషన్లో కానీ బస్టాండ్ లో కానీ, నిర్మానుష్యమైన ప్రదేశాలలో కానీ అనాధ శిశువులు ఉన్నట్లు సమాచారం అందితే సంబంధిత అధికారులు తప్పనిసరిగా అనాధ పిల్లల ఆశ్రమంలో చేర్పించాలని అన్నారు. అనాధాశ్రమంలో చేర్పించినంతమాత్రాన వారి బాధ్యత తీరలేదని వారికి ఇక్కడ అన్ని సౌకర్యాలు అందుతున్నది లేనిది అప్పుడప్పుడు సంబంధిత అధికారులు గమనిస్తూ ఉండాలని అన్నారు. అనంతరం పిల్లలతో సరదాగా మాటా మంచి మాట్లాడి అనాధలం అనే భావన మీ మనసులో రావద్దని మీకు కావలసింది ఇక్కడ సిబ్బందిని అడిగి తీసుకోవాలని శ్రద్ధగా చదువుకొని ప్రయోజకులు కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం డి సి పి ఓ హరికుమారి మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చిరుమల్లలో జరిగే సమ్మక్క సారలమ్మ జాతరకు అన్ని ఏర్పాట్లు చేపట్టండి

**-ఐటిడిఏ పీవో బీ.రాహుల్**

**భద్రాచలం, ప్రభాతవార్త :**

గిరిజనులు అత్యంత భక్తిశ్రద్ధలతో చేసుకొని సమ్మక్క సారలమ్మ జాతరకు సుదూర ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు అసౌకర్యం కలగకుండా జాతర అయిపోయే వరకు అన్ని రకాల వసతి సౌకర్యాలు కల్పించే విధంగా సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. శుక్రవారం తన చాంబర్లో వచ్చే నెలలో కరకగూడెం మండలం చిరుమల్లలో ఆదివాసి గిరిజనులు సాంప్రదాయవద్దంగా జరుపుకునే సమ్మక్క సారక్క జాతరకు వచ్చే ప్రత్యేక పూజారుల కుటుంబాలకు, భక్తులకు సౌకర్యాలు కల్పించాలని ఆ గ్రామం గిరిజనులు కోరినందున అన్ని ఏర్పాట్లు ఘనంగా చేయాలని అధికారులకు సూచించారు. జాతర జరిగే సమ్మక్క సారలమ్మ గద్దెల నుండి పరిసరాల చుట్టూ విద్యుత్ శాఖ అధికారులు విద్యుత్ సౌకర్యం కల్పించాలని,



శానిటేషన్, మంచినీటి సౌకర్యం, భక్తులు సేద తీరడానికి టెంట్లు, స్త్రీలు బట్టలు మార్చుకోవడానికి తాత్కాలిక శిబిరం ఎంపీడీవో మరియు గ్రామపంచాయతీ ఈవో ఆర్డబ్ల్యూఎస్ అధికారులు చూసుకోవాలని, దేవస్థానం కమిటీ వారి సూచనలు ప్రకారము గద్దెల చుట్టూ ఫ్లోరింగ్ మరియు రిపేర్లు పెయింటింగులు ఐటీడీఏ డి ఈ ,ఏ ఈ లు తగు ఏర్పాట్లు చేసుకోవాలని, అలాగే పార్కింగ్ స్థలం వద్ద బందోబస్తును పోలీస్ శాఖ వారు చూసుకోవాలని, వైద్యశాఖ తరపున మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని, టెంపరరీ టాయిలెట్లు మరియు స్నానాలకు షవర్ బాత్ లు ఆర్డబ్ల్యూఎస్ అధికారులు పూర్తిస్థాయిలో సర్వే చేసి భక్తులకు అనుగుణంగా ఏర్పాట్లు చేయాలని అన్నారు. శానిటేషన్ మరియు మంచినీటి సౌకర్యం చాలా కట్టుదిట్టంగా చేయాలని, వైద్యశాఖ తరపున అన్ని రకాల మందులు సరిపడా అందుబాటులో ఉంచుకోవాలని అన్నారు. వారం రోజులు జరిగే ఈ జాతర అధికారులందరూ సమన్వయంతో ఉండి విజయవంతంగా జరిగేటట్లు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ నాగప్రసాద్, ఎంపీడీవో దేవర ప్రసాద్, విద్యుత్ శాఖ ఏడి వేణు, డి ఈ మధుకర్, ఏఈ యోగేష్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో ఘనంగా

# సాయుధ బలగాల డీమొబిలైజేషన్ పరేడ్

**- ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా ఎస్పీ రోహిత్ రాజు**

**కొత్తగూడెం క్రైం, జనవరి 31 - (ప్రభాతవార్త):**

జిల్లా కేంద్రం సమీపంలోని హేమచంద్రాపురంలో ఉన్న జిల్లా పోలీసు హెడ్క్వార్టర్స్‌లో గత 15 రోజుల పాటు సాగిన జిల్లా ఆర్మ్డ్ రిజర్వ్ సిబ్బంది మొబిలైజేషన్ ముగింపు కార్యక్రమంలో జిల్లాఎస్పీ రోహిత్ రాజు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా జిల్లా ఆర్మడ్ సిబ్బంది నుండి ఎస్పీ గౌరవ వందనాన్ని స్వీకరించారు. 05 ప్లటూన్లతో ఏర్పాటు చేసిన ఈ పరేడ్‌కు అడ్మిన్ ఆర్ఐ లాల్‌బాబు ప్లటూన్ కమాండర్‌గా వ్యవహరించారు. పదిహేను రోజుల పాటు జరిగిన ఈ కార్యక్రమంలో ఇండోర్, ఔట్డోర్, ఫైరింగ్ ప్రాక్టీస్ లలో సిబ్బంది అంతా ఉత్సాహంగా పాల్గొన్నారని ఏఆర్ డీఎస్పీ సత్యనారాయణ ఎస్పీ వివరించారు. అనంతరం ఎస్పీ మట్లాడుతూ... పోలీసుశాఖలో పనిచేసే ప్రతి ఒక్కరూ క్రమశిక్షణ కలిగి ఉండాలని, బాధ్యతగా తమ విధులను నిర్వర్తిస్తూ ప్రజలకు సేవలందించాలని సూచించారు. ఈ మొబిలైజేషన్ కార్యక్రమం ద్వారా శారీరక



దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసం కూడా లభిస్తుందని అన్నారు.అద్భుతంగా చేసిన పరేడ్ ను చూస్తే తమ శిక్షణ రోజులు గుర్తొస్తున్నాయని తెలిపారు. అనంతరం అక్కడ పాల్గొన్న అధికారులు, సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వెంటనే అట్టి సమస్యల పరిష్కారం కోసం చర్యలు చేపడతామని తెలియజేశారు. నిరంతరం విధులలో ఉండే పోలీసు అధికారులు, సిబ్బందికి వ్యక్తిగత, కుటుంబ పరమైన, శాఖాపరమైన సమస్యలను పరిష్కరించేందుకు ఎల్లపుడూ ముందుంటామని వివరించారు. ఈ డీమొబిలైజేషన్ పరేడ్ కార్యక్రమాన్ని సుందరంగా ఏర్పాటు చేసిన అధికారులను అభినందించారు.

**- అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన పోలీసు అధికారులు, సిబ్బందికి మెడల్స్:** పోలీసు శాఖలో పనిచేస్తూ విశిష్ట సేవలందించిన పోలీస్ అధికారులు మరియు సిబ్బందికి ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన జిల్లాకు చెందిన 260 మందికి జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మెడల్స్‌ను అందజేశారు. పోలీసు శాఖలో వారి సేవలకు గాను విభాగాల వారీగా కఠిన సేవా, ఉత్తమ సేవా, సేవా పతకాలతో పాటు యాంత్రిక్ సురక్షా సేవా పతకాలను జిల్లా పోలీస్ హెడ్క్వార్టర్స్ పేరేడ్ మైదానంలో అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... క్రమశిక్షణ, నిబద్ధతతో పనిచేసే పోలీసు అధికారులు, సిబ్బందికి ఎప్పటికైనా గుర్తింపు లభిస్తుందని అన్నారు. ప్రజలకు ప్రత్యక్షంగా సేవలు అందించడంలో పోలీస్ శాఖ ఎల్లప్పుడూ ముందుంటుందని తెలిపారు. ఈ పతకాలు సాధించిన వారికి ఈ సందర్భంగా అభినందనలు తెలిపారు. ప్రజలలో పోలీస్ శాఖపై నమ్మకాన్ని మరింత పెంచే విధంగా పోలీసు అధికారులు, సిబ్బంది బాధ్యతగా పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏఆర్ డిఎస్పీ సత్యనారాయణ, ఎస్బీ సిఐలు నాగరాజు, శ్రీనివాస్ అడ్మిన్ ఆర్ఐ లాల్‌బాబు, హోంగార్డ్స్ ఆర్ఐ నరసింహారావు, ఎంటిఓ సుధాకర్, వెల్ఫేర్ ఆర్ఐ కృష్ణారావు, ఇతర అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

# అణగారిన వర్గాల అభివృద్ధి కోసం తపించిన మహానుభావుడు గద్దర్

**-జాతీయ మాల మహానాడు జిల్లా కన్వీనర్ తోటమల్ల రమణమూర్తి**

**చర్ల, జనవరి 31,(ప్రభాతవార్త :**



పేద ప్రజల అభ్యున్నతి కోసం, అణగారిన వర్గాల అభివృద్ధి కోసం కొట్లాడిన మహానుభావుడు ప్రజా యుద్ధనౌక, ప్రజా గాయకుడు గద్దర్ అని జాతీయ మాల మహానాడు జిల్లా కన్వీనర్ తోటమల్ల రమణమూర్తి, జిల్లా కో కన్వీనర్ ఏడెల్లి గణపతి, సీనియర్ నాయకులు తడికల లాలయ్య, కొంగూరు రమణారావు అన్నారు. గద్దర్ 77వ జయంతిని పురస్కరించుకొని జాతీయ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్, జిల్లా ఇన్ ఛార్జ్ అసోద భాస్కర్ ఆదేశాల మేరకు చర్ల మండల కమిటీ అధ్యక్షులు తోటమల్ల గోపాలరావు అధ్యక్షతన మండల కమిటీ ఆధ్వర్యంలో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ముందుగా గద్దర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా తడికల లాలయ్య, కొంగూరు రమణారావులతో కలిసి సమావేశంలో మాట్లాడుతూ గద్దర్ తన ఆటపాటలతో లక్షలాది మందిని మేల్కొల్పిన గొప్ప గాయకుడు అని ప్రశంసించారు.సామాన్యులకు అర్థమయ్యే రీతిలో పాటలు రాసి,పాడి ప్రజలను ఉత్తేజ పరిచే వారిని తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో ఆయన పాత్ర మరువలేనిదని కొనియాడారు.తెలంగాణ సాంస్కృతిక సమాజానికి ఆయన విశేషమైన సేవలు అందించారని అన్నారు. ఈ కార్యక్రమంలో సోషల్ మీడియా అధ్యక్షులు బోళ్ల వినోద్, నాయకులు కారంపూడి సాల్మన్, తోట మల్ల కృష్ణారావు, మోత్కూరి ప్రభాకర్, కొంగూరు సత్యనారాయణ,తోటమల్ల వరప్రసాద్, తోటమల్ల రవికుమార్, క్రీ సంతోష్, నిట్ట దివాకర్, పాముల సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి నోచుకోని అన్నాయపాలెం గ్రామం

**తిష్టవేసిన సమస్యలు**

**మధిరరూరల్, జనవరి 31, (ప్రభాతవార్త):**



మధిర మునిసిపాలిటీని ఏర్పాటు చేసిన సమయంలో మడుపల్లి పరిధిలోని ఆరోవార్డులో అన్నాయపాలెం గ్రామాన్ని చేర్చారు. ఈ గ్రామంలో నివసించేవారంతా దళితులే. ప్రభుత్వాలు మారుతున్నా ఈ గ్రామం వైపు కన్నెత్తి చూసిన పాపాన పోలేదని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో మాత్రమే నాయకులు ఓట్లు వేయించుకొనేందుకు గ్రామానికి వస్తుంటారని ఆతర్వాత తమ గ్రామం వైపు కన్నెత్తి చూసే నాథుడే కరువయ్యారని వాపోతున్నారు. ఈ గ్రామం తెలంగాణ-ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల సరిహద్దులో ఉంది. మడుపల్లి గ్రామానికి ఈ గ్రామం నాలుగున్నర కిలోమీటర్ల దూరం కాగా మధిరకు పదికిలోమీటర్ల దూరంలో ఉంటుంది. రేషన్, ఇతర పథకాల కోసం మడుపల్లి గ్రామానికి వెళ్లాలంటే చుట్టూ తిరిగి రావల్సి ఉంటుంది. అన్నాయపాలెం గ్రామంలో మొత్తం జనాభా 210మంది కాగా, ఓటర్లు 110మంది పైచిలుకు ఉన్నారు.

**తిష్టవేసిన సమస్యలు...:**గ్రామంలో ఉన్న ప్రభుత్వ పాఠశాల మూతపడింది. మినీ వాటర్‌ట్యాంకు నిరుపయోగంగా మారింది. గ్రామంలో విద్యుత్ స్తంభాలు వేసినప్పటికీ వీధిలైట్లు అమర్చలేదు. దీంతో రాత్రుల సమయంలో తాము తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నామని ప్రజలు వాపోతున్నారు. ఇక మరీ ముఖ్యంగా గ్రామంలోని సైడ్‌కాల్వలు పిచ్చిమొక్కలు, కంపచెట్లతో నిండిపోవడంతో మురుగునీరంతా రోడ్లపై చేరి దుర్గంధం వెదజల్లుతుంది. అలాగే ఒకే ఒక్క చేతిపంపు ఉండటంతో ప్రజలంతా అక్కడి నుంచే నీరు తెచ్చుకోవాల్సిన దుస్థితి ఏర్పడింది. గ్రామంలో పాఠశాల మూతపడటంతో ఇక్కడి విద్యార్థులు పక్కనే ఉన్న ఏపీలోని జొన్నలగడ్డతోపాటు ఇతర ప్రాంతాలకు వెళ్లి చదువుకోవాల్సి వస్తుంది. రేషన్ ఇతర పథకాల కోసం మడుపల్లి వెళ్లి రావాలంటే వారు పడే ఇబ్బందులు అన్నీ ఇన్నీ కావు.

**దేశినేనిపాలెం పంచాయతీలో గ్రామాన్ని విలీనం చేయాలని వేడుకోలు...**

శివారులో ఉన్న తమ గ్రామంలోని ప్రజలకు ఎటువంటి అభివృద్ధి పథకాలు అందడం లేదు. మడుపల్లి పరిధిలోని ఆరోవార్డులో ఉన్న తమ గ్రామాన్ని తొలగించి కొంచెం దూరంలో ఉన్న దేశినేనిపాలెం గ్రామపంచాయతీలో విలీనం చేస్తే తమకు సౌకర్యంగా ఉంటుంది. ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించాలని అన్నాయపాలెం గ్రామస్థులు వేడుకుంటున్నారు.